www.manatelangana.news
Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 7 | సంచిక: 193 | బుధవారం | 2 జనవరి, 2019

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు: 16 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00





ప్రాజెక్టుల బాటసారి

కాళేశ్వరం సందర్శనలో భాగంగా కన్నెపల్లి పంపుహౌజ్‌ను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

జూన్‌లో నీరివ్వాల్సిందే : కెసిఆర్

3

పంచాయతీ భేరీ

21, 25, 30 తేదీల్లో ఎన్నికలు

నోటిఫికేషన్ విడుదల కోడ్ అమల్లోకి

12,732 పంచాయతీలు, 1,13,190 వార్డులు

మొదటి విడత ఎన్నికల ప్రక్రియ
ప్రారంభం : జనవరి 7
నామినేషన్ల స్వీకరణ గడువు : 9
ఉపసంహరణ గడువు : 13

రెండో విడత ప్రారంభం : జనవరి 11
నామినేషన్ల స్వీకరణ గడువు : 13
ఉపసంహరణ గడువు : 17

మూడో విడత ప్రారంభం : జనవరి 16
నామినేషన్ల స్వీకరణ గడువు : 18
ఉపసంహరణ గడువు : 22

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ వి. నాగిరెడ్డి మంగళవారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియ గురించి మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతో, రాష్ట్రం మొత్తంమీద 12,732 గ్రామ పంచాయతీలు, 1,13,190 వార్డులకు మూడు విడుతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21, 25, 30 తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలకు 1,13,190 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నామని, 1.55 లక్షల మంది సిబ్బందిని వినియోగించుకునే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు వివరించారు. తొలి విడత ఎన్నికల ప్రక్రియ ఈ నెల 7వ తేదీన ప్రారంభమై 21వ తేదీతో ముగుస్తుందన్నారు. ఇందులో 4480 పంచాయతీలకు, 39,832 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే రెండో విడత 11వ తేదీన మొదలై, 25వ తేదీన ముగియనుంది. ఇందులో 4137 పంచాయతీలకు, 36,680 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక చివరి విడతకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియ ఈ నెల 16వ తేదీన ప్రారంభమై 30వ తేదీన ముగియనుంది. ఇందులో 4115 పంచాయతీలకు, 36,718 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎటువంటి అధికారిక సమీక్షలు చేయరాదని స్పష్టం చేశారు. కొత్త ప్రణాళికలు, పథకాలు ప్రారంభించరాదని తరువాయి 6లో


రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి


అంధ బాలికలతో కలిసి కేక్ కటింగ్

కెటిఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

3

అందరి బంధువయా

రైతుబంధుకు రఘురాం రాజన్, మరో అంతర్జాతీయ ఆర్థికవేత్త ప్రశంసలు





మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 'రైతుబం ధు' పథకం ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. నిన్న మొన్నటి దాకా ఒడిశా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఈ పథకాలను అమలుచేయాలని విధాన నిర్ణయం తీసుకోగా ఇప్పుడు రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ రఘురాం రాజన్, అమెరికాలోని మసాచుసెట్స్ విశ్వవిద్యాలయం ఆర్థిక విభాగం ప్రొఫెసర్ అభిజిత్ బెనర్జీలతో పాటు పలువురు ఆర్థికవేత్తలు రైతుబంధు లాంటి పథకాలు ఇప్పుడున్న పరిస్థితుల్లో తరువాయి 6లో



అవతరించిన హైకోర్టు

తొలి సిజెగా జస్టిస్ టిబిఎన్ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

మన తెలంగాణ/హైదరాబాద్ : తెలంగాణ ఏర్పడిన తర్వాత నాలుగున్నరేళ్ళకు స్వంత హైకోర్టు కొలువు దీరింది. తెలంగాణ హైకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ తోట్టత్తిల్ భాస్కరన్ నాయర్ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ మంగళవారం జస్టిస్ రాధాకృష్ణన్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. జస్టిస్ టిబిఎన్ రాధాకృష్ణన్ ఇంగ్లీష్‌లో దేవుడి సాక్షిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, శాసనమండలి ఛైర్మన్ కె.స్వామిగౌడ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, న్యాయవాదులు, అధికారులు తదితరులు హాజరయ్యారు. జస్టిస్ రాధాకృష్ణన్ 1959 ఏప్రిల్ 29న కేరళ రాష్ట్రం కొల్లాంలో జన్మించారు. కర్ణాటకలో న్యాయ విద్య పూర్తి చేసి, 1983లో తిరువనంతపురం బార్ తరువాయి 6లో

పెరిగిన చలి వణుకు మరి 3 రోజులు



మన తెలంగాణ/హైదరాబాద్ : ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న చలి తీవ్రత రానున్న మూడు రోజుల పాటూ కొనసాగుతుందని రాష్ట్ర వాతావరణ శాఖ విభాగం పేర్కొనింది. ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో చలి తీవ్రత కాస్త ఎక్కువగా ఉన్నట్లు రాష్ట్ర ప్రణాళిక విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల మేర పడిపోతుందని, రాత్రి ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల వరకు పడిపోతుందని పేర్కొనింది. సాధారణ స్థాయికంటే దాదాపు అన్ని జిల్లాల్లోనూ తరువాయి 6లో

6

నూనెలో కొవ్వుపై కేంద్రం పన్ను?

కుంచెపోటు





తెలంగాణలో మహాకూటమి విఫలం

16

- ప్రజల వివేకంపై మాకు ప్రగాఢ విశ్వాసం ఉంది

— ఎఎన్‌ఐ ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

24 X 7కి ఏడాది

సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభమై సంవత్సరం నిండింది



మన తెలంగాణ/హైదరాబాద్ : దేశ చరిత్రలోనే తొలిసారిగా వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత కరెంటు సరఫరాను అమలు చేసి విద్యుత్ సంస్థలు సరికొత్త చరిత్రను సృష్టించాయి. విడిపోతే రాష్ట్రం చిమ్మ చీకట్లలో ఉంటుందని వ్యాఖ్యానించిన సమైక్యవాదుల ప్రేలాపనలను పటాపంచలు చేస్తూ విద్యుత్ సంస్థలు రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెట్టాయి. దేశానికే మార్గాన్ని చూపుతున్నాయి. అన్ని రంగాలకు రెప్పపాటు కరెంటు పోకుండా 24 గంటలూ సరఫరా చేయడాన్ని ఒక సవాలుగానే తీసుకున్న ముఖ్యమంత్రి మొదలు విద్యుత్ మంత్రి, ఆ శాఖ అధికారులు గతేడాది జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తరువాయి 6లో

ఆసరా లబ్ధిదారుల గుర్తింపు

- ఏప్రిల్ 1 నుంచి పెంచిన పింఛన్‌ల పంపిణీకి సన్నాహాలు
- మండలాల వారీగా సమాచారం సేకరణ



మన తెలంగాణ/హైదరాబాద్ : వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆసరా పింఛన్లను పెంచుతున్నందున లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను రెవెన్యూ అధికారులు చేపట్టారు. ఇప్పటివరకూ దివ్యాంగులకు నెలకు రూ. 1500 చొప్పున మిగిలిన వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, వితంతులువు... అందరికీ వెయ్యి రూపాయల చొప్పున ఇస్తున్న పింఛన్లను ఏప్రిల్ 1వ తేదీ నుంచి రెట్టింపు చేయనున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారు. దీనికి తోడు 57 ఏళ్ళ వయసు నిండినవారందరికీ పింఛన్లను అందజేయాలని భావిస్తున్నందున కొత్తగా చేరే లబ్ధిదారులను గుర్తించే దిశగా రెవెన్యూ అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఓటరు గుర్తింపు కార్డు ఆధారంగా వారి వయస్సును గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఈ వివరాలపై రెవెన్యూ అధికారులు ఆరా తీస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ఇదే విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె. జోషి అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు. సవరించిన వయోపరిమితి మేరకు రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని కెసిఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అర్హులను గుర్తించడానికి తహసీల్దార్లు కసరత్తు చేస్తున్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు ఇస్తామని కెసిఆర్ ఎన్నికల ప్రచారం సందర్భంగా హామీ ఇచ్చారు. 57 సంవత్సరాల నుంచి 64 వయస్సు కలిగిన వారు రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల మంది వరకు ఉన్నట్టు రెవెన్యూ అధికారుల అంచనా.

నవంబర్ 19న ప్రచురించిన ఓటర్ల జాబితా ఆధారంగా

గతంలో ఆసరా పింఛన్ కింద దివ్యాంగులు మినహా మిగిలిన అర్హులకు ప్రభుత్వం రూ.1,000 చొప్పున చెల్లించేది. ప్రస్తుతం ఏప్రిల్ నుంచి అది రూ.2,016 కానుంది. కొత్త లబ్ధిదారుల గుర్తింపు నవంబర్ 19వ తేదీ ప్రచురించిన ఓటరు జాబితా ఆధారంగా జరగనుంది. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో బిల్లు కలెక్టర్లు పరిశీలన చేసి ఈ సమాచారాన్ని రెవెన్యూ అధికారులకు అందిస్తున్నారు. అర్హులను గుర్తించేందుకు సంబంధిత లబ్ధిదారుని యుఐడీ (ఆధార్ కార్డు) నెంబర్, బ్యాంకు అకౌంట్ నెంబర్, ఫొటోలను సేకరించి గ్రామ స్థాయిలో ఎంపిడీఓ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు అందిస్తున్నారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్లకు ఈ జాబితా అందచేస్తున్నారు. పింఛన్ పొందాలనుకునే లబ్ధిదారుడికి సంబంధించి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర లక్ష రూపాయలుగా, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల ఆదాయ పరిమితి ఉండాలని, మూడెకరాల తరి, 7.5 ఎకరాల మెట్ట భూములు ఉన్నవారు అర్హులుగా రెవెన్యూ అధికారులు గుర్తిస్తున్నారు. ప్రతీ కుటుంబంలో ఒక్కరికీ మాత్రమే ఈ పింఛన్‌కు అర్హులని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

సోయా రైతులకు కష్టాలు

పంట మార్కెట్‌కు రాకముందే కొనుగోలు సంస్థల మూత? ● ఎంఎస్‌పి కొనుగోళ్లకు ఈ నెల10 వరకే

మన తెలంగాణ/హైదరాబాద్: సోయాబీన్ రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు దిగుబడులు తగ్గి, మద్దతు ధర రాని పరిస్థితి నెలకొంది. మరోవైపు పంట చేతికి రాకముందే ప్రభుత్వ కొనుగోలు సంస్థలు కొనుగోళ్లు నిలిపివేయనున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకారం ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే సోయాబీన్ కొనుగోలునకు గడువు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా సోయాబీన్ ధర పడిపోతుందేమోనని అంచనా వేసి, కొనుగోలునకు కేంద్రం అనుమతి కోరింది. అందుకు అనుగుణంగా కేంద్రం కూడా 70,250 మెట్రిక్ టన్నుల పరిమితితో కొనుగోలునకు అనుమతించింది. అయితే అక్టోబర్ 11వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకు మూడు నెలల పాటు కొనుగోలు చేయవచ్చునని స్పష్టం చేసింది. అయితే సోయాబీన్ పంటను రైతులు ఆలస్యంగా కోత చేయడంతో ఇంకా పంట పూర్తి స్థాయిలో మార్కెట్‌లోకి రాలేదు. ఇప్పటి వరకు ప్రభుత్వ కొనుగోలు సంస్థలు క్వింటాకు మద్దతు ధర రూ.3399 చొప్పున కేవలం 14 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయడం ఇందుకు ఉదాహరణ. ఈ లెక్కన ప్రభుత్వం కొనుగోలు సంస్థలు ఇంకా 56 వేల మెట్రిక్ టన్నుల సోయాబీన్ కొనుగోలు చేయాల్సి ఉంది. మరో 9 రోజుల్లో మహా అయితే ఇంకా 10 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్లు కొనుగోలు సంస్థల అధికార వర్గాలు వెల్లడించాయి. బహిరంగ మార్కెట్‌లో ధరలు దారుణంగా పడిపోయాయి. క్వింటాకు రూ.2500 నుంచి రూ.3 వేలు మాత్రమే ఇస్తున్నారు. అందులో భాగంగానే కొనుగోళ్ల గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించాలని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి. పార్థసారథి కేంద్ర వ్యవసాయ శాఖకు లేఖ రాశారు. అయితే ఇంకా పొడగింపుపై ఎటువంటి స్పష్టత రాలేదు. ఈ ఏడాది వానకాలం సీజన్‌లో 4.39 లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంట సాగైంది. అత్యధికంగా నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల్ జిల్లాలో రైతులు సోయాబీన్‌ను సాగు చేశారు. ఈసారి మొత్తం సోయా ఉత్పత్తి 2.02 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుందని అర్థగణాంక శాఖ అంచనా వేసింది. గత మూడేళ్లుగా సోయాబీన్ రైతు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతూ రావడమే ఇందుకు ఉదాహరణ. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతో దిగుబడులు తగ్గి, ఉత్పత్తి మరింత తగ్గిందని అధికారులు చెబుతున్నారు. సోయా 2015లో 6.27 లక్షల ఎకరాల్లో ఉండగా, 2016లో 7.36 లక్షల ఎకరాల్లో, 2017లో 4.05 లక్షల ఎకరాల్లో సాగు నమోదైంది.

భారత ప్రభుత్వము
(రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ)

BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

జాతీయ రహదారుల చట్టం, 1956 యొక్క సెక్షన్ 3-జి క్రింద ఎన్‌హెచ్ 365-బిబి యొక్క సూర్యాపేట్ - ఖమ్మం సెక్షన్‌లోని కి.మీ. 38.2 నుండి కి.మీ. 59.046 వరకు నాలుగు లేన్లతో విస్తరించుటకు

Rc.No.G/870/2018 తేది : 29-12-2018

తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా యొక్క ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లోని ఎన్‌హెచ్ 365బిబి కి.మీ. 38.2 నుండి కి.మీ.59.046 వరకు (సూర్యాపేట్- ఖమ్మం సెక్షన్) (నాలుగు లేన్లతో విస్తరించుటకు వగైరా.) భవనముల కొరకు జాతీయ రహదారుల చట్టం, 1956 యొక్క నోటిఫికేషన్ ఎస్.ఓ. 3516(ఇ) ప్రకారం భారత గెజిట్ అసాధారణ పార్ట్-2 సెక్షన్ 3 సబ్ సెక్షన్ -(2) తేది : జూలై 18, 2018 ప్రకారం ఈ క్రింద తెలిపిన షెడ్యూలులోని చెట్లు మరియు నిర్మాణములు మొదలగు వాటితో కలుపుకొని తెలిపిన భూములలో ఎటువంటి రుణములు లేవని భారత ప్రభుత్వం భావించబడినది.

సదరు భూములపై ఆసక్తి గల వ్యక్తులను కోరడమేమనగా వ్యక్తిగతంగా కాని లేదా వారి ఏజెంట్ ద్వారాగాని లేదా న్యాయవాది ద్వారా భూములకు సంబంధించిన ఒరిజినల్ పత్రములు మరియు వాటి జిరాక్స్ కాపీలతో సంబంధిత అధికారి (భూ.సేకరణ) మరియు జాయింట్ కలెక్టర్, ఖమ్మం సమక్షమునకు ఈక్రింద తెలిపిన కాలం-5లో తెలిపిన తేది నందు హాజరై సదరు భూములపై వారియొక్క ఆసక్తికి గల స్వభావమును తెలపమని కోరడమైనది.

క్ర.సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ తేది & సమయం	విచారణ ప్రదేశం
1	2	3	4	5	6
1.	ఖమ్మం	కూసుమంచి	కూసుమంచి, జుజ్జులరావుపేట	10-01-2019	TTDC, ఖమ్మం

షెడ్యూలు - సూర్యాపేట్ - ఖమ్మం

తెలంగాణ రాష్ట్రమునందు నెం.365-బిబి జాతీయ రహదారిపై ఖమ్మం జిల్లాలో కి.మీ. 38.2 నుండి కి.మీ. 59.046 వరకు (సూర్యాపేట - ఖమ్మం సెక్షన్) నుండి భాగముగా యున్న రహదారిపై కట్టడములు లేదా కట్టడము లేకుండా సేకరించబడు భూమి సంక్షిప్త వివరణ

జిల్లా పేరు : ఖమ్మం

క్ర. సం.	సర్వే నెం.	భూమి రకం	భూమి స్వభావం	3-డి ప్రకారం విస్తీర్ణం	భూమి యజమాని పేరు ఆసక్తి గల వ్యక్తులు	పట్టాదారు/ అనుభవదారు పేరు	వ్యక్తిగత విస్తీర్ణం	నిర్మాణములు
1	2	3	4	5	6	7	8	9
తాలూకా/ మండలం పేరు : కూసుమంచి						గ్రామం పేరు : జుజ్జులరావుపేట		
1	22	ప్రైవేట్	మెట్ట	4046.856	కంకిపాటి అచ్యుత్‌రావు	కంకిపాటి అచ్యుత్‌రావు	4046.856	
			మొత్తం	4046.856			4046.856	
తాలూకా/ మండలం పేరు : కూసుమంచి						గ్రామం పేరు : కూసుమంచి		
1	401	ప్రైవేట్	మెట్ట	381.193	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	381.193	
2	448	ప్రైవేట్	మెట్ట	758.786	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	758.786	
3	448	ప్రైవేట్	మెట్ట	429.978	బానోత్ పీర్య తండ్రి దీప్ల	బానోత్ పీర్య తండ్రి దీప్ల	429.978	
4	448	ప్రైవేట్	మెట్ట	759.400	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	759.400	
			మొత్తం	2329.357			2329.357	
			నికర మొత్తం	6376.213			6376.213	

F.No.NHAI/PIU-KMM/DPR/LA/3A/2017/3D2/2

రాజేష్ గుప్త, DY. SECY.

భారత ప్రభుత్వము
(రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ)

BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

జాతీయ రహదారుల చట్టం, 1956 యొక్క సెక్షన్ 3-జి క్రింద ఎన్‌హెచ్ 365-బిబి యొక్క సూర్యాపేట్ - ఖమ్మం సెక్షన్‌లోని కి.మీ. 27+800 నుండి కి.మీ. 64+240 వరకు నాలుగు లేన్లతో విస్తరించుటకు

Rc.No.G/870/2018 తేది : 29-12-2018

తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా యొక్క ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లోని ఎన్‌హెచ్ 365బిబి కి.మీ. 27+800 నుండి కి.మీ.64+240 వరకు (సూర్యాపేట్- ఖమ్మం సెక్షన్) (నాలుగు లేన్లతో విస్తరించుటకు) భవనముల కొరకు జాతీయ రహదారుల చట్టం, 1956 యొక్క సెక్షన్ 3డి(1) క్రింద నోటిఫికేషన్ ఎస్.ఓ. 311(ఇ) ప్రకారం భారత గెజిట్ అసాధారణ పార్ట్-2 సెక్షన్ 3 సబ్ సెక్షన్ -(2) తేది : 19 జనవరి, 2018 ప్రకారం ఈ క్రింద తెలిపిన షెడ్యూలులోని చెట్లు మరియు నిర్మాణములు మొదలగు వాటితో కలుపుకొని తెలిపిన భూములలో ఎటువంటి రుణములు లేవని భారత ప్రభుత్వం భావించబడినది.

సదరు భూములపై ఆసక్తి గల వ్యక్తులను కోరడమేమనగా వ్యక్తిగతంగా కాని లేదా వారి ఏజెంట్ ద్వారాగాని లేదా న్యాయవాది ద్వారా భూములకు సంబంధించిన ఒరిజినల్ పత్రములు మరియు వాటి జిరాక్స్ కాపీలతో సంబంధిత అధికారి (భూ.సేకరణ) మరియు జాయింట్ కలెక్టర్, ఖమ్మం సమక్షమునకు ఈక్రింద తెలిపిన కాలం-5లో తెలిపిన తేది నందు హాజరై సదరు భూములపై వారియొక్క ఆసక్తికి గల స్వభావమును తెలపమని కోరడమైనది.

క్ర.సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ తేది & సమయం	విచారణ ప్రదేశం
1	2	3	4	5	6
1.	ఖమ్మం	కూసుమంచి	కూసుమంచి	10-01-2019	TTDC, ఖమ్మం

షెడ్యూలు - సూర్యాపేట్ - ఖమ్మం

తెలంగాణ రాష్ట్రమునందు నెం.365-బిబి జాతీయ రహదారిపై ఖమ్మం జిల్లాలో సిహెచ్.38+200(కి.మీ.27+800విస్తీర్ణం) నుండి డిజైన్ సిహెచ్. 64+240(కి.మీ. 53+240 నుండి విస్తీర్ణం వరకు (సూర్యాపేట - ఖమ్మం సెక్షన్) నుండి భాగముయున్న రహదారిపై కట్టడములు లేదా కట్టడము లేకుండా సేకరించబడు భూమి సంక్షిప్త వివరణ

జిల్లా పేరు : ఖమ్మం

క్ర. సం.	సర్వే నెం.	భూమి రకం	భూమి స్వభావం	3-డి ప్రకారం విస్తీర్ణం	భూమి యజమాని పేరు ఆసక్తి గల వ్యక్తులు	పట్టాదారు/ అనుభవదారు పేరు	వ్యక్తిగత విస్తీర్ణం	నిర్మాణములు
1	2	3	4	5	6	7	8	9
తాలూకా/ మండలం పేరు : కూసుమంచి						గ్రామం పేరు : కూసుమంచి		
1	397	పట్టా	మెట్ట	1340.521	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	1340.521	
2	397	పట్టా	మెట్ట	1163.471	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	1163.471	
3	397	పట్టా	మెట్ట	2326.942	బానోత్ కొట్యా	బానోత్ కొట్యా	2326.942	
4	398	పట్టా	మెట్ట	556.443	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	బానోత్ రాంచంద్రు తండ్రి వెంక్య	556.443	
5	398	పట్టా	మెట్ట	758.786	బానోత్ పీర్యా తండ్రి దీప్ల	బానోత్ పీర్యా తండ్రి దీప్ల	758.786	
6	400	పట్టా	మెట్ట	809.371	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	809.371	
7	401	పట్టా	మెట్ట	328.807	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	వడిత్యా తారాచంద్ తండ్రి సుక్య	328.807	
8	402	పట్టా	మెట్ట	1821.085	బానోత్ రమేష్ తండ్రి మాత్రు	బానోత్ రమేష్ తండ్రి మాత్రు	1821.085	
9	402	పట్టా	మెట్ట	1846.378	బానోత్ కిషన్ రావు తండ్రి మాత్రు	బానోత్ కిషన్ రావు తండ్రి మాత్రు	1846.378	
10	403	పట్టా	మెట్ట	11.279	బానోత్ రామ్ తండ్రి భిక్షమ్	బానోత్ రామ్ తండ్రి భిక్షమ్	11.279	
11	403	పట్టా	మెట్ట	733.493	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	733.493	
12	416	పట్టా	మెట్ట	531.150	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	531.150	
13	416	పట్టా	మెట్ట	177.050	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	177.050	
14	416	పట్టా	మెట్ట	1011.714	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	1011.714	
15	416	పట్టా	మెట్ట	303.514	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	303.514	
16	416	పట్టా	మెట్ట	784.078	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	784.078	
17	416	పట్టా	మెట్ట	1441.692	వడిత్యా ధర్మా	వడిత్యా ధర్మా	1441.692	
18	416	పట్టా	మెట్ట	480.564	బానోత్ వీరన్న తండ్రి హాట్యా	బానోత్ వీరన్న తండ్రి హాట్యా	480.564	
19	417	పట్టా	మెట్ట	25.293	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	25.293	
20	417	పట్టా	మెట్ట	252.929	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	252.929	
21	417	పట్టా	మెట్ట	429.978	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	429.978	
22	417	పట్టా	మెట్ట	657.614	వడిత్య ధర్మా	వడిత్య ధర్మా	657.614	
23	418	పట్టా	మెట్ట	1340.521	బానోత్ సేవ్య తండ్రి అమ్రు	బానోత్ సేవ్య తండ్రి అమ్రు	1340.521	
24	418	పట్టా	మెట్ట	505.857	బానోత్ సక్రు	బానోత్ సక్రు	505.857	
25	418	పట్టా	మెట్ట	531.150	బానోత్ హాంస్సేన్ తండ్రి చంద్రు	బానోత్ హాంస్సేన్ తండ్రి చంద్రు	531.150	
26	418	పట్టా	మెట్ట	809.371	బానోత్ లాలు తండ్రి మాత్రు	బానోత్ లాలు తండ్రి మాత్రు	809.371	
27	418	పట్టా	మెట్ట	722.829	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	722.829	
28	418	పట్టా	మెట్ట	50.586	బానోత్ రాములు తండ్రి హార్య	బానోత్ రాములు తండ్రి హార్య	50.586	
29	418	పట్టా	మెట్ట	404.686	బానోత్ సేవ్య తండ్రి అమ్రు	బానోత్ సేవ్య తండ్రి అమ్రు	404.686	
30	420	పట్టా	మెట్ట	1264.643	బానోత్ శ్రీను తండ్రి తులిస్యా	బానోత్ శ్రీను తండ్రి తులిస్యా	1264.643	
31	420	పట్టా	మెట్ట	1770.500	బానోత్ సేవ్య తండ్రి అమ్రు	బానోత్ సేవ్య తండ్రి అమ్రు	1770.500	
32	420	పట్టా	మెట్ట	3186.899	బానోత్ తులిస్యా	బానోత్ తులిస్యా	3186.899	
33	420	పట్టా	మెట్ట	961.128	బానోత్ హర్యా	బానోత్ హర్యా	961.128	
34	420	పట్టా	మెట్ట	1365.814	హలావత్ మోనిక్య	హలావత్ మోనిక్య	1365.814	
35	420	పట్టా	మెట్ట	607.028	బానోత్ భాస్యా తండ్రి తవుర్యా	బానోత్ భాస్యా తండ్రి తవుర్యా	607.028	
36	420	పట్టా	మెట్ట	682.907	బానోత్ పద్యా	బానోత్ పద్యా	682.907	
37	448	పట్టా	మెట్ట	126.464	వడిత్యా శంకర్ తండ్రి భిక్షమ్	వడిత్యా శంకర్ తండ్రి భిక్షమ్	126.464	
38	421/అ	పట్టా	మెట్ట	202.343	బానోత్ లక్ష్మా తండ్రి హర్యా	బానోత్ లక్ష్మా తండ్రి హర్యా	202.343	
39	421/అ	పట్టా	మెట్ట	607.028	బానోత్ శ్రీను	బానోత్ శ్రీను	607.028	
40	404/2	పట్టా	మెట్ట	328.807	బానోత్ శ్రీను తండ్రి తారు	బానోత్ శ్రీను తండ్రి తారు	328.807	
41	404/2	పట్టా	మెట్ట	2023.428	బానోత్ పొత్య తండ్రి తోపా	బానోత్ పొత్య తండ్రి తోపా	2023.428	
42	404/2	పట్టా	మెట్ట	4249.198	బానోత్ మల్సూర్ తండ్రి భిక్షమ్	బానోత్ మల్సూర్ తండ్రి భిక్షమ్	4249.198	
43	404/2	పట్టా	మెట్ట	784.078	బానోత్ భాస్యా తండ్రి మంగ్యా	బానోత్ భాస్యా తండ్రి మంగ్యా	784.078	
44	404/2	పట్టా	మెట్ట	455.271	బానోత్ రూప్లా తండ్రి మంగ్యా	బానోత్ రూప్లా తండ్రి మంగ్యా	455.271	
45	404/2	పట్టా	మెట్ట	404.686	బానోత్ పీర్యా నాయక్ తండ్రి నన్యా	బానోత్ పీర్యా నాయక్ తండ్రి నన్యా	404.686	
46	404/2	పట్టా	మెట్ట	25.293	బానోత్ భాష్య తండ్రి మంగ్యా	బానోత్ భాష్య తండ్రి మంగ్యా	25.293	
47	404/2	పట్టా	మెట్ట	4299.785	బానోత్ బుజ్జి భర్త హేమ్లా	బానోత్ బుజ్జి భర్త హేమ్లా	4299.785	
48	404/2	పట్టా	మెట్ట	708.200	బానోత్ వెంకట్ రామ్ తండ్రి భిక్షమ్	బానోత్ వెంకట్ రామ్ తండ్రి భిక్షమ్	708.200	
49	404/2	పట్టా	మెట్ట	241.654	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	బానోత్ శ్రీను తండ్రి మల్సూర్	241.654	
			మొత్తం	46452.306			46452.306	

F.No.NHAI/PIU-KMM/DPR/LA/3D/2017

రాజేష్ గుప్త, DY. SECY.

భారత ప్రభుత్వము
(రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ)

BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

జాతీయ రహదారుల చట్టం, 1956 యొక్క సెక్షన్ 3-జి క్రింద ఎన్‌హెచ్ 365-బిబి యొక్క సూర్యాపేట్ - ఖమ్మం సెక్షన్‌లోని కి.మీ. 38.2 నుండి కి.మీ. 59.046 వరకు నాలుగు లేన్లతో విస్తరించుటకు

Rc.No.G/870/2018 తేది : 29-12-2018

తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా యొక్క ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లోని ఎన్‌హెచ్ 365బిబి కి.మీ. 38.2 నుండి కి.మీ.59.046 వరకు (సూర్యాపేట్- ఖమ్మం సెక్షన్) (నాలుగు లేన్లతో విస్తరించుటకు వగైరా.) భవనముల కొరకు జాతీయ రహదారుల చట్టం, 1956 యొక్క నోటిఫికేషన్ ఎస్.ఓ. 5907(ఇ) ప్రకారం భారత గెజిట్ అసాధారణ పార్ట్-2 సెక్షన్ 3 సబ్ సెక్షన్ -(2) తేది : నవంబర్ 29, 2018 ప్రకారం ఈ క్రింద తెలిపిన షెడ్యూలులోని చెట్లు మరియు నిర్మాణములు మొదలగు వాటితో కలుపుకొని తెలిపిన భూములలో ఎటువంటి రుణములు లేవని భారత ప్రభుత్వం భావించబడినది.

సదరు భూములపై ఆసక్తి గల వ్యక్తులను కోరడమేమనగా వ్యక్తిగతంగా కాని లేదా వారి ఏజెంట్ ద్వారాగాని లేదా న్యాయవాది ద్వారా భూములకు సంబంధించిన ఒరిజినల్ పత్రములు మరియు వాటి జిరాక్స్ కాపీలతో సంబంధిత అధికారి (భూ.సేకరణ) మరియు జాయింట్ కలెక్టర్, ఖమ్మం సమక్షమునకు ఈక్రింద తెలిపిన కాలం-5లో తెలిపిన తేది నందు హాజరై సదరు భూములపై వారియొక్క ఆసక్తికి గల స్వభావమును తెలపమని కోరడమైనది.

క్ర.సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ తేది & సమయం	విచారణ ప్రదేశం
1	2	3	4	5	6
1.	ఖమ్మం	కూసుమంచి	కూసుమంచి	10-01-2019	TTDC, ఖమ్మం

షెడ్యూలు - సూర్యాపేట్ - ఖమ్మం


తెలంగాణ రాష్ట్రమునందు నెం.365-బిబి జాతీయ రహదారిపై ఖమ్మం జిల్లాలో కి.మీ.38.2 నుండి కి.మీ. 59.046 వరకు (సూర్యాపేట - ఖమ్మం సెక్షన్) నుండి భాగముగా యున్న రహదారిపై కట్టడములు లేదా కట్టడము లేకుండా సేకరించబడు భూమి సంక్షిప్త వివరణ

జిల్లా పేరు : ఖమ్మం

క్ర. సం.	సర్వే నెం.	భూమి రకం	భూమి స్వభావం	3-డి ప్రకారం విస్తీర్ణం	భూమి యజమాని పేరు ఆసక్తి గల వ్యక్తులు	పట్టాదారు/ అనుభవదారు పేరు	వ్యక్తిగత విస్తీర్ణం	నిర్మాణములు
1	2	3	4	5	6	7	8	9
తాలూకా/ మండలం పేరు : కూసుమంచి						గ్రామం పేరు : కూసుమంచి		
1	295	ప్రైవేట్	మెట్ట	1138.178	బానోత్ భీముడు తండ్రి రాములు	బానోత్ భీముడు తండ్రి రాములు	1138.178	
2	296	ప్రైవేట్	మెట్ట	3591.585	జర్పుల నాగేశ్వరరావు తండ్రి హేమ్లు	జర్పుల నాగేశ్వరరావు తండ్రి హేమ్లు	3591.585	
3	296	ప్రైవేట్	మెట్ట	3540.999	జర్పుల రాము తండ్రి లింగయ్య	జర్పుల రాము తండ్రి లింగయ్య	3540.999	
4	296	ప్రైవేట్	మెట్ట	1011.714	జర్పుల లక్ష్మణ్ తండ్రి కమలాకర్	జర్పుల లక్ష్మణ్ తండ్రి కమలాకర్	1011.714	
5	296	ప్రైవేట్	మెట్ట	2579.871	జర్పుల ప్రసాద్ తండ్రి కమలాకర్	జర్పుల ప్రసాద్ తండ్రి కమలాకర్	2579.871	
6	296	ప్రైవేట్	మెట్ట	632.321	వడిత్యా సక్కి తండ్రి మంగ్యా	వడిత్యా సక్కి తండ్రి మంగ్యా	632.321	
7	296	ప్రైవేట్	మెట్ట	2023.428	జర్పుల సూర్యా తండ్రి సేవ్యా	జర్పుల సూర్యా తండ్రి సేవ్యా	2023.428	
8	296	ప్రైవేట్	మెట్ట	202.343	తేజావత్ నారాయణ తండ్రి భార్య	తేజావత్ నారాయణ తండ్రి భార్య	202.343	
9	296	ప్రైవేట్	మెట్ట	202.343	వడిత్యా మాంగ్య తండ్రి భిచ్చు	వడిత్యా మాంగ్య తండ్రి భిచ్చు	202.343	
10	296	ప్రభుత్వ	మెట్ట	1416.400	యస్ఆర్‌యస్‌పి కెనాల్	యస్ఆర్‌యస్‌పి కెనాల్	1416.400	
11	357	ప్రైవేట్	మెట్ట	1353.700	హలావత్ సైదా తండ్రి జాత్రూ	హలావత్ సైదా తండ్రి జాత్రూ	1353.700	
12	358	ప్రైవేట్	మెట్ట	505.857	హలావత్ సైదా తండ్రి జాత్రూ	హలావత్ సైదా తండ్రి జాత్రూ	505.857	
13	358	ప్రైవేట్	మెట్ట	2655.749	హలావత్ గాంధీ తండ్రి దాత్రూ	హలావత్ గాంధీ తండ్రి దాత్రూ	2655.749	
14	358	ప్రైవేట్	మెట్ట	758.786	బానోత్ వరుణ్ గాంధీ తండ్రి లక్ష్మణ్ నాయక్ మరియు బానోత్ రాహుల్ నాయక్ తండ్రి వెంకన్న నాయక్ (డిస్‌ప్యూట్)	బానోత్ వరుణ్ గాంధీ తండ్రి లక్ష్మణ్ నాయక్ మరియు బానోత్ రాహుల్ నాయక్ తండ్రి వెంకన్న నాయక్ (డిస్‌ప్యూట్)	758.786	
15	358	ప్రభుత్వ	మెట్ట	607.028	గ్రావెల్ రోడ్	గ్రావెల్ రోడ్	607.028	
16	359	ప్రైవేట్	మెట్ట	1264.643	హలావత్ జగ్గు తండ్రి జమ్లా	హలావత్ జగ్గు తండ్రి జమ్లా	1264.643	
17	359	ప్రైవేట్	మెట్ట	505.857	బానోత్ పులిసింగ్ పార్యా	బానోత్ పులిసింగ్ పార్యా	505.857	
18	359	ప్రైవేట్	మెట్ట	7410.805	బానోత్ వరుణ్ గాంధీ తండ్రి లక్ష్మణ్ నాయక్ మరియు బానోత్ రాహుల్ నాయక్ తండ్రి వెంకన్న నాయక్ (డిస్‌ప్యూట్)	బానోత్ వరుణ్ గాంధీ తండ్రి లక్ష్మణ్ నాయక్ మరియు బానోత్ రాహుల్ నాయక్ తండ్రి వెంకన్న నాయక్ (డిస్‌ప్యూట్)	7410.805	
19	359	ప్రైవేట్	మెట్ట	1210.003	బానోత్ హర్యా	బానోత్ హర్యా	1210.003	
20	359	ప్రైవేట్	మెట్ట	607.028	హలావత్ అచ్చమ్మ	హలావత్ అచ్చమ్మ	607.028	
21	360	ప్రైవేట్	మెట్ట	2630.456	హలావత్ రాములు తండ్రి రాము	హలావత్ రాములు తండ్రి రాము	2630.456	
22	360	ప్రైవేట్	మెట్ట	2529.285	హలావత్ భగవాన్ తండ్రి రామోజి	హలావత్ భగవాన్ తండ్రి రామోజి	2529.285	
23	360	ప్రైవేట్	మెట్ట	1669.328	హలావత్ భోజ్యా తండ్రి రామోజి	హలావత్ భోజ్యా తండ్రి రామోజి	1669.328	
24	360	ప్రైవేట్	మెట్ట	809.371	హలావత్ నాగేశ్వర్‌రావు తండ్రి భోజ్యా	హలావత్ నాగేశ్వర్‌రావు తండ్రి భోజ్యా	809.371	
25	360	ప్రైవేట్	మెట్ట	429.978	బానోత్ రాములు తండ్రి వెంకట్రామ్	బానోత్ రాములు తండ్రి వెంకట్రామ్	429.978	
26	361	ప్రైవేట్	మెట్ట	115.000	బానోత్ మోహన్ తండ్రి పార్యా	బానోత్ మోహన్ తండ్రి పార్యా	115.000	
27	375	ప్రైవేట్	మెట్ట	3389.242	వడిత్యా వీర్యా	వడిత్యా వీర్యా	3389.242	
28	375	ప్రైవేట్	మెట్ట	607.028	వడిత్యా సామ్య	వడిత్యా సామ్య	607.028	
29	375	ప్రభుత్వ	మెట్ట	859.957	రోడ్	రోడ్	859.957	
30	376	ప్రైవేట్	మెట్ట	758.786	వడిత్యా లక్ష్మాటి	వడిత్యా లక్ష్మాటి	758.786	
31	376	ప్రైవేట్	మెట్ట	4603.299	వడిత్యా పంతులు	వడిత్యా పంతులు	4603.299	
32	376	ప్రైవేట్	మెట్ట	1719.914	వడిత్యా భద్రు తండ్రి ఫకీరా	వడిత్యా భద్రు తండ్రి ఫకీరా	1719.914	
33	378	ప్రైవేట్	మెట్ట	5959.329	అర్వపల్లి నాగేశ్వర్ రావు తండ్రి రాములు	అర్వపల్లి నాగేశ్వర్ రావు తండ్రి రాములు	5959.329	
34	378	ప్రైవేట్	మెట్ట	961.128	వడిత్యా మంగమ్మ భర్త బాలాజి	వడిత్యా మంగమ్మ భర్త బాలాజి	961.128	
35	378	ప్రైవేట్	మెట్ట	531.150	వడిత్యా సీతారాములు తండ్రి రెడ్యా	వడిత్యా సీతారాములు తండ్రి రెడ్యా	531.150	
36	378	ప్రైవేట్	మెట్ట	2933.971	వడిత్యా లక్ష్మాటి	వడిత్యా లక్ష్మాటి	2933.971	
37	378	ప్రైవేట్	మెట్ట	151.757	ఉడుగు వెంకన్న	ఉడుగు వెంకన్న	151.757	
38	380	ప్రైవేట్	మెట్ట	4249.199	అర్వపల్లి రాము	అర్వపల్లి రాము	4249.199	
39	380	ప్రైవేట్	మెట్ట	2074.014	అర్వపల్లి మొగలయ్య	అర్వపల్లి మొగలయ్య	2074.014	
40	381	ప్రైవేట్	మెట్ట	1846.378	అర్వపల్లి రామకృష్ణ సాంబయ్య	అర్వపల్లి రామకృష్ణ సాంబయ్య	1846.378	
41	381	ప్రభుత్వ	మెట్ట	201.991	రోడ్	రోడ్	201.991	
42	382	ప్రైవేట్	మెట్ట	961.128	అర్వపల్లి రామకృష్ణ సాంబయ్య	అర్వపల్లి రామకృష్ణ సాంబయ్య	961.128	
43	382	ప్రైవేట్	మెట్ట	4653.884	అర్వపల్లి నర్సయ్య	అర్వపల్లి నర్సయ్య	4653.884	
44	382	ప్రభుత్వ	మెట్ట	1011.714	కొండపల్లి రోడ్	కొండపల్లి రోడ్	1011.714	
45	400	ప్రైవేట్	మెట్ట	1466.985	వాడిత్యా మంగమ్మ భర్త కిషన్	వాడిత్యా మంగమ్మ భర్త కిషన్	1466.985	
46	403	ప్రైవేట్	మెట్ట	581.736	బానోత్ కిషన్‌రావ్ తండ్రి మాత్రూ	బానోత్ కిషన్‌రావ్ తండ్రి మాత్రూ	581.736	
47	403	ప్రైవేట్	మెట్ట	292.235	బానోత్ రామ్ తండ్రి భిక్షం	బానోత్ రామ్ తండ్రి భిక్షం	292.235	
48	405	ప్రైవేట్	మెట్ట	25.293	బానోత్ శంకర్ తండ్రి మల్సూర్	బానోత్ శంకర్ తండ్రి మల్సూర్	25.293	
49	418	ప్రైవేట్	మెట్ట	288.885	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	బానోత్ బాలాజి తండ్రి బబ్లు	288.885	
50	418	ప్రైవేట్	మెట్ట	2074.014	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	బానోత్ వీరన్న తండ్రి బబ్లు	2074.014	
51	418	ప్రైవేట్	మెట్ట	1289.935	బానోత్ మంగిలాల్	బానోత్ మంగిలాల్	1289.935	
52	419	ప్రైవేట్	మెట్ట	708.200	బానోత్ సక్రూ	బానోత్ సక్రూ	708.200	
53	419	ప్రైవేట్	మెట్ట	101.171	బానోత్ హాస్సేన్	బానోత్ హాస్సేన్	101.171	
54	419	ప్రైవేట్	మెట్ట	25.293	బానోత్ లాలు తండ్రి మాత్రూ	బానోత్ లాలు తండ్రి మాత్రూ	25.293	
55	419	ప్రైవేట్	మెట్ట	404.686	బానోత్ సేవ్యా తండ్రి అమ్రు	బానోత్ సేవ్యా తండ్రి అమ్రు	404.686	
			మొత్తం	86134.358			86134.358	

F.No.NHAI/PIU-KMM/DPR/LA/3D/2017/3D2

రాజేష్ గుప్త, DY. SECY.



కలిసిమెలిసి ఉండటమే సౌశీల్యం

చినజీయర్ స్వామీజీ

మనతెలంగాణ/ సిటీబ్యూరో: పెద్దవాడైనా.. చిన్నవాడైనా ఎలాంటి అమరికలు లేకుండా కలిసిమెలసి ఉండే స్థితిని 'సౌశీల్యం' అని రామావతరానికి ఇది ఉన్నదని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు చిన జీయర్ స్వామీజి చెప్పారు. నగరంలోని నందగిరి హిల్స్‌లో మైహోం గ్రూపు అధినేత జూపల్లి రామేశ్వర్‌రావు నివాస ప్రాంగణంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో ఆయన ప్రవచనాలతో గోదాదేవి 17వ పాశురంను వివరించారు. రుషివాటికలో శ్రీకృష్ణుడు మురళీ వాయించుకుంటూ అటుగా వెళ్తున్నవేళ తపస్సు ఆచరించేవారు సైతం ఆయనను చూసి పరవశించారని, శ్రీకృష్ణుడు దివ్యమంగళ విగ్రహంగా కనిపిస్తాడని జీయర్ స్వామీజి తెలిపారు. 'ఆశ్రిత వ్యామోహం' అంటే ఎవరైనా నన్ను శరణాగతి చేస్తే, కౌరవులు నిండుసభలో వివస్త్రను చేస్తున్న సమయంలో ద్రౌపది...'గోవిందా... పుండరీకాక్ష... మాం రక్ష శరణాగతాం' అని ప్రార్థించిందని, వెంటనే శ్రీకృష్ణుడు కరిగి, ఆయన రావడానికి ముందే ఆమెకు కావాల్సినవి చేకూర్చాడని ఆయన వివరించారు. ద్రౌపది చేసిన ప్రార్థనకు ఎంతో చేయాల్సిందే... నేను ద్రౌపదికి మరింత చేసే రుణపడి ఉన్నానని, ఆ రుణం తీర్చుకోవడానికి పాండవులకు వనవాసంలో కాపలాగా, అజ్ఞాతంలో అన్నిరకాల రక్షించాడు, వాహనాన్ని నడిపాడు అని శ్రీకృష్ణుడు రుణం తీర్చుకునే ప్రయత్నం చేశాడని జీయర్ స్వామీజి వెల్లడించారు. 'రుణం ప్రవృద్ధం ఇవమే హృదయాత్ నా అపసర్పతి' అనేది శ్రీకృష్ణుడికి ఉన్న ఒ యూనిక్ క్వాలిటీ అని ఆయన వివరించారు. దివ్యమంగళ విగ్రహాన్ని చూసినా, ఆయన స్వభావాన్ని ఆకారాన్ని చూసినా రెండునూ అత్యంత ఆకర్షకమూ అని స్వామీజి తెలిపారు. కాళింది సరస్సులో నీళ్ళు తాగి ఆవులు చనిపోతున్నాయని గ్రహించిన శ్రీకృష్ణుడు ఆ సరస్సులోకి దూకి అందులోని పామును అక్కడి నుంచి పారిపోయేలా చేసి ఆవులను రక్షించాడని ఆయన చెప్పారు. శ్రీకృష్ణుడి కుమారుడు మన్మథ... మన్మథ కమారుడు అనిరుధ్...అతడిని బెడ్‌తో సహా ఉషా ఎత్తుకుని వెళ్ళిపోయింది, బాణాసూరిడి కుతురు ఉషా అని, ఉషా తన నిదురలోని కలలో ఒక అందమైన ఆకృతిని చూశానని, తన వద్ద చిత్రలేఖకు తెలిపిందని, చిత్రలేఖ వేసిన చిత్రం తను చూసిన మాదిరిగానే



ఉన్నదని ఉషా తెలిపినట్టు, ఆ చిత్రంతో సరిపోయే వ్యక్తుల కోసం అన్వేషించిగా అనిరుధ్ లభించాడని జీయర్ స్వామీజి వివరించారు. ఉషా, అనురుధ్‌ల గాంధర్వ విధిగా వివాహం జరిగిందని, వారు కాపురం చేస్తుండగా శ్రీకృష్ణుడు అనిరుధ్ కోసం వెతుకుతుండగానే, బాణాసురుడి కూతురు ఉషా గర్భవతిగా దర్శనమిస్తుండగా ఇటు కృష్ణుడికి, బాణాసురిడిక యుద్ధం జరిగిందని జీయర్ స్వామీజి వివరించారు. ఈ యుద్ధంలో బాణాసురుడికి ఉన్న 100 చేతుల్లో నుంచి 98 చేతులను శ్రీకృష్ణుడు తొలగించాడని ఆయన వివరించారు. మన్మథ అంటే మనలోని మనస్సును కోరికలతో రగిలించేవాడని అర్థమని, 'మన్మథా.. మాం మథనాతి' అంటే మన్మథ అని, కోరికకు ప్రతీక మన్మథ అని ఆయన విశదీకరించారు. నందగోప భవనంలో ముందుగా నందగోపాలుడు, అనంతరం యశోధ, తర్వాత శ్రీకృష్ణుడు, బలరాములు నిదురిస్తారని గ్రహించిన గోదాదేవి శ్రీ కృష్ణుడు చేరుకునే క్రమంలో ముందుగా యశోదను సంప్రదిస్తారని ఆయన పేర్కొన్నారు. అమ్మకు 'పురుషకారం' అని పేరని ఆయన తెలిపారు. రాముడిని అనుగ్రహం కోసం 'సీతామువాచ అతియశా:' అంటూ వాల్మీకి రాముడి పాదములు పట్టుకుని సీతను వేడుకుంటాడని వాల్మీకికి అందుకే 'మహా అతియశాచ' ని పేరుందని జీయర్ స్వామీజి వెల్లడించారు. ఎంత పాపం చేసిన వాళ్ళైన సరే... పాపం చేసిన వాళ్ళలోకల్లా అత్యంత హీనుడు 'కాకి' అతడే జయంత్... కాకాసూరుడు అని ఆయన తెలిపారు. కాకి అమ్మవారి వక్షస్థలంపై పొడిచాడు అని జీయర్ స్వామీజి వివరించారు. రామచంద్రుడికి కోపం వచ్చి ఒక దర్భాస్త్రాన్ని సంధించాడు.. ఆ అస్త్రం ముల్లోకాలు తిరిగిన కాకికి ఎలాంటి రక్షణ లభించలేదని జీయర్ స్వామిజి వివరించారు. తిరిగితిరిగి కాకి చివరకు రాముడి పదాలపైనే పడతాడని ఆయన తెలిపారు. ఈవిధంగా 17వ పాశురంపై జీయర్ స్వామి తన ప్రవచనాలతో వెల్లడించారు.

గోదావరిలో కాఫర్ డ్యాం

ఏప్రిల్, మే నెలలో ట్రయల్ రన్ • జూన్‌లో సాగునీరివ్వాల్సిందే... • ప్రధాన పనులన్నీ మార్చి 31నాటికే పూర్తిచేయాలని సిఎం ఆదేశం • మేడిగడ్డ బ్యారేజి, కన్నెపల్లి పంపుహౌజ్ పనుల పరిశీలన • నేడు అన్నారం, సుందిళ్ల, గోలివాడలో పర్యటన





మన తెలంగాణ/జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని బ్యారేజిలు, పంపుహౌజ్‌ల నిర్మాణాలన్నీ మార్చి చివరి నాటికే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఇరిగేషన్ అధికారులను, వర్క్ ఏజెన్సీలను ఆదేశించారు. గోదావరిలో కాపర్ డ్యాం ఏర్పాటు చేసి, ఏప్రిల్ నెలలో ట్రయల్ రన్ నిర్వహించాలని చెప్పారు. ఈ వర్షాకాలంలోనే గోదావరి నీటిని మిడ్ మానేరు వరకు ఎత్తిపోసేలా ప్రణాళిక వేసుకొని అమలు చేయాలని సూచించారు. రైతులు సాగునీటి కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాళేశ్వరం ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టుల సందర్శనలో బాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజి, కన్నెపల్లి పంపుహౌజ్‌లను సందర్శించారు. పనుల పురోగతిని పరిశీలించారు. అక్కడికక్కడే పలు సూచనలు చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల నిర్మాణంతో పాటు పంపుహౌజ్‌లు, మోటార్ల ఏర్పాటు పనులన్నీ సమాంతరంగా పూర్తిచేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. మార్చి 31 వరకు ప్రధానమైన పనులన్నీ పూర్తిచేసి, ఏప్రిల్, మే నెలల్లో ఇతర సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ జూన్‌లో సాగునీరు అందించడానికి సిద్ధం కావాలని సూచించారు. గోదావరిలో తెలంగాణ వాటా నీళ్లను వీలైనంత త్వరగా ఉపయోగించుకోవాలంటే, తొందరగా పనులు పూర్తికావాలని, రెండు వైపులా ఉండే ఫ్లడ్ బ్యాంక్స్ పనులను పరిశీలించిన కెసిఆర్, మట్టిపని రివిట్‌మెంట్ పనులను పూర్తి జలాశయ మట్టం వరకు పూర్తిచేయాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజి గేట్ల ఏర్పాటు పనులు, ఆపరేట్ చేసే విధానాన్ని పరిశీలించారు. బ్యారేజికి సంబంధించిన రాఫ్ట్ ఫౌండేషన్ పనులను జనవరి నెలాఖరు లోపు పూర్తిచేయాలన్నారు. మేడిగడ్డ బ్యారేజి కాంక్రీటు వర్క్ రోజుకు 10 వేల క్యూబిక్ మీటర్లకు తగ్గకుండా చేయాలని వర్కింగ్ ఏజెన్సీని ఆదేశించారు. కన్నెపల్లి పంపుహౌజ్ ఫోర్ బే, హెడ్ రెగ్యులేటర్ పనులను పరిశీలించిన సందర్భంగా హెడ్ రెగ్యులేటర్ పనుల్లో సాంకేతిక లోపాలు సవరించాలని సూచించారు. కన్నెపల్లి పంపుహౌజ్ పనులు, 11 పంపులు బిగించే ప్రక్రియను మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని ఆదేశించారు. సముద్రమార్గంలో చెన్నై దాకా చేరుకొని, ఫోర్టులో ఉన్న మోటార్లను కూడా వెంటనే తెప్పించాలని అధికారులకు సూచించారు. నిధుల పరంగా ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తిచేసి, ప్రభుత్వం కూడా చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను సిఎంఓ సెక్రటరీ ప్రతి పది రోజులకోసారి పర్యవేక్షిస్తారని సిఎం చెప్పారు. సబ్‌స్టేషన్ పనులను పూర్తిచేయాలని ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకరరావును సిఎం ఫోన్‌లో ఆదేశించారు.

హరీష్‌రావుకు ప్రశంసలు

పనులు బ్రహ్మాండంగా పరుగులు పెట్టించడంలో మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కీలకపాత్ర పోశించారని, ఆయనకు ఎన్ని పనులు ఉన్నా, ఇక్కడే మకాం వేసి అధికారులకు దిశానిర్ధేశం చేసారని సిఎం అభినందించారు. దేశం మొత్తం ఈ ప్రాజెక్టుపైనే దృష్టి సారించిందని సిఎం అన్నారు. ముఖ్యమంత్రి వెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, డిజిపి మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దివాకర్‌రావు, శ్రీధర్‌బాబు, టిఎస్ ఎండిసి చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వివేక్, సిఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్, టిఎస్‌ఐడిసి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, ఇఎన్‌సి మురళీధరరావు, సిఇ వెంకటేశ్వర్లు, సిఎం ఓఎస్‌డి శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఎత్తిపోతల పథకాల సలహాదారు పెంటారెడ్డి, ఎల్ అండ్ టి సిఎండి సుబ్రహ్మణియన్, మెగా ఎండి కృష్ణారెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నారం, సుందిళ్ల పనుల పరిశీలన

ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, గోలివాడ పంపుహౌజ్‌ను సిఎం సందర్శించి, పనులు పరిశీలిస్తారు. అనంతరం శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న పంప్‌హౌజ్‌లను పరిశీలిస్తారు. ఇటీవల ఈ పనులపై అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.







టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బండారి లక్ష్మారెడ్డి

తెలంగాణ భవన్‌లో న్యూ ఇయర్ సందడి

అంధ బాలికలతో కలిసి కేక్ కట్ చేసిన కెటిఆర్ ● కెటిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిలు, ఎంఎల్‌ఎలు

మన తెలంగాణ/హైదరాబాద్ : టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఈ సారి నూతన సంవత్సర వేడుకలను అంధ బాలికలతో కలిసి పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు. మలక్‌పేట ప్రభుత్వ అంధుల పాఠశాల నుంచి తెలంగాణ భవన్‌కు వచ్చిన సుమారు 30 మంది అంధ బాలికలతో కలిసి టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు కేక్ కట్ చేశారు. అనంతరం అంధ బాలికలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు కొంతమంది వికలాంగులు కెటిఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారితోనే న్యూ ఇయర్ కేక్ కట్ చేయించారు. అదే సందర్భంగా భవన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం చేసిన కేక్‌ను కూడా కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్‌ను ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, సి.లక్ష్మారెడ్డి, ఎంఎల్‌ఎలు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, గోపినాథ్, క్రాంతికిరణ్, బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవిప్రసాద్, టిఎస్‌పిఎస్‌సి సభ్యులు విఠల్, ఎంఎల్‌సిలు శ్రీనివాస్‌రెడ్డి, సలీం, వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎన్నికల ముందు టిఆర్‌ఎస్‌లో చేరిన బండారి లక్ష్మారెడ్డి కెటిఆర్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్‌లో పార్టీ బలోపేతం చేయడంపై కొద్దిసేపు ముచ్చటించారు. తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేతలు, కార్యకర్తలు కెటిఆర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కెటిఆర్ ఆవిష్కరించారు.

నూతన సంవత్సరం సందర్భంగా ప్రముఖ సంగీత దర్శకులు కోటి, గాయని బేబీలు కెటిఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెటిఆర్‌పై కవి, పాటల రచయిత రామలింగం రాసిన పాటను గాయని బేబీ అక్కడే పాడి వినిపించారు. 'అందరికీ నువ్వు దేవుడవయ్యా కెటిఆరన్నో... ఎందరి గుండెల చప్పుడు నీవు కెటిఆరన్న... తల్లి పాల తెలుపు మీరు కెటిఆరన్నో... తెలంగాణా పట్టు కొమ్మ కెటిఆరన్నా'... అంటూ గాయని బేబీ పాట పాడారు. బేబీని కెటిఆర్ అభినందించారు. అనంతరం సంగీత దర్శకుకు డైరెక్టర్ కోటి మాట్లాడుతూ, యువ నేత కెటిఆర్‌పై కవి రాజలింగం రాసిన పాటను ప్రముఖ గాయకులు మనో, సింగర్ బేబీ పాడారని తెలిపారు. కెటిఆర్‌ను తాము కలిసిన సందర్భంగా ఆయన ఎంతో గొప్పగా ఆదరించారని అన్నారు.





నుమాయిష్ దేశానికే ఆదర్శం



మనతెలంగాణ/ గోషామహల్: చిన్నా, పెద్దా తేడా లేకుండా అందర్నీ అలరించి, వినోదాలచే పండగ ప్రారంభమయ్యింది. ఎగ్జిబిషన్ సొసైటీ, ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీ యేటా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నుమాయిష్ నగర ప్రజల్లో సరికొత్త జోష్ నింపనుంది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర హోం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ, మాజీ మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు ఈటెల రాజేందర్‌తో కలిసి 79వ అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

కరీంనగర్‌లో సిఎం కెసిఆర్ బస

తెలంగాణ భవన్‌లోనే రాత్రి నిద్ర



మన తెలంగాణ/ కరీంనగర్ ప్రతినిధి : సిఎం కెసిఆర్ రెండోసారి బాధ్యతలను స్వీకరించాక కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచే అభివృద్ధి పనుల పరిశీలనకు మంగళవారం శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలన అనంతరం సాయంత్రం కరీంనగర్‌కు చేరుకున్నారు. ఉత్తర తెలంగాణ భవన్ వద్ద సిఎం రాకకు భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం హెలిప్యాడ్ దిగేందుకు తెలంగాణ భవన్ వద్దనే ఏర్పాటు చేయడంతో అక్కడే తెలంగాణ భవన్‌లోనే బస చేశారు. మంగళవారం మేడిగడ్డ, కన్నెపల్లి పంపు హౌజ్ పనులను పరిశీలించారు. బుధవారం ఎస్సారెస్పి పునర్జీవ పథకం, అన్నారం, సుందిల్ల బ్యారేజీ, గోలివాడ గుంజపడుగు, పంపుహౌజ్ పనులను పరిశీలించనున్నారు. వీటితో పాటు మల్యాల మండలంలోని రాజేశ్వర్ రావు పేట, రాంపూర్ పనులను పరిశీలించనున్నారు. కోటి ఎకరాలకు సాగునీరందించాలనే లక్ష్యంగా పెట్టుకున్న సిఎం ఆ దిశగా అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. శ్రీరాంసాగర్ పునర్జీవ ప్రాజెక్టు పనులు పూర్తయితే సుమారు 10 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడంతో పాటు వరద కాలువలో నీటి లభ్యత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో కాలువ పొడవునా వీలైనచోట్ల తూములు నిర్మించి చేరువులకు నీరందించడం ద్వారా చెరువుల ఆయకట్టును నిత్యం సస్యశ్యామలంగా ఉంచేలా చూడాలని సిఎం కెసిఆర్ భావిస్తున్నారు.

సిఎం కెసిఆర్ మంగళవారం కరీంనగర్ సమీపంలోని తీగలగుట్టపల్లిలో గల ఉత్తర తెలంగాణ భవన్‌కు రావడంతో గులాబీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సిఎం కెసిఆర్‌కు స్వాగతం పలికిన వారిలో జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు, మేయర్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సిపి కమలాసన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

గెహ్లాట్ ప్రభుత్వ నిర్ణయాలు

సంపాదకీయం

కొత్త ప్రభుత్వాలు నూతన నిర్ణయాలు తీసుకోడం సహజం, అవి ప్రజా హితం మేరకు జరిగినప్పుడు అభిలషణీయం కూడా, కాని మౌలిక విధానాలనే మార్చవలసి రావడం, అంతవరకు పిల్లలు చదువుకున్న పాఠాలను కూడా సవరించక తప్పని పరిస్థితి తల ఎత్తడం అత్యంత ఆందోళన కరం. కేంద్రంలోగాని, రాష్ట్రంలోగాని ఎవరుపోయి, ఎవరు అధికారంలోకి వచ్చినా రాజ్యాంగం నిర్దేశించిన చట్రంలోనే పరిపాలన సాగడం ఆరోగ్యక రమైన విధానం. అందుకు విరుద్ధంగా జరిగితే ఎక్కడో లోపం ఏర్పడినట్టే భావించవలసి వస్తుంది. దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు జరిగింది ఇదే.

ప్రధాన జాతీయ రాజకీయ పక్షాలయిన భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఆర్థిక విధానాల్లో తేడా లేకపోయినా సెక్యులరిజం, దేశ చరిత్ర వంటి అంశాలతో కూడిన సామాజిక రంగంలో రెండూ తూర్పు, పడమర వంటివి. భారత దేశాన్ని సోషలిస్టు, సెక్యులర్, ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా తీర్చిదిద్దుకోవాలని పాలకులకు రాజ్యాంగం నిర్దేశించింది. అంటే ప్రభుత్వాలు అవలంబించే విధానాలు, తీసుకునే నిర్ణయాలు దీనికి లోబడి ఉండాలి. ఆర్థిక రంగంలో కాంగ్రెస్, బిజెపిలు రెండూ పబ్లిక్ రంగాన్ని దారుణంగా బలహీనపరిచి ప్రైవేటును అవధులు మీరి ప్రోత్సహించాయి. సంక్షేమానికి తూట్లు పొడిచాయి. ఆ విధంగా రాజ్యాంగ మౌలిక స్వరూప పరిధుల నుంచి తప్పుకున్నాయి. ఒక్క సెక్యులరిజం విషయంలోనే రెండు పార్టీల మధ్య ఎంతో కొంత తేడా కనిపిస్తుంది.

బిజెపి అధికారంలోకి వచ్చిన రాష్ట్రాలలో పాఠ్య పుస్తకాలను సైతం సెక్యులర్ వ్యతిరేక అంశాలతో నింపివేయడం, చరిత్రను హిందుత్వ దృకోణంలో సవరించడం జరిగింది. రాజస్థాన్‌లో వసుంధరా రాజే సింధియా సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం దిగిపోయి అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటీవల తీసుకున్న నిర్ణయాలు గమనించదగినవి. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లోని బోధనాంశాల్లో గత ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల మేరకు తీసుకొచ్చిన మార్పులను, చరిత్ర వక్రీకరణలను తొలగించడానికి వీలుగా గెహ్లాట్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.

బిజెపి పాలకులు సెక్యులర్ రాజ్యాంగ మౌలికత్వానికి బద్ధ వ్యతిరేకులనే సంగతి తెలిసిందే. ప్రజలు వారిని ఎన్నుకున్నంత మాత్రాన రాజ్యాంగాన్ని యథాతథంగా ఉంచి పాఠ్య గ్రంథాల్లో దానికి వ్యతిరేకమైన మార్పులను తీసుకురావడం పాలకులకు తగదు. కాని రాజస్థాన్‌లోని వసుంధరా రాజే ప్రభుత్వం సరిగ్గా ఇదే దుస్సాహసానికి పాల్పడిందని, పాఠ్య గ్రంథాలను ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి అనుగుణంగా మార్చివేసిందని అవగతమవుతున్నది. ఇలా ప్రభుత్వం మారినప్పుడల్లా విద్యార్థులు చదివే పాఠ్యాంశాలు కూడా మారుతూ విరుద్ధ భావజాలాలు వారి బుర్రల్లో దూరుతూ ఉంటే వారికి ఎటువంటి అయోమయ వ్యవస్థ ఎదురవుతుందో ఊహించవచ్చు. అందుచేత ఏ సిద్ధాంత మమేకతగల ప్రభుత్వం వచ్చినా రాజ్యాంగ మూల లక్షణాన్ని అతిక్రమించకుండా విధాన నిర్ణయాలు తీసుకోవడమనే క్రమ శిక్షణను పాటించడం అవసరం.

పంచాయతీ ఎన్నికలలో నిలబడడానికి కనీస విద్యార్హతలు నిర్ణయిస్తూ గత బిజెపి ప్రభుత్వం రాజస్థాన్‌లో ప్రవేశపెట్టిన ఒక పరమ అప్రజాస్వామిక విధానాన్ని గెహ్లాట్ మంత్రివర్గం రద్దు చేయడం ప్రశంసించవలసిన అంశం. 2014 పంచాయతీ ఎన్నికలకు ముందు వసుంధరా రాజే ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ ద్వారా సర్పంచ్‌లుగా పోటీ చేసే వారు 8వ తరగతి, సమితులు, జిల్లా పరిషత్‌ల ఎన్నికలలో నిలబడే వారు 10 వ తరగతి పాసయి ఉండాలని నిబంధన విధించి ఆమేరకు చట్టాన్ని కూడా సవరించింది. దీనిని గెహ్లాట్ రద్దు చేశారు.

దేశంలోని పౌరులందరికీ వయోజన ఓటింగ్ హక్కును రాజ్యాంగంలో కల్పించుకున్నాము. అందుకు కనీస వయసును కూడా 21 నుంచి 18కి తగ్గించుకున్నాము. ప్రాతినిథ్య ప్రజాస్వామ్యంలో అన్ని పదవులకూ పోటీ చేసే అవకాశం ఓటర్లందరికీ ఉండాలి. అప్పుడే అది పరిపూర్ణ ప్రజాస్వామ్యమవుతుంది. రాజస్థాన్‌లో బిజెపి ప్రభుత్వం తీసుకున్న కనీస విద్యార్హతల నిర్ణయం దీనిని వమ్ము చేసింది. ఇప్పుడు దానిని తొలగించడం ద్వారా గెహ్లాట్ ప్రభుత్వం తిరిగి ప్రజాస్వామ్యానికి పట్టం కట్టింది.

నమ్మకం కోల్పోయిన చంద్రబాబు



కె.ఎస్.ఎన్.ప్రసాద్
8500392089

ఫెడరల్ ఫ్రంట్ కోసం టిఆర్‌ఎస్ అధినేత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న ప్రయత్నాలపై తెలుగుదేశం అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎందుకంత అక్కసు? బిజెపిని వ్యతిరేకించే పార్టీలు చంద్రబాబు చెపుతున్న మహాకూటమిలోనే వెళ్లక వేరే ఫ్రంట్ కట్టకూడదా? ఇంతకు ముందటి నేషనల్ ఫ్రంట్ యునైటెడ్ ఫ్రంట్‌లు కాంగ్రెస్– బిజెపిలకు వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన థర్డ్‌ఫ్రంట్‌లు కాదా? వీటిని బట్టి చూస్తుంటే చంద్రబాబు అవకాశవాదం, స్వార్థ పరత్వం ఎంత విస్తారంగా, బలంగా ఉంటుందో వెల్లడవుతున్నది. ప్రధాని మోడీ వద్ద తన మాట, తన రాజకీయ జాణతనం చెల్లుబాటు కావటం లేదని గ్రహించిన చంద్రబాబు స్వయంగా తానే గాలికొదిలిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశాన్ని మళ్లీ అందుకుని రాష్ట్రాభివృద్ధి ముసుగులో వ్యక్తిగత రాజకీయ ప్రతిష్ఠ కోసం ఆడుతున్న నాటకమే బిజెపి వ్యతిరేక ఫ్రంట్. ఇందుకు కాంగ్రెస్ వ్యతిరేకతే జీవంగా పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీని అదే కాంగ్రెస్ ముందు మోకరిల్లి చేసిన అవకాశవాద స్వార్థ రాజకీయం చంద్రబాబుది. తన స్వార్థ రాజకీయ క్రతువుకు దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించటమనే లక్ష్యాన్ని ప్రకటించుకుని ఢిల్లీ బాటపట్టే ఆపద మొక్కుల రాజకీయం చేస్తున్నాడు. మధ్యలో 2009 ఎన్నికల సమయంలో మినహా 1999 నుండి నిన్నటి వరకు బిజెపితో అంటకాగిన చంద్రబాబు నేడు బిజెపి వ్యతిరేక ఫ్రంట్ అని ప్రచారిస్తే దేశంలోని మిగతా పార్టీలు ఆయనను విశ్వసిస్తాయా? 1989–99 మధ్య ఏర్పడిన నేషనల్, యునైటెడ్ ఫ్రంట్‌లు కాంగ్రెస్– బిజెపి వ్యతిరేకతతో ఏర్పడ్డాయి కనుక ఎన్‌టి రామారావు మాటనైనా, చంద్రబాబు మాటనైనా పై రెండు పార్టీల వ్యతిరేక పక్షాల వారు విన్నారు. కాని 36 ఏళ్ల నుండి తమ తెలుగుదేశం తదేకంగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రధాన భాగస్వామ్య పక్షంగా చేసుకుని నేడు బిజెపి వ్యతిరేక ఫ్రంట్ అని చంద్రబాబు నడుం బిగిస్తే ఆయనను ఏ పార్టీ నాయకులైనా నమ్ముతారా? తెలంగాణలో నిన్న జరిగిన ఎన్నికల్లో ఆయన శక్తి సామర్థ్యాలు, పలుకుబడి ప్రభావం ఎంతో స్పష్టమయ్యాక కూడా ఇంకా బాబును ఆ పార్టీలు ఆదరిస్తాయా? ఆయన మాటలను ఆలకిస్తాయా?

మోడీ వద్ద సాగని బాబు ఆటలు

విభజన హామీలను కేంద్రంలో ఉన్న మోడీ సారథ్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేకపోవచ్చు. కాని ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అసాధ్యం, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నప్పుడు సరేనని చంద్రబాబు అంగీకరించాడు. దీనిపై రాష్ట్రంలో నిరసనలు వ్యక్తమైతే ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా అని ఎద్దేవా చేశాడు. ప్రత్యేక హోదా ప్రయోజనాలతో సమానమైనది ఈ ప్యాకేజీ అని ఉద్ఘాటించాడు. ప్రత్యేక హోదా అంటూ వీధుల్లో కొచ్చి ఉద్యమిస్తే పిడి చట్టం కింద కేసులు పెడతానని ఆంధ్రప్రదేశ్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు. ఇక ప్రత్యేక ప్యాకేజీ అందుకోవటానికి ప్రత్యేక ప్రయోజనాల సంస్థ (special purpose vehicle– spv) ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం చెప్పేసరికి కాదు ఆ నిధులను నేరుగా తమ చేతికే అందించాలన్నాడు. అది కుదరని పని అని కేంద్రం స్పష్టం చేయటంతో కంగుతిన్నాడు. అప్పటికే ప్రత్యేక హోదాపై తన దగాకోరు మాటలతో ప్రజలను వంచించిన ఫలితంగా ఆయన గ్రాఫ్ పడిపోసాగింది. అటు నిధులు రాకపోవటం ఇటు రాజకీయంగా నష్టం జరుగుతుండటంతో వెంటనే నాలిక మడతేసి వదిలేసిన ప్రత్యేక హోదాపాట పాడటం మొదలెట్టాడు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంతోనూ, పక్షంతోనూ తెగ తెంపులు చేసుకున్నాడు. రాష్ట్రానికి బిజెపి అన్యాయం అంటూ ఆరోపణలు మొదలెట్టాడు. దీన్ని బట్టి చంద్రబాబుకు తన మాట చెల్లుబాటు చేసుకోవటం తన రాజకీయ ప్రతిష్ఠకు ఇనుమడింపచేసుకోవటం తప్ప ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యం కాదని స్పష్టంగా అర్థమవుతున్నది. తనకు రాష్ట్రాభివృద్ధే ప్రధానమని చంద్రబాబు చెప్పటంలో డొల్లతనం పూర్తిగా బయటపడుతున్నది. రాష్ట్రాభివృద్ధి పేరుతో ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి 2019 ఎన్నికల తీరం దాటాలనే మరో పథకంలో భాగమే మహా కూటమి అని నిర్ధారితమవుతున్నది.

ఫెడరల్ ఫ్రంట్‌పై బాబుకు ఉన్న అభ్యంతర మేంటి

సరే తన రాజకీయ భవిష్యత్ కోసం చంద్రబాబు తన పాట్లేవో తాను పడుతున్నాడులే అని అనుకుందాం కొద్దిసేపు. మరి ఫెడరల్ ఫ్రంట్‌కు ప్రయత్నిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై చంద్రబాబుకు ఎందుకు అంత ఉక్రోషం. తెలంగాణ ఎన్నికల్లో తనను తన పార్టీని మట్టి కరిపించాడనా? తమతో కలిసి రాకుండా మరో ఫ్రంట్ కట్టాలని ప్రయత్నిస్తున్నాడనా? బిజెపిని వ్యతిరేకించే పార్టీలన్నీ తన మాటే విని మహాకూటమిలో చేరాలనుకుంటున్నాడు చంద్రబాబు. అలా చేరి ఎవరి ప్రయోజనం నెరవేర్చాలి? ఒక జాతీయ పార్టీ నాయకుడిని కాదని మరో జాతీయ పార్టీ అధినేతను గద్దె నెక్కించాలా? తమ ప్రధాని అభ్యర్థి ఎవరనేది ఎన్నికల తర్వాత నిర్ణయిస్తామని చెబుతున్న చంద్రబాబు ప్రధాన ప్రతిపక్షమూ, జాతీయ పార్టీయైన కాంగ్రెస్ లేకుండా ఏ ఫ్రంట్ వల్లా ప్రయోజనం లేదని చెప్పటంలో అర్థమేమిటి? కాని ఇలా ఒకరిని దించి మరోకరిని గద్దె నెక్కించటం కాదు దేశానికి కావాల్సింది. రాజకీయాల్లోనూ, పాలనలోనూ ఒక మంచి మార్పు రావాలని కెసిఆర్ అభిలషిస్తున్నాడు. ఆ మార్పు ప్రాంతీయ పార్టీలతోనే సాధ్యమవుతుందని ఆయన విశ్వసిస్తున్నాడు. ఆ దిశగా ప్రాంతీయ పార్టీలతో ఫ్రంట్ కట్టాలని కెసిఆర్ ప్రయత్నిస్తున్నాడు. ఇందుకు చంద్రబాబుకున్న అభ్యంతరమేమిటి? కెసిఆర్ అభిలాష, ప్రయత్నాల్లో తోసిపుచ్చదగిందేముంది? ఒక ప్రాంతీయ పార్టీ అధినేతగా చంద్రబాబు కూడా ఆ ప్రయత్నాలను హర్షించాల్సింది పోయి ఎవరికో గులాములు కావాలనే ధృడచిత్తంతో ఉండటంలో ఆంతర్యమేమిటి? ఎటు కూడీ, ఎవరిని వాడుకునైనా, బలి పెట్టియైనా తన రాజకీయ భవిష్యత్‌కు భద్రత సమకూర్చుకోవాలనుకోవటం కాదా? బాబు స్వార్థ పరత్వానికి, అవకాశవాదానికి కుటిలనీతికి ఇంతకంటే నిదర్శనం తార్కాణం ఉంటుందా? కాంగ్రెస్‌తో జట్టు కట్టి కూటమి కట్టటంలో బాబు వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలే చోదక శక్తి. కానీ కెసిఆర్ ఫెడరల్ ఫ్రంట్ ప్రయత్నాల్లో అలాంటిది లవలేశమైనా కనిపిస్తున్నదా? తెలంగాణ ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీతోనూ ఆయన పొత్తు పెట్టుకోకపోవటంలోనే కెసిఆర్ ముందుచూపు కనిపిస్తున్నది. పైగా తమ కూటమిని బలహీన పర్చటానికి, మోడీకి మేలు చేయటానికి కెసిఆర్ ప్రయత్నిస్తున్నాడని చంద్రబాబు అంటున్నాడు. అంటే ఎవరేం చేసినా నీ ప్రయోజనలకు నష్టం కలగరాదన్నమాట. నిజంగా బిజెపిపై బాబుకు వ్యతిరేకతే ఉంటే కెసిఆర్‌తో చేయి కలిపి ప్రాంతీయ పార్టీలతో ఫెడరల్ ఫ్రంట్‌ను శక్తివంతం చేసి ఫ్రంట్ సత్తా చాటేందుకు బాబు ముందుకు రావాలి. కాని అన్నిటా పై చేయి చాటుకుంటున్న కెసిఆర్‌తో కలవటానికి, తాను చెప్పినట్టే నడవాలనే వైఖరిని వదులుకోవటానికి చంద్రబాబుకు అహం అడ్డు వస్తున్నదేమో. ఇది ఆయన 40 ఏళ్ల రాజకీయం సాధించిపెట్టిన అహంకారం.

1960 నుండి ఏ మార్పు చూపని ఫ్రంట్‌లు

1960 దశకం నుండి ఇప్పటి వరకు దేశంలో ఎన్నో దళాలు, సంకీర్ణాలు, విలీనాలు ఫ్రంట్‌లు వచ్చాయి ఏర్పడ్డాయి. కాని ఏవీ దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు చూపించలేకపోయాయన్నది వాస్తవం. ఆ పార్టీ కాకపోతే ఈ పార్టీ, ఈ పార్టీ కాకపోతే ఆ పార్టీ అన్న చందంగానే రాజకీయాలు ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి తప్ప సరైన మూడవ ప్రత్యామ్నాయం అవతరించటం లేదు. కెసిఆర్ చేపట్టిన నేటి ఫెడరల్ ఫ్రంట్ ప్రయత్నాలు సఫలమైతే గుణాత్మక మార్పు ఆవిష్కృతమవుతుందేమో. జాతీయ పార్టీలకు చోటులేకుండా కేవలం ప్రాంతీయ పార్టీలతో ఏర్పడే ప్రత్యామ్నాయం ఆ మార్పును చూపించగలదని విశ్వసిద్దాం. కాని ఈ ప్రయత్నాలకు పురిట్లోనే సంధి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నాడు చంద్రబాబు. అర్థం పర్థం లేని మాటలు నిందారోపణలు చేస్తున్నాడు. ప్రధాని మోడీని రెండోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కెసిఆర్ మర్యాద పూర్వకంగానూ, తెలంగాణ రాష్ట్ర సమస్యల పరిష్కారానికి విజ్ఞాపన కోసమూ కలిస్తే అది ఫ్రంట్ చర్చల సారాంశాన్ని వివరించటం కోసమని చంద్రబాబు అన్నాడు. పచ్చ కామెర్ల వానికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు ఎప్పుడూ తన ప్రయోజనం కోసమో, ప్రత్యర్థులను సాధించటం కోసమో ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని కలిసే చంద్రబాబు అలా అనక ఇంకెలా అంటాడులే.

ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పరు
మద్దతు మాత్రం ముందే తెలపాలట

ఇంతేకాదు రేపటి రోజున కెసిఆర్‌కాని, జగన్మోహన్ రెడ్డి కాని కేంద్రంలో ఎవరి పక్షం వహిస్తారో, ఎవరిని సమర్థిస్తారో ఇప్పుడే చెప్పాలని చంద్రబాబు నిలదీస్తున్నాడు. తన ప్రధాని అభ్యర్థి ఎవరో తను చెప్పడట ఎన్నికల అనంతరం నిర్ణయిస్తాడట కాని ఇతర పక్షాలు మాత్రం ఎవరికి మద్దతిచ్చేది ఇపుడే చెప్పాలట. ఎవరైనా వారివారి రాష్ట్ర ప్రయోజనాలు ఏ పక్షం నెరవేరుస్తుందని అనిపిస్తే ఆ పక్షానికి మద్దతిస్తారు. తమ రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టి ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసమో ఎవరూ త్యాగం చేయరు. కేంద్రంలో మంత్రి పదవులు పొందో పొందకుండానో అంశాల వారీగా మద్దతిస్తారు. ఇంతకు క్రితం కేంద్రంలోని మిత్రపక్షంతో ఇలాంటి వైఖరే చంద్రబాబు అనుసరించాడు. ఇపుడు మాత్రం కేంద్రంలోని ఎన్‌డిఎతో బాబు చేసిందీ అదే కదా. కాని ఎన్‌డిఎతో బాబు కాపురం చంకనాకింది. కాబట్టి ఇక్కడ ఆంధ్రప్రదేశ్ బిజెపికి వైఎస్‌ఆర్‌సిపికి అక్రమ సంబంధం అంటకట్టే ప్రయత్నం చేస్తున్నాడు. బిజెపితో చంద్రబాబు కలిసిన రోజుల్లోనూ, నేడు వారిద్దరూ విడాకులు తీసుకున్న తర్వాతా టిడిపి, బిజెపి రెండింటినీ వైఎస్‌ఆర్‌సిపి విమర్శిస్తూనే ఉన్నది. ఆ రెండు పార్టీలు ఆంధ్రప్రదేశ్ ప్రజలను అబద్ధాలతో, మాయమాటలతో వంచించాయని ఊరూవాడా ఎలుగెత్తి అరుస్తూనే ఉన్నది. ఆ రెండు పార్టీలను ఎండగడుతూనే ఉన్నది. ఆది నుండి ప్రత్యేక హోదా సాధనకే కట్టుబడిన వైఎస్‌ఆర్‌సిపి అదే అంశంపై తన లోక్‌సభ సభ్యులచే రాజీనామా చేయించి తన చిత్తశుద్ధిని చాటుకున్నది. ఆ సమయంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా, మంత్రి పదవులు కూడా పొందిన చంద్రబాబు ఆ రాజీనామాలు రాజకీయ ప్రయోజనాలతో కూడినవని కొట్టి పారేశాడు. నేడు తన ధర్మ దీక్షలు మాత్రం పవిత్రమైనవని నమ్మబలుకుతున్నాడు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాహుల్ గాంధీ వస్తుంటే ఏ ముఖం పెట్టుకుని వస్తున్నాడు. మేం చచ్చమా బ్రతికామా అని చూట్టానికి వస్తున్నాడా, కాంగ్రెస్ పార్టీని శాశ్వతంగా బాయ్‌కాట్ చేయాలి అన్న చంద్రబాబు నేడు ఆంధ్రప్రదేశ్‌లో మోడీ పర్యటన అనగానే అవే మాటలు సేమ్‌టు సేమ్ అంటున్నాడు. రాహుల్ బదులు మోడీ అని పేరు మారింది తప్ప మాటలు భావమూ ఏ మాత్రం తేడా లేకుండా బాబు మాట్లాడాడు. ఇదీ బాబు మార్క్ రాజకీయం.

బిజెపి – ఇద్దరు ప్రధానులు



బి.నర్సన్
9440128169

కాలక్రమంగా, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగి వచ్చిన భారతీయ జనతా పార్టీకి భావజాలపరంగా హిందుత్వమే దాని జెండా, ఎజెండా. పార్టీ సభ్యులందరూ ఆర్‌ఎస్‌ఎస్ నిక్కరు లోంచి వచ్చిన వారే అయినా వారిలోనూ అతివాద, మితవాద తాత్వికతగలవారున్నారు. పూర్తిగా అతివాద ధోరణి ఉండి ఉంటే చట్టపరంగా ఎప్పుడో బలహీనపడిపోయేది. హిందూ మితవాద మేధావులు, న్యాయ కోవిదులు, విద్యావేత్తలు బిజెపి వైపు బలంగా నిలబడడం వల్ల దేశంలో కొన్ని వర్గాల నుండి గౌరవప్రదమైన ప్రతిస్పందన దానికి లభిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను అంగీకరిస్తూ వీలయినంత కాషాయీకరణ వ్యాప్తికి మితవాదులు చోటు వెతుకుతుంటారు. సమాజంలో అందరిలో ఒకరిగా ఉండేందుకు ప్రాధాన్యమిస్తూ మితవాదుల్ని సమీకరించే ప్రయత్నం చేయడం వీరి విధి.

నిజానికి దేశంలోగాని, పౌరుల మధ్యగాని భారతీయ జనతా పార్టీకి దక్కుతున్న ఆదరణకు మితవాదులే ప్రధాన కారణం అనవచ్చు. అతివాదమే పై చేయి అయి ఉంటే ఎప్పుడే అణచివేతకు గురయ్యేది. మితవాదుల వ్యవహార శైలి ఆర్‌ఎస్‌ఎస్ దూకుడుకు భిన్నంగా ఉండేది. పార్టీకి, మత సంఘాల మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనబడేది. బిజెపియేతర రాజకీయ పార్టీల నుండి మత ప్రధాన విమర్శలు కూడా అంతగా ఉండేవి కాదు. నేడు ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయిందనడానికి మోడీ నాలుగున్నరేళ్ల పాలనయే సాక్ష్యం.

బిజెపి దేశానికి ఇద్దరు ప్రధానులనిచ్చింది. ఒకరు అటల్ బిహారీ వాజపేయి కాగా మరొకరు నేటి ప్రధాని నరేంద్ర మోడీ. సాధారణంగా ఒక పార్టీ నుండి వచ్చిన నాయకుల్లో, వారి పాలనలో సామ్యతలే ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే వారి పైన పార్టీ అధినాయకత్వం నేతృత్వం ఉంటుంది. పాలన పార్టీ ప్రధానంగా సాగుతుంది. అయితే బిజెపి పాలనలోకి రావడానికి పార్టీ కాకుండా ప్రధానిగా ప్రకటించబడిన వ్యక్తులే కారణం. వాజపేయి విషయంలోగాని, మోడీ విషయంలోనైనా వారికున్న వ్యక్తిగత చరిష్మానే పార్టీని పార్లమెంటులో ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు బాటలు వేసింది.

1980లో ఏర్పడ్డ భారతీయ జనతా పార్టీకి వాజపేయి తొలి అధ్యక్షుడు. ఎలాంటి పదవీలాలస లేని ఆయన ప్రజలిచ్చిన స్థానాన్ని గౌరవంగా స్వీకరిస్తూ పార్లమెంటులో బాధ్యతాయుత పాత్రను తానుగాని, పార్టీగాని పోషించే విధంగా వ్యవహరించేవారు.

1995లో బిజెపి అధ్యక్షుడైన లాల్‌కృష్ణ అద్వానీపై అతివాద ముద్ర ఉన్నందువల్ల, 1996 సాధారణ ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహంగా స్వయంగా అద్వానీయే వాజపేయిని బిజెపి ప్రధాని అభ్యర్థిగా ప్రకటించారు. రెండోసారి 13 నెలలు ప్రధానిగా ఉన్న వాజపేయి లోక్‌సభలో ఒక్క ఓటే తేడాతో సీటును త్యజించారు. 17 ఏప్రిల్ 1999 రోజున జరిగిన అవిశ్వాస తీర్మానం జయలలిత మద్దతు ఉపసంహరించుకున్నందు వల్ల వీగిపోయి ప్రభుత్వం పడిపోయింది. ఒక్క సభ్యుడి మద్దతు కోసం ఎంతకైనా సిద్ధపడే రాజకీయంలో వాజపేయి ఆ దారి తొక్కలేదు. ఆయన్ని కాదని ఆ ప్రయత్నం చేసే సాహసం కూడా పార్టీలో ఎవరికీ లేదు. ఆ త్యాగ ఫలితంగానో, రాజకీయ వ్యూహ ఫలంగానో 1999లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నేతృత్వ ఎన్‌డిఎ 303 సీట్లు గెలిచి అయిదేళ్ల సుస్థిరమైన పాలన అందించింది. అదే బిజెపి పూర్తి కాలం అధికార తొలి సమయం. వాజపేయి ప్రధానిగా కూటమి ఒప్పందాల్ని నిలబెడుతూ పాలన సాగించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో భాజపాలోని అతివాదులు వాజపేయిని తప్పించి అద్వానీని ప్రధానిగా చేసే ప్రయత్నం సాగినట్లు వార్తలొచ్చాయి. అయితే తిరిగి ఎన్నికల్లో నెగ్గేందుకు పూర్వ ప్రణాళికలు రచించే వాజపేయి 2005లో రాజకీయ సన్యాసం స్వీకరించారు.

ఆ రకంగా ముగిసిన వాజపేయి నేతృత్వ బిజెపి పాలన మళ్లీ మోడీ చరిష్మాతో దేశాన్ని ఏలే అవకాశం పొందింది. ఢిల్లీ పార్టీ ఆఫీసులో ఉంటూ కొన్ని రాష్ట్రాలకు పార్టీ బాధ్యుడుగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీని ప్రభుత్వ ఏర్పాటుకు ఎంచుకున్నది అటల్ జీనే. 2001లె గుజరాత్‌లో వచ్చిన భూకంపను ఎదుర్కోవడంలో కేశుభాయి ప్రభుత్వం విఫలమైందని 2002 లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని అటల్ జీ మోడీని ముందకు జరిపారు. అక్టోబర్ 2, 2001లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మోడీ 2002 ఎన్నికల్లో వాజపేయి వ్యూహాన్ని నిజం చేశారు. కేశుబాయిని తొలగించడం ఇష్టంలేని అద్వాని మోడీని ఉపముఖ్యమంత్రిగా నియమించాలని వాజపేయిని కోరగా అయితే సిఎం లేకుంటే లేదని వాజపేయి అనడంతో ఈ మార్పు అనివార్యంగా జరిగిందని ఓ వాదం ఉంది.

అయితే మోడీపై గంపెడాశలతో గుజరాత్‌కు ముఖ్యమంత్రిని చేసిన వాజపేయి ఆశల సౌధం కూలిపోవడానికి ఏడాది కూడా పట్టలేదు. 2002లో జరిగిన గోద్రా సంఘటన వాజపేయిని కలచివేసింది. హింస, హత్యా రాజకీయాలకు దూరంగా ఉండే వాజపేయి మోడీ తీరు నచ్చక ఆయన్ని దిగిపోవాలని శాసించారు. అయితే మోడీ వాజపేయి మాటన పార్టీలో చర్చలో పెట్టి వాదనను, ఏకాభిప్రాయాన్ని తనకు అనుకూలంగా తిప్పుకున్నాడు. ఆ గూడుపుఠానీ స్పష్టంగా కనిపిస్తున్నా వాజపేయి నోరు మెదపలేకపోయారు. అలా 2002 నుండి 2014 దాకా మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండి ఆ తర్వాత దేశ ప్రధాని కాగలిగారు.

బిజెపి అందించిన ఇద్దరు ప్రధానుల్లో ఉన్న విలువల వ్యత్యాసం తరచుగా చర్చల్లోకి వస్తోంది.

అటల్ జీ పార్టీ ఆధీనంలో ఉండి పాలించగా, మోడీ పార్టీని దాటి సొంత ఆలోచనలతో, కొన్ని వర్గాల ప్రయోజనం కోసం పాలిస్తున్నట్లు విశ్లేషకులు అంటున్నారు. వాజపేయి పార్టీలోని ఇతర ముఖ్యనాయకుల, మంత్రుల మాటకు గౌరవం ఇస్తూ సూచనలను స్వీకరిస్తూ ఉండగా మోడీదంతా తన బుర్రలోంచి వచ్చినదే. వాజపేయి మనోభావాలను గౌరవించి ఎవరూ హిందు అతివాదులు ఇతర మతాలపై నోరు పారేసుకునే వారు కాదు. ఇప్పుడు అతివాదులదే చెల్లుబాటు, వారికి ప్రధానికి తెర వెనుక మద్దతు, మౌన అంగీకారం. వాజపేయికి ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లేకాకుండా ఇతర పార్టీల వారితో పార్టీయేతరులతో సత్సంబంధాలు ఉండేవి. మోడీకి వ్యాపార వేత్తలే దగ్గరి మిత్రులు. ముఖేష్ అంబానీ ప్రధాని మోడీని తన భార్యకు పరిచయం చేస్తూ మోడీ భుజంపై చేయి వేశాడట. దాన్ని కెమెరాలో బంధించే లోపల మోడీ గ్రహించి దూరం జరిగాడని చెప్పుకుంటారు. మోడీకి తన చుట్టూ ఉన్న అధికార పరివారంపై నమ్మకం తక్కువ. తమ ఫోన్ల ద్వారా ఎవరితో మాట్లాడితే ఏం అర్థం వస్తుందోననే బయంతో ఆ అధికారులు తమ ఇంటికి మాట్లాడాలన్నా తమ సిబ్బంది ఫోన్లు అడుక్కొని మాట్లాడుతారని గుసగుసలు కూడా ఉన్నాయి. తరచుగా వాళ్ల తమ డ్రైవర్ల ఫోన్లు వాడుతుంటారట.

ఎన్నికల ప్రచారంలో వాజపేయి పార్టీలోని ఇతర నాయకులను కూడా వేదికపై రప్పించి గౌరవించేవారు. ఇప్పుడు మోడీయే సర్వం. మోడీ నోటి వెంట తన కన్న ముందంతా చీకటే అన్న మాటలే వినిపిస్తాయి. ప్రత్యర్థుల కులంపై, విశ్వాసాలపై, వ్యక్తిగత విషయాలపై దాడి చేయడం మోడీకి అలవాటు. వాజపేయి ప్రసంగం యావత్తు ఆసక్తిగా, ప్రశాంతంగా సాగుతుంది. మాటలతో భావోద్వేగాలను రెచ్చగొట్టడం మోడీకి అలవాటు.

తన కన్నా ముందటి ప్రభుత్వాలు ఏమీ చేయలేదనడం నా జాతిని, నా ప్రజలను అవమానించినట్లేనని వాజపేయి పార్లమెంటు ప్రసంగంలో అన్నారు. వాజపేయి తరచుగా నెహ్రూను గుర్తు చేస్తూ, నెహ్రూ తనను ఓ సారి 'ఇవ్వాళ్ల అద్భుతంగా ప్రసంగించారు' అని ప్రశంసించారని కూడా చెప్పుకున్నారు. తనపై వచ్చిన విమర్శలను చిరునవ్వుతో స్వీకరించి చమత్కార బాణాలతో ఎదుర్కొనే వాడు. ఇప్పుడు మోడీని విమర్శిస్తే జాతి వ్యతిరేకి అని ముద్రపడిపోతుంది.

మోడీ ప్రసంగాల్లో అందమైన అబద్ధాలుంటాయని విశ్లేషకులు అనుమానపడుతున్నారు. 2017 ఫిబ్రవరిలో పార్లమెంటులో మోడీ ఆధార్ అనుసంధానం వల్ల రేషన్ సరుకులపై ఏటా రూ. 4 కోట్లు ఆదా అవుతున్నాయన్నారు. సమాచార హక్కు ద్వారా ఆ వివరాలు కోరితే అలాంటిదేమీ లేదని తేలింది. 'చాయ్‌వాలా' అన్న మాట కూడా సత్యానికి కాస్తా దూరంగానే ఉందని ఆరా తీయడం జరిగింది.

ఒకే పార్టీకి చెందిన ఇద్దరు ప్రధానుల మధ్య పాలనలో ఇంత వ్యత్యాసం ఉంది. పార్టీ కన్నా వ్యక్తుల ప్రధానంగా భాజపా సాగుతుంది.ఆ వ్యక్తి, మంచీ చెడులే పార్టీ భవిష్యత్తుని నిర్ణయించడం పార్టీ బలహీనతకు చిహ్నం.

అతడే ఒక సైన్యం



డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు
9849912948

ఇటీవలి తెలంగాణలో జరిగిన శాసన సభ ఎన్నికలు రాజకీయంగా ఎన్నో సంచనాలను నమోదు చేసింది. చాలా మంది ఆలోచనలను, అంచనాలను శాస్త్రీయం అని చెప్పుకుంటున్న సర్వేలను తారుమారు చేసింది. రాజకీయ పార్టీలకు, జాతీయ నేతలు సహితం ఊహించని ఫలితాలను తెచ్చింది. ఒక ఆలోచన ప్రకారం జాతీయ, అంతర్జాతీయ, మీడియా రాజకీయ విశ్లేషకులకు సైతం ఊహించని, అంతుచిక్కని ఫలితాలను ఇచ్చిందని చెప్పాలి. ఈ విజయం వెనుక ఒక సైన్యం నడిచింది. యుద్ధం చేసింది. ఆ సైన్యం తెరాస కార్యకర్తలు. ఆ కార్యకర్తల సైన్యాన్ని నడిపించిన సైన్యాధిపతి కెసిఆర్. అతడే ఒక సైన్యంగా మొత్తం ఎన్నికల క్షేత్రాన్ని దున్నడం, పంట పండించడం గమనించదగింది.

వెయ్యి మైళ్ళ దూరాన్ని చేరుకోవాలనే లక్ష్యాన్ని మొదటి అడుగుతోనే ప్రారంభించాలి. బంగారు తెలంగాణను సాధించే క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం అనేక వ్యయ ప్రయాలున్నప్పటికీ గడచిన నాలుగునరేళ్ళ పాలనలో వడివడిగా అడుగులు వేసింది. ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ వెనుదిరిగి చూడలేదు. పూర్తి అవగాహనతో, స్పష్టతతో, సమన్వయంతో ముందుకు సాగింది. పరిపాలనలో తన మార్గమేమిటో ప్రజల సంక్షేమం పట్ల ఉన్న పట్టింపు ఏమిటో దార్శనికతతో ముఖ్యమంత్రి కెసిఆర్ సమగ్ర దృక్పథం వెలుగులో ప్రభుత్వం పాలనను ప్రజారంజకంగా కొనసాగించింది. ఆ అంకితభావం, కఠోర పరిశ్రమ, ప్రజల అభివృద్ధిపట్ల, రాష్ట్ర పురోగతి పట్ల నిరంతరం కొనసాగించిన దీక్ష వలన కెసిఆర్ ఆశించిన అఖండ విజయాన్ని ప్రజలు తిరిగి ఆయనకు కానుకగా అందచేశారు. విడిపి అసోసియేట్స్ సంస్థ సర్వే చేసి దేశంలోనే నెం.1 ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను ప్రకటించడం అంతకుముందు ఇండియా టుడే, కార్వీ ఇన్‌సైట్స్ సంస్థల సంయుక్త సర్వే ద్వారా అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడుగా ఎంపిక అవడం కల్పితాలు కావని ప్రజలు ఈ ఎన్నికలలో తేల్చేశారు.

నాడు ఉద్యమ నాయకుడిగా, వ్యూహకర్తగా కెసిఆర్ విజయం సాధించాడు. నేడు ముఖ్యమంత్రిగా భారతదేశంలో ఒక నూతన చరిత్రను సృష్టిస్తున్నారు. జాతీయోద్యమ చరిత్రలోకి వెళితే మహాత్మాగాంధీ వ్యూహం ఇలాగే ఉండేదనిపిస్తుంది. గాంధీ జీవిత చరిత్రను వ్యూహాత్మక కార్యక్రమాలను లోతుగా అధ్యయనం చేసి సమకాలీన సమాజానికి, ఉద్యమాలకు అన్వయించిన పద్ధతి కనబడుతుంది. దాంతోపాటు డా॥ రాంమనోహర్ లోహియా చేసిన ఆందోళన, నినాదాలు, కార్యక్రమాలు ప్రజలను సమీకరించిన తీరు కూడా కెసిఆర్ నైపుణ్యంలో కనబడుతుంది. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఎలాగైతే ఆయా సమస్యల గురించి సైద్ధాంతికంగా, లోతుగా చర్చించి, విశ్లేషించి వ్యతిరేకులను కూడా ఒప్పించిన విధంగా కెసిఆర్ ప్రసంగాలు, నినాదాలు ముందుకు తీసుకువచ్చే సమస్యలు, పరిష్కార సూచికలు కనబడుతుంటాయి. సర్దార్ వల్లభాయి పటేల్ వలె దృఢదీక్షతో ముందుకు సాగడం, ఎప్పుడు ఎక్కడ ఆగాలో, ఎప్పుడు ఎక్కడ వెనక్కి తగ్గాలో అనే అంశాలలో వల్లభాయి పటేల్, గాంధీజీ ఇద్దరినీ సమంగా అర్థం చేసుకొనే తీరు కెసిఆర్‌లో కనబడుతుంది. ఇవన్నీ తెలిసిన విషయాలే. ఒక సామాజిక శాస్త్రవేత్తగా, రాజనీతి శాస్త్రవేత్తగా కెసిఆర్ ఎంత లోతైన అధ్యయనం చేస్తాడో చాలామందికి తెలియదు. కేవలం రాజకీయాలను, ప్రసంగాలను చూసి అంచనా వేయడం కొలనులోని తామర కలువ పూలను చూసి దాని లోతు గురించి మాట్లాడినట్లు ఉంటుంది. కెసిఆర్‌ను కొలవడం అంటే నీటిలోతును అడుగున భూమిని కూడా తెలుసుకోగలిగే శక్తి సామర్థ్యాలు అవసరం.

సమగ్ర విషయ పరిజ్ఞానంతో కెసిఆర్ నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించారు. క్షేత్ర స్థాయిలో అధ్యయనం జరిపి వాస్తవాల ఆధారంగా ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలు ద్వారా సామాజిక మార్పు సాధనే లక్ష్యంగా, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేసింది. ప్రజల మధ్య పని చేస్తూ ప్రజల ఆశలు, ఆశయాల దిశగా పద్నాలుగేళ్లు ఉద్యమించిన టి.ఆర్.ఎస్. అనేక కోణాల్లో భవిష్యత్ ప్రణాళికలను రూపుకల్పన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజల అనూహ్య ఆదరణతో అధికారంలోకి వచ్చిన టి.ఆర్.ఎస్. ముఖ్యమంత్రిగా కె.సి.ఆర్. నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వేగంగా పథకాలను అమలు చేయడం మొదలు పెట్టింది. ఆ కృషియే కెసిఆర్‌కు ఇటీవలి ఎన్నికలు శ్రీరామరక్షగా నిలిచాయి. సుదీర్ఘమైన ఆలోచనలు, చర్చలు, ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చడానికి సమగ్రమైన దృక్పథం, దృష్టితో ముందుకు సాగాడు. ఇంత వేగంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల ప్రయోజనాలను ప్రతి అంశాన్ని నిర్దిష్టంగా మలుపు తిప్పడం, అమలు చేయడం అసాధ్యం. అయితే ఉద్యమంకన్నా వేగంగా ప్రభుత్వ పథకాలు, ప్రతిపాదనలు ముందుకు సాగడం గత నాలుగున్నరేళ్ళ పాలనతో దేశాన్ని అబ్బుర పర్చింది. రాజకీయ పక్షాలు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం కూడాఈ పథకాల వేగాన్ని, నూతన ఆలోచనలను పసిగట్టడం గానీ, అందుకోవడం గానీ సాధ్యం కాలేదు.

సామాజిక వర్గాల కులాల, కులవృత్తుల స్థితిగతులను అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం వాటిని ప్రాతిపదికగా తీసుకొని నూతన ప్రణాళికలను ముందుకు తీసుకురావడం జరుగుతున్నది. కెజి టు పిజి ఉచిత విద్యలో భాగంగా వందలాది రెసిడెన్షియల్ పాఠశాలలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి ఉచిత రక్షిత నల్లా నీరు, కోటి ఎకరాలకు సాగునీరు, మిషన్ కాకతీయ పథకంతో చెరువుల పునరుద్ధరణ, ఉచిత ప్రభుత్వ వైద్యం, కుల వృత్తులలో నైపుణ్యం పెంపొదించడానికి కృషి చేసింది. ప్రభుత్వ శాఖలలో భర్తీకి అవకాశాలు, ఖాళీలు అందుబాటులోకి వస్తున్న మేరకు పారదర్శకంగా, అవినీతి రహితంగా టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా నోటిఫికేషన్‌ల జారీ పరంపర కొనసాగుతూనే ఉంది.

ఆసియాలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ అయిన టి.హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా నూతన ఆలోచనలతో వందలాది స్టార్టప్‌లు పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్నాయి. దీంతో ఇంటర్ ప్రెన్యూయర్‌షిప్ ఊహించని విధంగా పెరుగుతున్నది. ప్రపంచంలోనే దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలు హైదరాబాద్‌కు రాకతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలకు కొదవలేకుండా పోయింది. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతన్నే దేశానికి వెన్నెముకగా భావించి రైతుబంధు, రైతు బీమా పథకాలని అమలులోనికి తెచ్చింది. అవినీతికి దూరంగా, పారదర్శకంగా అనుమతులు ఇచ్చే నూతన పారిశ్రామిక విధానం 'సింగిల్ విండో' పద్ధతిని అమలులోకి తెచ్చింది ఈ ప్రభుత్వం. అంతర్జాతీయంగా, జాతీయంగా ఈ విధానం ప్రశంసలు పొందింది.

దశాబ్దాల జల వివాదాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ తెరదించారు. శాసనసభ సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వ విజన్‌ను స్పష్టం చేశారు. కఠోర పరిశ్రమతో రీ డిజైన్‌లకు అంకురార్పణ చేశారు. ప్రథమ ప్రాధాన్యతా రంగంగా భారీ నీటి పారుదల శాఖను ఎంచుకొని 26 వేల కోట్ల బడ్జెట్ కేటాయించారు. కోటి ఎకరాల మాగాణాలకు సాగునీరు అందించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ దిశగా మహారాష్ట్రతో చారిత్రాత్మకమైన ఒప్పందం కుదుర్చుకున్నారు. (1) లెండిప్రాజెక్టు, (2) ప్రాణహిత ప్రాజెక్టు (తుమ్మిడిహట్టి ప్రాజెక్టు), కాళేశ్వరం ప్రాజెక్టు (మేడిగడ్డ బ్యారేజి), (3) పెనుగంగపై రాజుపేట వద్ద బ్యారేజి, (4) పెనుగంగపై చనాభా కొరాట మధ్య బ్యారేజి, (5) పెనుగంగపై పంపరాడ్ వద్ద బ్యారేజి, (6) లోయర్ పెన్ గంగ ప్రాజక్టుల నిర్మాణాల కోసం మన ముఖ్యమంత్రి కెసిఆర్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మహా ఒప్పందంపై సంతకాలు చేయడం ఒక అపూర్వఘట్టం. తెలంగాణను హరిత తెలంగాణగా రూపుదిద్దడానికి నాందీ ప్రస్తావన ఇక్కడి ప్రజలకు అనూహ్యంగా అందివచ్చిన వరం.

సకుటుంబం

రేపటి ఆశల హరివిల్లు 2019

సరిగ్గా 12 మీద రెండు ముళ్ళు ఒకేసారి కలిసే క్షణం కోసం ఊపిరి బిగపెట్టి చూస్తూ ఉంటాం. కొత్త సంవత్సరం వచ్చేసింది. కోటి కోర్కెలను ఆశలనూ మోసుకొని, బిగించిన గుప్పిట్లో ఏముందో ఎవ్వరికీ తెలినివ్వకుండా దాచుకొని ఊరిస్తూ చిరునవ్వు విసిరేసింది. ఎప్పటిలాగే అప్పటి వరకు అతి మామూలుగా నడిచిన కాలం ఒక్క నిమిషం ఏమిస్తోంది? తనతో పాటు పరుగులు పెడుతూ వస్తున్న మనిషికి నిమిషానికో కొత్త సవాల్ విసురుతూ వస్తోందే? మోహ పెట్టే భవిష్యత్తు వైపు అలసట అనుకుని అడుగులు వస్తున్న మార్గాయాసం తీర్చుకోమన్నట్లు. వేసవిలో చలివేంద్రం లాంటి ఒక మలుపు సిద్ధంగా ఉంచిందా! ఆ మలుపు దగ్గర ఏముందీ?



ఈ చిటికెలో పందిరి వంటి నూతన సంవత్సరం మన కోసం ఏం తెస్తుందో అన్న ఆరాటం. అంతే వాస్తవం మనకే తెలుసు. తెల్లారి తెల్లారే అక్కడేమీ అద్భుతాలు జరగవు. నిన్న సాయంత్రపు సమస్యలు మంత్ర దండం తిప్పినట్లు మాయమైపోవు. కానీ ఎప్పటికీ చేతికి చిక్కని ఆ రేపు పైన మనకెంతో ఆశ. ఏమో జీవితం అలా ఒక్క నిమిషంలో నవ్వుల నదిలో పువ్వుల పడవలాగా మారిపోతుందేమో! కలకు దుప్పటి కప్పుకుని కళ్లు మూసి తెరచే వేళకు కోరుకునే కోర్కెలు ఫలిస్తాయేమో! ఏమో గుర్రం ఎగరావచ్చు!



పసితనంలో నక్షత్రాలు నిండిన ఆకాశం కింద అమ్మ ఒళ్ళో వాలి రాజకుమారుడు రెక్కల గుర్రం ఎక్కి మాంత్రికుడిని చంపేసి రాజకుమారిని పెళ్లాడిన కథలు ఎన్నో నమ్మకంగా విన్న వాళ్లమే కదా! నిజమే ఎందుకు జరగకూడదు అనుకున్నవన్నీ జరుగుతాయి. కోరుకున్నవన్నీ దక్కుతాయి. కానీ కథలో విన్న రాక్షసుడి ప్రాణం ఏడు సముద్రాల అవతల మర్రిచెట్టు తొర్రలో చిలుక కడుపులో ఉన్నట్లు .... మనం సాధించవలసిన విజయం వైపు ప్రయాణం కాస్త కష్టమే కానీ అసాధ్యం మటుకు కాదు. ఏం కలెక్టర్ కావాలనుకున్నమనుకో కొన్నేళ్లు మనవి కావనుకొని రాత్రింబవళ్ళు చదివితే, అదేమి అందని పండు కాదే ....

నవరస నటనా సార్వ భౌముడిగా వెలిగిపోవాలనేది మన నిర్ణయమనుకో, మనల్ని మనం సిద్ధం చేసుకోవడం అత్యాశ అవుతోందా! మంచి రచయితగా అద్భుతమైన రచనలు చేయాలని ఉంటే నిరంతరం సాహిత్య పఠనంలో సృజనకు మెరుగులు దిద్దుకోలేమా? మరి వ్యాపార సామ్రాజ్యం కావాలా? స్టార్టప్‌తో మొదలు పెట్టు.





ఒక ప్రారంభం మొదటితోనే ఆరంభం అవుతుంది. ఒక్కో మెట్టు నింపాదిగా ఎక్కుతూ... పక్కచూపులు చూపుతూ తిన్నగా లక్ష్యం వైపు వెళ్లిపోవాలి. ఇంతేనా ఇంకే కష్టాలు ఇబ్బందులు ఉండవా? ఉంటాయి. కొత్తగా పెళ్లయిన చక్కని అమ్మాయికో సందేహం. ఇదేమిటి? ఇతనిలా ? ఈయన లాగా నేను మాత్రం చదువుకోలేదా? మా అమ్మ మటుకు నన్ను గారాబంగా పెంచలేదా? నేనెప్పుడు ఇతని మాటే వింటూ, అదుపాజ్ఞల్లో ఉంటూ ఉండాలా? సమాధానం ఎంతకీ అందదు. అందమైన భవిష్యత్తు కోసం చేయి చేయి పట్టుకొని దాంపత్య బంధంతో ఒక్కటైన వాళ్లకి దాన్ని ఎలా నిలుపుకోవాలో తెలియకపోతుందా! ఒక్కళ్ల మాటే ఇంకొక్కళ్లు వినడం కాదు. ఒకళ్ళ మాట ఇంకొకళ్ళు మన్నించాలి. ఒకళ్ళ మనసు ఇంకొళ్ళకి నడిచే దారిలో మెత్తని పువ్వులు పరచాలి. ఒకళ్ళ గుండె చప్పుడు ఇంకొకళ్ళకి మోహనరంగం కావాలి. అంతేనా అయితే మా ఇంట్లో అత్తగారిదే పెత్తనం, ఆడబిడ్డ అదుపు అంటారా ఆమెలో నీకు అమ్మ ఆడబిడ్డలో తోబుట్టువు జాడ కనబడితే ఈ వాదాలన్నీ అద్దంపైన ఆవగింజల్లా జారిపోవా?

బంధువులతో వైరము,స్నేహితులతో శత్రుత్వము ఎంత కాలము నిలబడతాయి. మనం చిరునవ్వుతో పలకరించాలే కానీ మనం ఒక్క అడుగు ముందుకు వేస్తే కమ్ముకొన్న చీకట్లు చెదిరి పోతాయి. వెలుగు వెన్నెలలు పరుచుకొంటాయి. ప్రతి రోజూ ఎన్నో విషయాలు వైరల్ అయిపోతూ ఉంటాయి. మనం అసాధ్యమనుకొన్నవి దూది పింజల్లా ఎగిరిపోతూ కనబడి.. అరే ఇవింత తేలికా అనుకుంటాం.

పాడటం ఎన్నాళ్ల నుంచి ప్రాక్టీస్ చేసిందో బతుకు పోరాటం ఎంత కాలంగా చేస్తూ వస్తోందో పక్కింటి వాకిట్లో కూర్చుని బేబీ పాడిన పాట సరాసరి రెహమాన్ చెవుల దాకా వినబడింది. రెండే రెండు నెలలలో ఆమె ప్రపంచం కళ్ళలో మెరుపులు కనిపించింది. 102 ఏళ్ళు వచ్చేదాకా ఊరు పేరు లేకుండా జీవించిన మస్తానమ్మ మనవడి ప్రోత్సాహంతో తన వీడియోల ద్వారా లక్షలమందికి దగ్గరైంది. ఆమె చేతి వంట ఎలా ఉందో చూడమని వీడియో పెడితే లక్షల మంది తొంగి చూసి ఆమె పేరు విశ్వవ్యాప్తం చేశారు.

చుక్క నీళ్లు పడవన్న చోట ఒకామె బావి తవ్వింది. ఒకే ఒక్క మనిషి పెద్ద అడవిని సృష్టించాడు. రోజు కూలి సుభాషిణి ఆస్పత్రి కట్టించి పద్మశ్రీ అందుకుంది. లలితాంబిక మానవ సహిత అంతర్గత ప్రాజెక్టు బృందానికి నాయకురాలిగా ఎంపికైంది. మీటూ పేరుతో తనుశ్రీ మహిళలపై వేధింపులు ప్రశ్నిస్తూ ప్రకంపనలు సృష్టించింది. ఇవన్నీ మన చుట్టూ జరిగినవే మనలాంటి మనుషులే ఇన్ని చిత్రాలు సృష్టించింది. అసాధ్యాలు అనుకున్నవన్నీ అవలీలగా సాధించేశారు మరి. ఇంతకంటే స్ఫూర్తి ప్రోత్సాహం మనకు ఇంకే కావాలి. 2018కి వీడ్కోలు చెప్పేసి 2019కి ఆహ్వానిస్తూ చేయవలసింది ఒక్కటే. నా కర్తవ్యం ఏమిటీ? నా టార్గెట్ ఏమిటీ? నేనేం సాధించాలి. నాకేం కావాలి. దాని కోసం ఎంత కష్టపడాలి. ఇది ఆలోచిస్తే చాలు.

విజయానికి దగ్గర దార్లు ఏమి ఉండవు. మనకి మనం నిర్దేశించుకొని గమ్యం వైపు విసుగు లేని ప్రయాణం మొదలు పెట్టడమే. అవాంతరాలు రావచ్చు. అలసట కమ్ముకోవచ్చు. అయినా నిర్ణయాన్ని సడలించకుండా నడిచి తీరాలి. చుట్టూ కనిపించే ప్రకృతి మనకో పెద్ద గురువు. ఉత్పాతాలు వస్తాయి. విడవకుండా వర్షాలు కురుస్తాయి. మహా వృక్షాలు కూలి పడతాయి. అల్లుకొని ఉండే తీగలు తెగి నేలరాలతాయి. విధ్వంసం జరుగుతుంది. ఎంతసేపు? మబ్బులు తొలగి, వెచ్చని సూర్యకిరణం నేలను తాకగానే ఆకులేకుండా రాలిపోయిన చెట్లు చిగురిస్తాయి. సమస్త ప్రకృతి తనను తాను కొత్తగా నిర్మించుకొంటుంది. దేన్నీ ఆశించకుండా మనకెన్నో ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఇంతకంటే మనకేం చెప్పాలి. ఇంకేం నేర్పాలి.

ఆకులు రాలిన పువ్వు కమ్మని సువాసన కనబడకుండా వెదజల్లినట్లు గొంతుని ఇంకాస్త మెత్తగా సవరించి, ప్రేమను రంగరించి చుట్టూ ఉన్న అందరికీ ఈ కొత్త సంవత్సరం ఎన్నో శుభాలు, సంతోషాలు, అందరూ శాంతిగా జీవించాలని కోరుకుంటే సరిపోదు. ఈ ప్రపంచం మొత్తం మనకి అందించిన దీవెన ఇదే కదా! 2019 వస్తూ ఆ మలుపు దగ్గర ఆగి మనల్ని వినమన్న ప్రణవనాదం శాంతి మంత్రం ఇదే!

సర్వే జనా సుఖీనోభవంతు

-సి.సుజాత



సానుకూల దృక్పథంతో సమస్యలు దూరం

కొందరుపిల్లలు ఊరికే భయపడుతూ ఉంటారు. ముఖ్యంగా రాత్రివేళల్లో టాయిలెట్‌కి వెళ్లాలన్నా కూడా వీరి వెంట ఎవరో ఒకరు ఉండాల్సిందే. ఇలా అడుగడుగునా భయపడుతుంటే తల్లిదండ్రులకు అదొక పెద్ద సమస్యగా మరుతోంది. వారి భయాన్ని తొలగించాలంటే ఏం చేయాలో చెబుతున్నారు పిల్లల నిపుణులు. సాధారణంగా కొంతమంది చిన్నారులు నలుగురిలో కలవాలన్నా, మాట్లాడాలన్నా కంగారుపడుతుంటారు. చిన్నతనం నుంచి చిన్నారుల్ని గమనించుకుంటూ ఉండాలి. వారి భయాలను దూరం చేస్తుండాలి. వారి భయాల గురించి తరచూ విమర్శించడం, విసుక్కోవడం చేయకూడదు. సాధ్యమైనంత ప్రేమగా వారి భయాన్ని పోగొట్టేందుకు ప్రయత్నించాలి. తల్లిదండ్రులు పిల్లల భయాల్ని తేలిగ్గా తీసుకుంటారు. బయటకు చెప్పకుండా లోలోపల ఒత్తిడికి లోనవుతారు. ఇలా ఎక్కువ కాలం కొనసాగితే భయం కాస్తా ఫోబియాగా మారే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

వారి భయాన్ని పోగొట్టాలంటే...పిల్లలు భయపడేదాని గురించి వారికి సానుకూలంగా చెప్పాలి. భయాల గురించి తెలిశాక తేలిగ్గా తీసుకోకుండా దూరం చేసే ప్రయత్నం చేయాలి. చీకటికి భయపడుతుంటే రాత్రి సమయంలో ఆరుబయటకు తీసుకొచ్చి నక్షత్రాలు చూపించాలి. చిన్నతనంలో రాత్రిపూట చందమామని చూస్తూ ఎలా అన్నం తినేవారో వివరించాలి. మొదట గదిలో కాస్త వెలుతురును తగ్గించి వారితో కలిసి మీరుండాలి. అలా తరచూ చేస్తుంటే పిల్లల మానసిక స్థితి చీకటికి అలవాటు పడుతుంది. అలా ప్రతి విషయం గురించి క్రమేపీ చెబుతూ వారిని మానసికంగా సన్నద్ధుల్ని చేస్తుంటే అలవాటు పడతారు. భయాన్ని దూరం చేసుకుంటారు. తల్లిదండ్రులు పిల్లలకు స్నేహితుల్లా ఉండాలి. అప్పుడే వారు తమ మనసులో ఉండే భయాలూ, సమస్యల్ని మీతో పంచుకుంటారు. ఇది సాధ్యం కావాలంటే వీలైనంత ఎక్కువ సమయం వారితో గడపాల్సి ఉంటుంది. వారి భయాలను చెప్పినప్పుడు హేళన, లేదా నిర్లక్ష్యం చేయకూడదు. అలాచేస్తే వారి మనసులో భయం అలా ఉండిపోయి, వయసుతోపాటూ పెరుగుతుంది అందుకే ఏ సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే ప్రయత్నం చేయాలి. సానుకూల దృక్పథం నేర్పించాలి. 'నేనున్నాను ' అనే ధైర్యం వారిలో కల్పించాలి. పరిస్థితిని బట్టి కౌన్సెలింగ్, సైకోథెరఫీ కూడా ఉపయోగపడుతుంది.


కొత్తగా కనిపించాలంటే...

ఈ నెలంతా కొత్త సంవత్సరం జోష్ ఉంటూనే ఉంటుంది. పార్టీలు, ఫంక్షన్లు జరుగుతూనే ఉంటాయి. నలుగురిలో ప్రత్యేకంగా కనిపించాలనుకుంటాం. అలాంటప్పుడు వేసుకునే దుస్తుల్లో కొద్దిపాటి మార్పులు చేసుకుంటే సరిపోతుందంటున్నారు ఫ్యాషన్ డిజైనర్లు. కొత్తగా కనిపించాలనుకున్నప్పుడు చిన్న ప్రయోగాలు చేయాలి. అదేలాగంటే.. జీన్స్‌ను ఒకే తరహాలో ధరించడం వల్ల బోర్ కొడుతుంది. అలాంటప్పుడు వెయిస్టెడ్ స్కిన్నీ, స్ట్రెయిట్ కట్ తరహా జీన్స్‌కి బదులుగా ఈసారి హైవెయిస్టెడ్ తరహాది ఎంచుకోండి. కొత్త తరహాలో కనిపిస్తారు. అదేవిధంగా ఎత్తు మడమల చెప్పులే కాదు. అప్పుడప్పుడూ శాండిల్స్‌లోని ఫ్లిప్‌ఫ్లాప్ తరహాలో ఉండే ఎన్నో డిజైన్లను ప్రయత్రించొచ్చు. పార్టీలకు క్రాప్‌టాప్‌లు, పలాజోలు, మేక్సీలు లాంటివి ధరించి చూడండి. సందర్భాన్ని బట్టి ఇవి మరెంతో అందాన్నిస్తాయి. నగల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. టెర్రకోటలాంటి నగలు బాగుంటాయి.




మన రంగవల్లులు

13 చుక్కలు-
13వరుసలు-
సరిచుక్క





బోయిన్‌పల్లి రేణుక, చారకొండ





ఆకుతోట లక్ష్మీ చందన, హసన్‌పర్తి



డా. శ్రీకాంత్ మోర్లావర్ (CMD)
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

కాన్స్‌టిట్యూషనల్ హోమియోపతితో,
పొలుసుల చర్మం (సోరియాసిస్) సమస్యకు పూర్తి పరిష్కారం

మీకు చర్మం ఎర్రబడటం, తరచు దురదకు గురికావడం, అరిచేతులు, అరిపాదాల చర్మం పొలుసులుగా ఊడిపోవడం, పగలడం, తీవ్రమైన నొప్పి కలగడం, గోళ్ళు పెళుసుబారి దృఢత్వాన్ని కోల్పోయి త్వరగా విరిగిపోవడం లాంటి లక్షణాలు కనిపించినట్లయితే ...మీకు సోరియాసిస్ అనే చర్మ వ్యాధి ఉండే అవకాశం ఉంది

అంతేకాకుండా మీరు ఏ డాక్టర్ గారినైనా సంప్రదించి ఉండి, ఆయన సలహా మేరకు ఎన్ని మందులు వాడుతున్నప్పటికీ, ఎలాంటి ఫలితం కనిపించడం లేదా..? అప్పుడు మీరు నిరాశ చెందాల్సిన అవసరం లేదు, మీ సమస్య హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స ద్వారా సంపూర్ణంగా నయం అయ్యే అవకాశం ఉంది.


సోరియాసిస్ అంటే దీర్ఘకాలం కొనసాగే చర్మవ్యాధి. దీర్ఘకాలికమైన రోగనిరోధక శక్తిలో మార్పుల వలన ఇది సంభవిస్తుంది. ఈ వ్యాధి సోకిన వారిలో చర్మంపైన దురదతో కూడిన వెండిరంగు పొలుసులు కనిపిస్తాయి. ఈ పొలుసులు ఎరుపుదనాన్ని, వాపుని కలిగి ఉండవచ్చు. చర్మం మాత్రమే కాకుండా గోళ్ళు, తల, మోచేతులు, అరిచేతులు, పాదాలు వంటి ఇతర శరీర భాగాలు కూడా ఈ వ్యాధి ప్రభావానికి లోనుకావచ్చు. చర్మంపై పొలుసులుగా వచ్చినప్పుడు తొలగిస్తే అడుగున రక్తపు చారికలు కనిపిస్తాయి. నిజానికి సోరియాసిస్ ప్రధాన లక్షణం దురద కాదు, అయితే వాతావరణం చల్లగా ఉండి, తేమ తగ్గిపోయినప్పుడు గాని, ఇన్ఫెక్షన్ల వంటివి తోడైనప్పుడుకాని దురద ఎక్కువ అవుతుంది. బాధితుల్లో 10-30 శాతం మందికి అనుబంధ లక్షణంగా తీవ్రమైన కీళ్ళనొప్పులు కూడా సంభవిస్తాయి. సోరియాసిస్ సాధారణంగా కుడి, ఎడమల సమానతను ప్రదర్శిస్తుంది. సోరియాసిస్ ఎక్కువకాలం బాధిస్తుంటే అది సోరియాటిక్ ఆర్థరైటిస్‌గా మారుతుంది. సోరియాసిస్ శరీరాన్ని వాపునకు గురిచేస్తుంది. సోరియాసిస్ వల్ల కలిగే వాపు డయాబెటిస్‌కు సంబంధించిన ఇన్సులిన్ స్థాయిని పెంచుతుంది. అదనంగా సోరియాసిస్ ఇన్సులిన్ నిరోధక, ఊబకాయం, అధిక రక్తపోటు మరియు అధిక కొలెస్ట్రాల్‌తో ముడిపడి ఉంది.

కారణాలు:- ఈ వ్యాధికి గల ఖచ్చితమైన కారణాలు తెలియరాలేదు, కాని జన్యుపరమైన అంశాలు మరియు పర్యావరణ కారణాల సమ్మేళనముగా ఈ వ్యాధి ఏర్పడవచ్చునని అనుభవపూర్వకంగా తెలుస్తుంది. అధిక మానసిక ఒత్తిడి, వంశపారంపర్యత, రోగనిరోధక వ్యవస్థలోని అసమతుల్యత వలన కూడా ఈ వ్యాధి కలుగవచ్చు.

వ్యాధి పెరుగుదలకు గల కారణాలు:-
చల్లటి వాతావరణం తీవ్రమైన మానసిక ఒత్తిడి. ఎక్కువగా నొప్పిమాత్రలు (NSAID) లాంటివి వాడటం, అధిక రక్తపోటు తగ్గటానికి వేసుకునే బీటా బ్లాకర్లు, మలేరియా నివారణకు ఇచ్చే మందులు వాడటం అతిగా మద్యం తాగే అలవాటు. పొగత్రాగటం.

సోరియాసిస్ రకాలు:-
సోరియాసిస్ వల్గారిస్ :- ఇది సాధరణంగా ఎక్కువ మందిలో కనిపిస్తుంది. దీనిలో చర్మంపై ఎర్రని మచ్చలుగా మొదలై పెద్ద పొలుసులుగా మారడం జరుగుతుంది.
గట్టేట్ సోరియాసిస్ :- దీనిలో చర్మంపై చిన్న పొక్కులు ఎర్రని మచ్చలు ఏర్పడుతాయి.
ఇన్వర్స్ సోరియాసిస్ :- ఇది చర్మపు మడతలలో ఏర్పడుతుంది.
పస్టులార్ సోరియాసిస్ :- దీనిలో సాధరణంగా చర్మంపై చీముతో నిండిన పొక్కులు కనిపిస్తాయి
ఎర్రితో డర్మిక్ సోరియాసిస్ :- ఇది కాస్త ప్రమాదకరమైనది. ఇది చర్మంలో చాలా భాగం చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. దీనిలో పొలుసులు పెద్దగా ఊడిపోతాయి. ఇది గుండె సంబంధిత వ్యాధులకుకూడా దారితీస్తుంది.
ప్రపంచ వ్యాప్తంగా 125 మిలియన్ల మంది సోరియాసిస్‌తో బాధపడుతున్నారని అంచనా, అంటే ప్రపంచ జనాభాలో మూడు శాతం మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యముగా 25-45 సంవత్సరాల వయసు వారిలో వచ్చే ఈ వ్యాధి మహిళలలో ఎక్కువగా కనిపిస్తుంది. మానసిక, శారీరక ఒత్తిడి వలన ఈ వ్యాధి శాతం పెరుగుతుంది.

హోమియోకేర్ చికిత్స :- హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో అందించబడే జెనెటిక్ కాన్స్‌టిట్యూషనల్ సిమిలిమం విధానం ద్వారా ఎలాంటి చర్మ సమస్యలనైనా సమర్థవంతముగా నయం చేసే అవకాశం ఉంది. రోగి యొక్క మానసిక మరియు శరీరతత్వాన్ని పరిగణంలోకి తీసుకొని చికిత్స అందించడం ద్వారా వికటించిన రోగనిరోధక శక్తిని సరిచేయడం ద్వారా ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా సోరియాసిస్ వ్యాధి సంపూర్ణంగా నయం చేసే అవకాశం ఉంది.



హోమియోకేర్® ఇంటర్‌నేషనల్
వరల్డ్-క్లాస్ హోమియోపతి
ఉచిత కన్సల్టేషన్ 955 000 1199
Toll Free 1800 108 1212
homeocare.in

విజయవాడ నుంచే ప్రచారం ప్రారంభం

ఏపికి బంగారు భవిష్యత్ కల్పిస్తా



మన తెలంగాణ/హైదరాబాద్ : రానున్న ఎన్నికల ప్రచారానికి విజయవాడ నుంచే శ్రీకారం చుడతానని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా అభిమానులను, కార్యకర్తలను ఉద్దేశించి పవన్ మంగళవారం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు బంగారు భవిష్యత్ కల్పించాలన్న ఉద్దేశంతోనే తాను ఎన్నికల బరిలోకి దిగానని, రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ కీలకపాత్ర పోషిస్తుందని, కార్యకర్తలంతా కష్టపడి పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గతేడాది అనుభవాలను ప్రేరణగా తీసుకొని నూతన నిర్ణయాలతో అడుగు వేయాలని, కొత్త సంవత్సరంలో సామాన్యుడు రాజై వెలగాలని, మానవీయ పాలనకు, నవ చరిత్రకు శ్రీకారం కావాలని పవన్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పవన్ ఈ సందేశం ఇచ్చినట్టు అభిమానులు పేర్కొంటున్నారు. పవన్ ప్రస్తావించిన విషయాలను ట్వీట్ల ద్వారా అభిమానులతో పాటు జనసేన పార్టీ షేర్ చేసింది. అర్థాంతరంగా వెళ్లిపోయిన పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో గందరగోళం చోటుచేసుకుంది. పలువురు అభిమానులు, కార్యకర్తలు అత్యుత్సాహంతో పవన్‌తో ఫొటో దిగడానికి వేదికపైకి రావడంతో బౌన్సర్లు వారిని నెట్టివేశారు. దీంతో పలువురు జనసేన కార్యకర్తలు, ఫొటోగ్రాఫర్లు కిందపడిపోయారు. దీంతో పవన్‌కళ్యాణ్ అర్థాంతరంగా సమావేశం వెళ్లిపోయారు.

వణుకు మరి 3రోజులు

మొదటిపేజీ తరువాయి..

ఉష్ణోగ్రతలు పడిపోయాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ రూరల్, అర్బన్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, జగిత్యాల, సిద్దిపేట, సంగారెడ్డి తదితర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తొమ్మిది నుంచి 14 డిగ్రీల మధ్యలో ఉంటుందని పేర్కొనింది. మరో మూడు రోజుల పాటు ఇదే వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని పేర్కొనింది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా సగటున రాత్రి ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల చొప్పున, మెదక్‌లో ఆరు డిగ్రీలు, హన్మకొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో తొమ్మిది డిగ్రీల చొప్పున నమోదైనట్లు తెలిపారు. ఈ అన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే మూడు డిగ్రీల మేర పగటి ఉష్ణోగ్రత తగ్గిందని, నల్లగొండలో ఎక్కువగా తగ్గిందని హైదరాబాద్‌లోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. మెదక్ జిల్లాలో ఏకంగా సాధారణంకంటే రాత్రి ఉష్ణోగ్రతలు ఎనిమిది డిగ్రీలు, హన్మకొండలో ఏడు డిగ్రీలు, హైదరాబాద్‌లో ఆరు డిగ్రీలు, రామగుండంలో ఐదు డిగ్రీలు, హకీంపేటలో నాలుగు డిగ్రీలు, భద్రాచలం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మూడు డిగ్రీల చొప్పున రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గినట్లు పేర్కొనింది.

24X7కి ఏడాది

మొదటిపేజీ తరువాయి..

అమలుచేస్తున్నారు. ఇక వ్యవసాయ రంగానికి 24 గంటలూ ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారు. ఈ రెండింటిని పూర్తిస్థాయిలో సఫలం చేయడానికి ముందు మూడు నెలల పాటు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో దాదాపు మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా అధికారులు నడిపి చూశారు. ఆ ఫలితాలను విశ్లేషించిన తర్వాత గతేడాది జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలుచేస్తున్నారు. ఏడాది కాలం అనుభవాలు రైతన్నల్లో భరోసా నింపాయి. తెలంగాణ ఖ్యాతిని మొత్తం దేశానికి చాటి చెప్పినట్లయింది. కరెంటు కోతలతో మొదలైన తెలంగాణ ఆవిర్భావం అనేక సవాళ్ళ నడుమనే ప్రయాణం సాగించింది. ఆంధ్రప్రదేశ్ సృష్టించిన ఆటంకాలు, అర్థాంతరంగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేసి ఇబ్బంది పెట్టడం, విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావాల్సిన విద్యుత్‌ను ఇవ్వకుండా మొండికేయడం లాంటి అనేక అవరోధాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకత్వంలో విద్యుత్ అధికారుల కృషి ఇప్పుడు దేశానికే మన రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు దోహదపడింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొంతకాలం విద్యుత్ కోతలు కొనసాగినా ఆ తర్వాత చక్కబడింది. వ్యవసాయానికి ఏడు గంటల పాటు కరెంటు సరఫరా చేస్తామని సమైక్య ప్రభుత్వాలు చెప్పినా పట్టుమని నాలుగు గంటలు కూడా ఇవ్వలేకపోయాయి. నిద్రలేని రాత్రులతో సతమతమైన రైతులు ఆటో స్టార్టర్లను సమకూర్చుకోవడంతో పాటు పొలాల దగ్గరే పడుకుంటూ పాముకాట్లు, తేలు కాట్లతో ఇబ్బంది పడ్డారు. అలాంటి రైతులకు ఇప్పుడు తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత 24 గంటల విద్యుత్‌ను అందుకోగలుగుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి నియామకమే టిఎస్ జెన్‌కో సిఎండిగా ఇదే సంస్థలో పదవీ విరమణ చేసిన దేవులపల్లి ప్రభాకరరావును నియమించడం. సాధారణంగా జెన్‌కోకు ఎండిగా ఒక అధికారి ఉంటే, చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉంటారు. ఈ సంప్రదాయాన్ని ముఖ్యమంత్రి మార్చేసి, జెన్‌కోతో పాటు డిస్కంలకు కూడా వృత్తి నిపుణులు, టెక్నోక్రాట్లను నియమించి సంస్థల బాధ్యతలను వారికే అప్పగించారు. ట్రాన్స్‌కో సిఎండిగా కూడా జెన్‌కో సిఎండి ప్రభాకరరావుకే అదనపు బాధ్యతలు అప్పగించి, పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. కరెంటు కోతలు లేకుండా, అన్ని వర్గాలకూ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసే బాధ్యతను ప్రభాకరరావుకు అప్పగించారు. కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ కోసం యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని చర్యలు తీసుకొని, వ్యవస్థను బలోపేతం చేసారు. ఆ పకడ్బందీ ప్రణాళికతో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాను తొలుత ఉన్న ఏడు గంటల నుంచి తొమ్మిది గంటలకు పెంచారు. ఆ తర్వాత నిరంతరాయంగా పగటిపూట పన్నెండు గంటల పాటు సరఫరా చేశారు. గతేడాది జనవరి 1 నుంచి 24 గంటల సౌకర్యాన్ని కల్పించారు. దీనికి తోడు వ్యవసాయ భూమిలో కరెంటు కనెక్షన్లకు, ఎకరాలకు, ఉచిత విద్యుత్‌కు ఉన్న పరిమితిని ఎత్తేశారు. 23.5 లక్షల వ్యవసాయ కనెక్షన్లు నిరంతరాయంగా పనిచేస్తున్నారు. ఫలితంగా దాదాపుగా రాష్ట్రంలో కోటి మంది రైతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి కలిగింది.

టెక్నోక్రాట్లే బలంగా...

ప్రతి దానికి ఆదాయ, వ్యయాలు లెక్కలు వేసే సంప్రదాయ అధికారులకు బదులుగా విద్యుత్ సంస్థలను టెక్నోక్రాట్లకు ముఖ్యమంత్రి అప్పగించారు. ఆయా సంస్థల్లోనే పుట్టిపెరిగి, లోతుపాతులు, అవసరాలు తెలిసిన అనుభవజ్ఞులైన వారికే పగ్గాలు ఇవ్వడంతో, ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ సంస్థలను ముందుకు తీసుకెళ్లారు. ట్రాన్స్‌కో, జెన్‌కో చైర్మన్‌గా దేవులపల్లి ప్రభాకరరావు, టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండిగా గౌరవరం రఘుమారెడ్డి తొలినాళ్ల నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టిఎస్ ఎన్‌పిడిసిఎల్ సిఎండిగా తొలుత వెంకట నారాయణ, గత రెండేళ్ల నుంచి ఎ. గోపాలరావులు విధులు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రితో ప్రభాకరరావుకు ఉన్న అనుబంధం, చొరవ కారణంగా కూడా చాలా సమస్యలకు సులువైన పరిష్కారం లభించిందన్నది ఇంజనీర్లు, కార్మికుల అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి, స్వయం సమృద్ధి సాధనలో ఉద్యమ పథంలో ప్రభుత్వం ముందుకుపోతుండడంలో ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో టెక్నోక్రాట్లే నేతృత్వమే కారణమని ఇంజనీర్లు వ్యాఖ్యానిస్తున్నారు.

విద్యుత్ సంస్థల సామర్థ్యం	(తెలంగాణకు ముందు, తర్వాత)
రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం	7778 మెగావాట్లు 16307 మెగావాట్లు
జెన్‌కో ఉత్పత్తి సామర్థ్యం	4365 మెగావాట్లు 6125 మెగావాట్లు
ట్రాన్స్‌మిషన్ సామర్థ్యం	14100 ఎంవిఎ 27300 ఎంవిఎ
ట్రాన్స్‌మిషన్ లభ్యత	99.867 శాతం 99.984 శాతం
విద్యుత్ వినియోగదారులు	1.11 కోట్లు 1.44 కోట్లు
జెన్‌కో ప్రాజెక్టులు (నిర్మాణంలో ఉన్నవి) సామర్థ్యం రూ.38,500 కోట్ల అంచనా	5,080మెగావాట్ల
ఇతర ప్రాజెక్టులు (నిర్మాణంలో ఉన్నవి) సామర్థ్యం రూ.45,570 కోట్ల అంచనా	6,796మెగావాట్ల
ట్రాన్స్‌మిషన్ సిస్టం (నిర్మాణంలో ఉన్నవి) సామర్థ్యం రూ.12,990 కోట్ల అంచనా	24,500ఎంవిఎ

నూనెలో కొవ్వుకు పన్నుల వాత

జంక్ ఫుడ్‌లకు కేంద్రం ట్యాక్స్ ఝలక్



మన తెలంగాణ/ హైదరాబాద్ : ప్రజారోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్న 'జంక్ ఫుడ్', దానికి వాడుతున్న నూనె తదితర పదార్థాలపై పన్ను విధించి ప్రజలను నిరుత్సాహపర్చేలా కేంద్ర ప్రభుత్వం పన్నును విధించే ఆలోచన చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక ఉన్నత స్థాయి కమిటీని వేసి రాష్ట్రాలకు కొన్ని సూచనలు చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఏర్పాటైన 11 మంది ఉన్నతస్థాయి అధికారుల బృందం చేసిన సిఫార్సులను అమలు చేసే దిశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా ప్రజారోగ్యం కోసం 'కొవ్వు పన్ను' విధించాలని యోచిస్తోంది. రాష్ట్రాలూ ఈ మేరకు కొవ్వు పన్ను విధించడంపై ఆలోచనలు చేయాలని కేంద్ర ఆరోగ్య సంక్షేమశాఖ సూచించింది. దేశంలో మొదటిసారిగా కొవ్వు పన్ను విధించిన రాష్ట్రం కేరళ. ఆ రాష్ట్రం తన బడ్జెట్‌లో కొవ్వు పన్ను 14.5 శాతం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. బ్రాండెడ్ రెస్టారెంట్లు, పెద్దపెద్ద హోటళ్లలో బర్గర్లు, పిజ్జాలు తదితర జంక్ ఫుడ్‌లపై కొవ్వు పన్ను విధిస్తుంది. దీనివల్ల కొవ్వు సంబంధిత పదార్థాలు, చక్కెరతో తయారయ్యే స్వీట్లపైనా పన్ను పడనుంది. కొవ్వు పన్ను వేయడం వల్ల అనారోగ్యకరమైన పదార్థాలను వినియోగదారులు తగ్గిస్తారన్నది సర్కారు ఆలోచన. కొవ్వు పన్నును నిర్ధారించి దాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని, దానివల్ల ప్రజలకు అనారోగ్యకరమైన ఆహారంతో కలిగే నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పడంతోపాటు, పన్ను వల్ల జేబుకు పడే చిల్లును కూడా వివరించాలనేది తమ ఉద్దేశంగా కేంద్రం చెబుతోంది. అయితే కొవ్వు పన్ను వల్ల లక్ష్యం నెరవేరుతుందా? ప్రజలు అనారోగ్యకరమైన జంక్ ఫుడ్ జోలికి పోకుండా ఉంటారా అన్నది అనుమానమేనని నిపుణులు అంటున్నారు. కొవ్వు పన్నువిధించటం వల్ల ఆ ప్రభావం వినియోగుదారులపై ఉంటుందా అన్నది అందరినీ తొలుస్తున్న ప్రశ్న. ధనిక వర్గాలకు చెందిన పిల్లలు, వారి తల్లిదండ్రులు మెక్‌డోనాల్డ్, కేఎఫ్‌సీ వంటి వాటికి వెళ్లకుండా, పంపించకుండా ఉంటారా అన్నది అనుమానమే. కేవలం పన్నుతో తమ అలవాటును మానుకునే పరిస్థితి ఉండదంటున్నారు. అయితే ఇది దిగువ మధ్యతరగతి ప్రజలపై మాత్రం కొంతమేరకు ప్రభావం చూపుతుందంటున్నారు. అలాగే స్వీట్లు అనేవి ధనిక, అత్యధిక ఆదాయ వర్గాల్లో తమ హోదాను చూపించుకునే ఒకరకమైన అంశం. అయితే ఇందులో సర్కారు ఉద్దేశం ఆదాయాన్ని సమకూర్చుకోవడమన్న ఆలోచన కూడా అంతర్లీనంగా ఉందన్న విమర్శలున్నాయి. ఎందుకంటే కొవ్వు పన్ను ద్వారా కేరళ అదనంగా రూ. 10 కోట్ల వరకు ఆదాయాన్ని సమకూర్చుకోగలుగుతుందని ఆ రాష్ట్ర ఆర్థికవర్గాలు అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాలూ కొవ్వు పన్ను విధింపుపై తర్జనభర్జన పడుతున్నాయి. స్థూలకాయం, డయాబెటిక్, గుండె వ్యాధుల తగ్గింపే ప్రధాన లక్ష్యం... ప్రపంచంలో ప్రతీ వంద మంది స్థూలకాయుల్లో 19 మంది పెద్దవాళ్లు డయాబెటిక్‌కు గురవుతుంటే, ఆ సంఖ్య భారత్‌లో వందకు 38 మంది ఉండటం గమనారం. ఎక్కువ మందిలో స్థూలకాయంతోనే షుగుర్ వ్యాధి దరి చేరుతుంది. 1990లో మన దేశంలో 9 శాతం మంది స్థూలకాయులుంటే, 2016 నాటికి 20.4 శాతానికి చేరుకుంది.

ఆ ప్రకారం 1990లో దేశంలో 2.60 కోట్ల మంది డయాబెటిక్ రోగులుంటే, ఆ సంఖ్య 2016 నాటికి 7 కోట్లకు చేరుకుంది. అదే తెలంగాణలో 1990లో స్థూలకాయులు 15 శాతం ఉంటే, 25 ఏళ్లలో అంటే 2016 నాటికి 30 శాతానికి చేరుకోవడం విస్మయం కలిగిస్తుంది. అంటే తెలంగాణ జనాభాలో ప్రతీ వంద మందిలో 30 మంది, ప్రతీ పది మందిలో ముగ్గురు స్థూలకాయులన్నమాట. ఈ స్థూలకాయమే కొంప ముంచుతుంది. 25 ఏళ్లలో స్థూలకాయులు రెట్టింపు కాగా, అదే స్థాయిలో షుగర్ వ్యాధి బారిన పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలో 2040 నాటికి 12.3 కోట్ల మంది డయాబెటిక్ రోగులవుతారని వెల్లడించింది. దేశంలో డయాబెటిక్, గుండె, క్యాన్సర్ల తదితర వ్యాధుల కారణంగానే 50 శాతం వరకు మరణాలు సంభవిస్తున్నాయి. అది 2030 నాటికి 75 శాతానికి చేరుకునే ప్రమాదం ఉందని కేంద్రం హెచ్చరించింది. అందుకే కొవ్వును తగ్గించాల్సిన అవసరాన్ని అనేక దేశాలు గుర్తించాయి. ఇప్పటికే బ్రిటన్, జర్మనీ, బెల్జియం, ఐర్లాండ్, ఇటలీ, అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కొవ్వు పన్ను విధించాయి. కొవ్వు పన్ను ప్రధాన లక్ష్యం స్థూలకాయం, తద్వారా సంభవించే డయాబెటిక్, గుండెవ్యాధులను తగ్గించడమేనని కేంద్రం ప్రకటించింది. 'జంక్ ఫుడ్' అలవాటు ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. పట్టణాల్లో వేగవంతమైన జీవన విధానాల కారణంగా కొనితెచ్చుకుంటున్న ఈ అలవాటు క్రమంగా గ్రామీణ ప్రాంతాలకూ వ్యాపిస్తోంది. జంక్ ఫుడ్ విచ్చలవిడి వాడకం ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తోంది. ఈ మేరకు రాష్ట్రాలకూ ప్రతిపాదన చేసింది.







అవతరించిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి..

కౌన్సిల్‌లో తన పేరును నమోదు చేసుకున్నారు. 2017 మార్చి 18న ఛత్తీస్‌ఘడ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి 15 నెలల పాటు పనిచేసిన తర్వాత గత ఏడాది జూలై 7న ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. డిసెంబర్ 31వ తేదీ (సోమవారం) వరకు ఉమ్మడి హైకోర్టు సిజెగా బాధ్యతలు నిర్వహించి ఇప్పుడు తెలంగాణ హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇంతకాలం ఉమ్మడి హైకోర్టుగా కొనసాగిన భవనమే ఇప్పుడు తెలంగాణ స్వంత హైకోర్టుగా పనిచేయనుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా నాలుగున్నరేళ్ళ పాటు స్వంత హైకోర్టు లేకపోవడంతో ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ ఎంపిల మొదలు న్యాయవాదుల వరకు కేంద్ర ప్రభుత్వం మీద అనేక రకాల వత్తిడులు, నిరసనలు చేసిన తర్వాత ఇప్పుడు సాకారం కావడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు 'సంపూర్ణం' అయిందని ఆ పార్టీ లోక్‌సభా పక్ష ఉపనేత బి.వినోద్‌కుమార్ వ్యాఖ్యానించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అదనంగా పన్నెండు మంది న్యాయమూర్తులు కూడా మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. మరో ముగ్గురు న్యాయమూర్తులు త్వరలోనే రానున్నట్లు తెలంగాణ న్యాయవాదుల సంఘం పేర్కొనింది.

అందరి బంధువయా

మొదటిపేజీ తరువాయి...

వ్యవసాయ రంగంలో అవసరమని అభిప్రాయపడ్డారు. త్వరలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వివిధ పార్టీలు వాటివాటి మేనిఫెస్టోల్లో పెట్టాల్సిన అంశాలకు ఊతమిచ్చినట్లవుతుందని అభిప్రాయపడిన పలువురు ఆర్థికరంగ నిపుణులు ఇటీవల ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, ఫలితంగా సామాన్య ప్రజానీకానికి కలిగే పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఈ చర్చల్లో వ్యవసాయ రంగంపై ప్రధాన దృష్టి పెట్టిన మేధావులు తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు పథకం గురించి కూడా చర్చించుకున్నారు. ఏ పథకాన్ని అమలుచేయాలన్నా తొలుత ఆ ప్రభుత్వానికి సుస్థిరత చాలా ముఖ్యమని, ఆర్థిక వనరులు పరిమితంగా ఉన్నా దాన్ని పకడ్బందీగా అమలుచేయడం ద్వారా, వివిధ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం ద్వారా మెరుగైన జీవితాన్ని ప్రజలకు అందించవచ్చని రఘురాం రాజన్, అభిజిత్ ముఖర్జీలు కలిసి ఇటీవల ఒక ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. కెసిఆర్ ఈ ఏడాది మార్చిలో తొలుత ప్రస్తావించిన 'సహకార సమాఖ్య' స్ఫూర్తి గురించి కూడా తమ వ్యాసంలో ఈ ఇరువురూ ఉదహరించారు.

రైతుబంధు ఒక మెరుగైన ఆలోచన :

ప్రస్తుతం దేశంలో వ్యవసాయం, విద్యుత్, బ్యాంకింగ్ రంగాలు చాలా సంక్షోభం (నిరాశా నిస్పృహలు)లో ఉన్నాయని, దీన్ని నివారించడానికి గతంలో పలు కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకున్నప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేకపోయాయని పేర్కొన్నారు. ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి వివిధ ఉత్పత్తుల ఎగుమతిపై ఆంక్షలు విధించడం, మరికొన్నింటినీ భారీ స్థాయిలో వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ ఉండడం లాంటి చర్యల ద్వారా రైతుల సామర్థ్యాన్ని నీరసపర్చడానికి కారణమైందని, అదే సమయంలో వ్యవసాయంలో వినూత్నమైన మార్పులకు కారణమైందని పేర్కొన్నారు. రైతులకు తప్పనిసరిగా సాయం అవసరమైందన్నారు. రైతులకు పలు ప్రభుత్వాలు రుణ మాఫీ లాంటి నిర్ణయాలు తీసుకున్నప్పటికీ కనీస మద్దతు ధరలపై తగిన నిర్ణయాలు తీసుకోకపోవడం, ఆహార ఉత్పత్తుల సేకరణపై స్పష్టమైన విధానం అమలుచేయకపోవడం, ఇన్‌పుట్ సబ్సిడీలు సంతృప్తికరంగా లేకపోవడంతో రైతుల సమస్యలను మరింత పెంచడానికి దారితీసిందని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉందని, 'రైతుబంధు' పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయంగా ప్రభుత్వమే ఆర్థిక సహకారాన్ని ఇవ్వడంతో పాటు సాగు నీటి పారుదల కోసం సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం, సేద్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం తదితరాలతో రైతుల పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి పథకాలు రైతుల ప్రస్తుత పరిస్థితిని మెరుగుపర్చడానికి, వ్యవసాయ సంక్షోభాన్ని ఒక మేరకు నివారించడానికి దోహదపడుతుందని వ్యాఖ్యానించారు.

కెసిఆర్ 'సహకార సమాఖ్య' స్ఫూర్తికి మద్దతు :

కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, 'సహకార సమాఖ్య' స్ఫూర్తి గురించి ముఖ్యమంత్రి కెసిఆర్ తరచూ ప్రస్తావించే అంశాలపై కూడా ఈ ఇరువురూ ఆ వ్యాసంలో ఉటంకించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్రవ్య లోటు ప్రైవేటు పెట్టుబడులను ప్రియం చేశాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 3% ఎఫ్ఆర్‌బిఎం (ఫైనాన్షియల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్)ను సంస్కరించి మరో ఐదేళ్ళకల్లా (2023 నాటికి) ఐదు శాతానికి ఉండేలా మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వాల చర్యలు ఈ దిశగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఆర్థిక వనరులను పెంపొందించుకోడానికి ప్రభుత్వాలు జవాబుదారీతనంతో కూడిన ప్రగతిశీల పన్నుల విధానాల గురించి ఆలోచించాలని, వీలైనంత ఎక్కువగా ప్రజల సంక్షేమం, బాగు కోసం ఖర్చు చేసేలా ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు. నష్టాల్లో ఉన్న రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందనే ఒక సాధారణ అభిప్రాయం ఉండడంతో చాలా రాష్ట్రాల్లో లోటు పెరిగిందని పేర్కొన్నారు. ఏదేని రాష్ట్రం అప్పులు నిర్దేశించిన పరిమితి దాటినట్లయితే స్పెషల్ బాండ్ల ద్వారా ఎలాంటి సహకార గ్యారంటీతో సంబంధం లేకుండా సర్దుబాటు చేసే విధానం ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఏకీకృతంగా ఉన్న జిఎస్‌టి లాంటి పన్నుల వ్యవస్థకు ఒక మండలి (జిఎస్‌టి కౌన్సిల్)ని ఏర్పాటుచేసినట్లుగానే ఇకపైన రాష్ట్ర, కేంద్ర సంబంధాల పర్యవేక్షణకు కూడా ఒక మండలి ఏర్పాటు సహేతుకంగా ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది అంశాలను ప్రస్తావించిన ఈ ఇద్దరు మేధావులు పై రెండిటింతో పాటు మరో ఆరు అంశాలను కూడా ప్రస్తావించారు. స్థిరీకృత అభివృద్ధి, సంతృప్తికరమైన వాణిజ్య విధానం, లబ్ధిదారులకు నగదు బదిలీ విధానం, జాతీయ స్థాయిలో ప్రస్తుతం అమలవుతున్న డిజిటైజేషన్, వాణిజ్య ఒప్పందాలు తదితర అంశాల్లో ప్రావీణ్యులైనవారిని కీలక స్థానాల్లో నియమించాలని, ప్రస్తుత దేశ అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో చాలా మార్పులు రావాలని .. ఇలా పలు అంశాలను ప్రస్తావించారు.

పంచాయతీ భేరీ

మొదటిపేజీ తరువాయి...

తెలిపారు. తాము ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా రిటర్నింగ్ అధికారులు ఎన్నికలు జరిగే పంచాయతీలకు సంబంధించి నోటీసులు జారీ చేస్తారన్నారు. ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లనే వినియోగిస్తున్నామని, 3.50 కోట్ల బ్యాలెట్ పేపర్లు సిద్ధంగా ఉంచుకున్నట్లు చెప్పారు.

ప్రతీ విడతకు పోలింగ్ జరిగిన రోజే ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ముందుగా వార్డు సభ్యుల ఓట్లను, ఆ తరువాత సర్పంచ్ అభ్యర్థులకు పోలైన ఓట్లను లెక్కించనున్నట్లు తెలిపారు. చేతులెత్తే పద్ధతిలోనే ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందన్నారు. 19 గ్రామాల్లో పంచాయతీలకు ఇంకా పదవీ కాలం ఉందన్నారు. ఇంకో రెండు గ్రామ పంచాయతీలలో కేసులు ఉన్నాయని వాటికి ఇప్పుడు ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.

1,49,52,058 మంది ఓటర్లు :

పంచాయతీ ఎన్నికల్లో 1.49 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. నవంబర్ 19వ తేదీ నాటికి తయారై అనుబంధ ఓటర్ల జాబితా ప్రకారమే ఎన్నికలను నిర్వహిస్తామని, ఈ జాబితాను త్వరలోనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. వాస్తవానికి 2018 మే 17వ తేదీ ప్రకారం ఓటర్ల జాబితాను సిద్ధం చేసి పెట్టుకున్నామన్నారు. కాని కొన్ని కారణాలతో పంచాయతీ ఎన్నికలు వాయిదా పడ్డాయన్నారు. అందుకు అనుగుణంగా అసెంబ్లీ ఎన్నికలకు తీసుకున్న ఓటరు జాబితా ప్రకారం ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో దాదాపు 16 లక్షల మంది కొత్త ఓటర్లు నమోదు అయినట్లు తెలుస్తుందన్నారు. సాధారణంగా గ్రామ పంచాయతీలలో సరాసరి 200, కొన్నింటిలో 600 మంది వరకు ఓటర్లు ఉన్నారన్నారు. ఓటు హక్కు వినియోగానికి ఖచ్చితంగా ఓటరు జాబితాలో పేరు ఉండాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డు లేదా తాము సూచించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఖచ్చితంగా చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఖర్చులపై పరిమితులు.. దాటితే వేటుకు అవకాశం

ఎన్నికల కోడ్‌లో భాగంగా మైక్‌ల వినియోగంపై పరిమితులు ఉన్నాయని కమిషనర్ వివరించారు. కేవలం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే మైక్‌ల వినియోగం ఉండాలన్నారు. వాటికి ముందుగానే అనుమతి తీసుకోవాలన్నారు. అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 5 వేల పైన జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు రూ. 2.50 లక్షలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో 1.50 లక్షలు, 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న వార్డ్ మెంబర్‌కు రూ. 50 వేలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో రూ. 30 వేల చొప్పున ఎన్నికల వ్యయపరిమితి ఉందన్నారు. ఎక్కువగా ఖర్చు చేసినట్లు నిరూపితమైతే కోర్టుల్లో చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే డిపాజిట్‌ల విషయమై స్పష్టతనిచ్చారు. జనరల్ అభ్యర్థులు రూ.2 వేలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి రూ. ఒక వెయ్యి చెల్లించాలన్నారు. ఇక వార్డు మెంబర్ జనరల్ క్యాండెట్లకు రూ.500, రిజర్వ్‌డ్ రూ.250లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రైతు సమితుల పాత్ర విస్తృతం!

● దృష్టి సారించిన ప్రభుత్వం ● వచ్చే ఆర్థిక సంవత్సరంలో సభ్యులకు గౌరవ వేతనం? ● సిఎం ఆదేశిస్తే వ్యవసాయ శాఖ విధివిధానాల రూపకల్పన

మన తెలంగాణ/హైదరాబాద్ : రైతు సమన్వయ సమితి సభ్యుల పాత్రను విస్తృతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం వారికి గౌరవ వేతనం ఇచ్చేదానిపై కూడా దృష్టిసారించింది. ఎన్నికల సందర్భంగా రైతు సమితుల సభ్యులకు వేతనం ఇస్తామని సిఎం కెసిఆర్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే రైతు సమన్వయ సమితుల పాత్రను వ్యవసాయంలో విస్తృతం చేయడంతో పాటు వారి వేతనాలపై వ్యవసాయ శాఖ కసరత్తుకు సిద్ధమవుతోంది. అయితే సిఎం ఆదేశాలకు అనుగుణంగా వేతనం, విధులు వంటి వాటిపై విస్త్రృతస్థాయిలో మార్గదర్శకాలు తయారు చేయాలని యోచిస్తున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దక్కేలా చూడడం, మార్కెట్‌లో సమస్యలు రాకుండా రైతులను సమన్వయపరచడం, రైతుబంధు, బీమా అమలు చేయడం తదితర అంశాల్లో సమితులే కీలక పాత్ర వహించాలని గతంలో ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే ఈ విషయంపై స్పష్టమైన విధి విధానాలను ఖరారు చేయలేదు. ఈ నేపథ్యంలో రైతులకు సంబంధించి సర్కారు అమలు చేసే పథకాల అమలులో సమితులకు విస్త్రృతమైన అధికారాలు కల్పించేలా నూతన మార్గదర్శకాలు ఖరారు చేసే అవకాశముందని వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. రానున్న రోజుల్లో పంట కాలనీల ఏర్పాటులోనూ, ఆహారశుద్ధి పరిశ్రమలను నెలకొల్పడంలోనూ సమితి సభ్యులను భాగస్వాములను చేసే అవకాశముంది. అలాగే వ్యవసాయ యాంత్రీకరణలోనూ కీలక ప్రాత పోషించే అవకాశం ఉంది.



గౌరవ వేతనంపై చర్చ

రైతులను సంఘటిత పరిచి వారికి న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో సమితులను ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్థాయిల్లో మొత్తం 1.61 లక్షల మంది సమితి సభ్యులున్నారు. గ్రామస్థాయిలో 15 మంది, మండల, జిల్లాస్థాయిల్లో 24 మంది సభ్యుల చొప్పున సమితులు ఏర్పడ్డాయి. రాష్ట్రస్థాయిలో 42 మందితో ఏర్పాటు చేయాల్సి ఉంది. గుతేడాది రైతుబంధు, రైతుబీమా అమలులో రైతు సమితి సభ్యులు కీలకపాత్ర పోషించారు. ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా వ్యవహరించారు. అయితే వారికి ఎటువంటి గౌరవ వేతనం ఇవ్వడంలేదు. దీంతో ఈ ఏడాది నుంచి వారికి వేతనం ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వేతనాలు ఇచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఎంతివ్వాలన్న దానిపై ఎటువంటి స్పష్టత లేదు. అయితే గ్రామ సమితి సభ్యులకు రూ. వెయ్యి, సమన్వయకర్తకు రూ. 1500 ఇస్తే ఎలా ఉంటుందని చర్చిస్తున్నారు. అయితే ఇవి తామనుకుంటున్న వేతనాలేనని, ఇంకా ప్రభుత్వ పెద్దలతో చర్చించి వీటిపై చర్చిస్తామంటున్నారు. వారికి గౌరవ వేతనాలు ఇవ్వాలంటే ఏడాదికి రూ. 500 కోట్లు ఖర్చు అయ్యే అవకాశముంది. అలాగే మండల, జిల్లా సమన్వయకర్తలకు కార్యాలయాలు కేటాయించే ఆలోచనా ఉంది. జిల్లా సమన్వయకర్తకు వాహన సౌకర్యం కల్పించే ఆలోచన ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా రాష్ట్ర రైతు సమితిని సర్కారు ఇప్పటికీ నియమించలేదు. 42 మందితో కూడిన రాష్ట్ర సమితిలో కొందరు వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలను నియమిస్తామని సిఎం కెసిఆర్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్ర సమితిలో జాతీయస్థాయి వ్యవసాయ నిపుణులను నియమించుకోవాలని ప్రభుత్వం భావిస్తుందని వ్యవసాయ వర్గాలు చెబుతున్నాయి. అలాగే రాష్ట్రస్థాయిలో ఉన్న వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తల పేర్లను కూడా పరిశీలిస్తున్నారు.



గవర్నర్ దంపతులకు వేద పండితుల ఆశీర్వచనం

మన తెలంగాణ / హైదరాబాద్ : నూతన సంవత్సరం సందర్భంగా యాదాద్రి, తిరుపతి ఆలయాలకు చెందిన వేదపడింతులు రాజ్‌భవన్‌కు వచ్చి గవర్నర్ దంపతులకు ఆశీర్వచనాలు అందచేశారు. ప్రతీ ఏటా ఆంగ్ల, తెలుగు నూతన సంవత్సరాది సందర్భంగా ప్రముఖ ఆలయాలకు చెందిన వేద పండితులు రాజ్‌భవన్‌కు చేరుకుని వేదాశీర్వచనాలను అందజేయడం ఆనవాయితీ. ఆ ప్రకారం ఈసారి కూడా జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది గవర్నర్ నరసింహన్‌తో కేక్‌ను కట్ చేయించారు.

ప్రజలు సుఖశాంతులతో మెలగాలి
గవర్నర్ నరసింహన్

మనతెలంగాణ/హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా మెలగాలని ఇరు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మంగళవారం సాయంత్రం గవర్నర్‌ను కలవడానికి ప్రముఖులు రాజ్‌భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఇది మన రాష్ట్రం అని, నీది నాది కాదని, ఈ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, అందరికి బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. గవర్నర్‌ను కలిసిన ప్రముఖుల్లో హోంమంత్రి మహమూద్‌అలీ, ప్రభుత్వ సలహాదారు అనురాగశర్మ, హైదరాబాద్ కమిషనర్ అంజనీకుమార్, కాంగ్రెస్ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డిలతో పాటు సామాన్య ప్రజలు కూడా ఉన్నారు. వీరు గవర్నర్‌కు పుష్పగుచ్చాలను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖుల రాకతో రాజ్‌భవన్ సందడిగా మారింది.

PARAS
ప్రుధ్వి అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ కార్యాలయము: డోర్ నెం. 1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మసీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-500 084, టెలిఫోన్: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301, ఇ-మెయిల్: co@paras.org.in, వెబ్‌సైట్: www.paras.org.in
... PARAS వెబ్‌సైట్ (www.paras.org.in) ...
తేది: 28.12.2018, ప్రదేశం: హైదరాబాద్.

BEFORE RECOVERY OFFICER-2
DEBTS RECOVERY TRIBUNAL - 2 -AT HYDERABAD
1ST Floor, Triveni Complex, Abids, Hyderabad -500 001
R.P. No. 506/2018 IN O.A. No.3175/2017
In the matter before the Recovery Officer-II
Between
Bank of Baroda, Kukatpally Branch, Holder. .....Certificate
And
M/s. Venkateswara Polymers, & Another. ....Certificate Debtor
NOTICE OF DEMAND TO CERTIFICATE DEBTORS
To,1.M/s.Venkateswara Polymers, D.No.5-5-35/82, Prasanthinagar, Kukatpally IDA, Hyderabad. ... ...Certificate Debtor No.1.
2. Sri. B. Ramesh, Prop: of M/s. Venkateswara Polymers, D.No.5-5-35/82, Prasanthinagar, Kukatpally IDA, Hyderabad. Also at: H.No.386, Patha Colony, Thallabhadra, Srikakulam, A.P.532 243.. ... .Certificate Debtor No.2
Take notice that R.P. No.506/2018 IN O.A. No. 3173/2017 been forwarded by the Honourable Presiding Officer, Debts Recovery Tribunal, Hyderabad for recovery of an amount of Rs. 27,23,601.39ps. (Rupees Twenty seven lakhs twenty three thousand six hundred one and paise thirty nine only) plus interest and costs from you. You, the Defendants are hereby required to pay the amount of this notice by way of Demand Draft to be drawn in favour of "Debts Recovery Tribunal-2, Hyderabad" within 15 days from the date of publication of this notice. In case of default, steps will be taken under Rule 4 and 5 of the second schedule of Income Tax Act, 1961 and section 25 to 29 of Recovery of Debts Due to Banks & Financial Institutions Act, 1993.
Date :26/12/2018
Place : Hyderabad
(P.C.THOMAS)
Recovery Officer-I,
DRT-2, Hyderabad

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి, బి-27, 1వ అంతస్తు, TSIIC, పోలాలి, హైదరాబాద్-50004
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్థి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) క్రింద
... తేది: 04.10.2018, 10.10.2018 & 20.10.2018 ...
తేది: 01.01.2019, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాధ్యతలు చేపట్టిన రైల్వే బోర్డు చైర్మన్



మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రపంచ స్థాయి ఖ్యాతిని సాధించే దిశగా భారతీయ రైల్వేలు ముందుకు సాగాలని రైల్వే బోర్డు నూతన చైర్మన్ వినోద్‌కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. ప్రపంచంలోనే భారతీయ రైల్వేకు ప్రత్యేక గుర్తింపు లభించేలా కృషి చేస్తామని చెప్పారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో మంగళవారం బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. బోర్డు చైర్మన్‌గా వినోద్‌కుమార్ యాదవ్‌ను నియమిస్తూ సోమవారం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వ ఎక్స్ అఫిసియో ముఖ్య కార్యదర్శి హోదాలో కూడా విధులను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆకాంక్షల మేరకు రైల్వే రంగం ముందుకు సాగేలా కృషి చేస్తానన్నారు. ఇందులో ప్రధానంగా ''నవ భారతం –భారతీయ రైల్వేలు'' సాధన కోసం చర్యలు తీసుకుంటామన్నారు. భారతీయ రైల్వే రంగం ప్రపంచస్థాయిని సాధించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తగిన విభాగాలపై కూడా దృష్టి కేంద్రికరిస్తామన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లల్లో రైల్వే ప్రగతికి ప్రేరణను ఇచ్చినట్లు చెప్పారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. రైల్వేలో ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. ఆ తర్వాత రైలు మార్గాల పునర్నిర్మాణం, నిర్వహణ, రైలు పట్టాల మార్పు తదితర పనులను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాలకు మరింత ప్రాధాన్యనిచ్చి ఆధునిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. సమావేశంలో దక్షిణ మధ్య రైల్వేలోని వివిధ విభాగాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌కో సిఎండికి ఉన్నతాధికారుల శుభాకాంక్షలు

మన తెలంగాణ / హైదరాబాద్ : నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్‌రావుకు ఆ సంస్థల ఉన్నతాధికారులు శుభకాంక్షలు తెలిపారు. రానున్న సంవత్సరంలో విద్యుత్ సంస్థలు మరిన్ని మైలురాళ్ళను అధిగమించాలని, అధికారి మొదలు క్రిందిస్థాయి సిబ్బంది వరకు సమిష్టి కృషిచేసి తెలంగాణ విద్యుత్ వ్యవస్థకు దేశంలోనే ఉన్నతమైన గుర్తింపు వచ్చేలా శ్రమించాలని సిఎండి ప్రభాకర్‌రావు వారికి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను 24 గంటల పాటు నాణ్యమైన తీరులో ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా వచ్చిన గుర్తింపుకు అనుగుణంగా రానున్న వేసవిలో ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వారికి సూచించారు.

దక్షిణమధ్య రైల్వే జిఎంగా కుల శ్రేష్ఠ నియామకం
దక్షిణ రైల్వేతోపాటు అదనపు బాధ్యతలు



మన తెలంగాణ / హైదరాబాద్ : దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఆర్ కె కులశ్రేష్ఠకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అదనపు బాధ్యతలను కూడా రైల్వేశాఖ అప్పగించింది. ఇప్పటివరకూ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా ఉన్న వినోద్‌కుమార్ యాదవ్ రైల్వే బోర్డు చైర్మన్‌గా నియమితులు కావడంతో ఆయన స్థానంలో కుల్‌శ్రేష్ఠకు అదనపు బాధ్యతలను కేటాయించింది. వినోద్‌కుమార్ యాదవ్ రైల్వే బోర్డు చైర్మన్‌గా నియమితులు కావడంతో ఆయన విధిగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ బాధ్యతలను మరొకరికి అప్పజెప్పాల్సి ఉన్నందున చెన్నయ్ నుంచి మంగళవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్న దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ కులశ్రేష్ఠకు అప్పగించారు. అదే సందర్భంగా రైల్వే బోర్డు చైర్మన్‌గానూ బాధ్యతలను చేపట్టారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రైల్వే ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో అందుబాటులోకిరాని 'ధరణి'

● కొత్తగా 443 మండలాలకు రిజిస్ట్రేషన్ సేవల విస్తరణ ● అడ్డంకులను అధిగమించడానికి కొత్త సర్వర్ ఏర్పాటు

మన తెలంగాణ/హైదరాబాద్ : భూ క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, బదలాయింపు తదితర పలు అవసరాలకు ప్రభుత్వ వినియోగంలోకి తేవాలనుకున్న 'ధరణి' వెబ్‌సైట్ సిద్ధం కావడానికి మరికొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. సాంకేతిక సమస్యలను పరిష్కరించడం సులభమైన పని కాదని భావి,చిన రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలు ప్రత్యామ్నాయంపై దృష్టి సారించాయి. ధరణి ప్రాజెక్టుకు బాధ్యులుగా ఉన్న ప్రత్యేక అధికారి రజత్‌కుమార్ షైనీని ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు బదిలీ చేసింది. భూముల మ్యుటేషన్, ఆన్‌లైన్ రికార్డులు తదితరాలన్నీ 'ధరణి' ప్రాజెక్టుతో రైతులకు మిగతా వర్గాలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ వెబ్‌సైట్ ద్వారా 141 రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు తోడు, కొత్తగా 443 మండలాల్లో తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ సేవలను నిర్వహించేలా ప్రభుత్వం భావించింది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సర్వీస్ అనే సంస్థకు ఈ ప్రాజెక్టు రూపకల్పన బాధ్యతలను అప్పగించింది. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల విధానం, గతంలోని తప్పులను సవరించడం తదితరాల వలన ధరణి ప్రాజెక్టులో జాప్యం చోటుచేసుకుంది. మండల కార్యాలయాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన తహసీల్దార్‌కు ఒక సహాయకుడు, కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ప్రభుత్వం నియమించింది. కొత్తగా ఏర్పాటైన మండలాలు, రెవెన్యూ డివిజన్లకు సంబంధించి జిల్లాల్లో సిబ్బంది సర్దుబాట్లు, 'ఆర్డర్ టు సర్వ్' పద్ధతిలో కేటాయింపులు జరిగాయి. ప్రస్తుతం 19 మండలాల్లో మాత్రమే ధరణిని పైలట్‌గా ప్రాజెక్టుగా ప్రారంభించారు. ఆ మండలాల్లో ఎదురయ్యే సమస్యలు, లోపాలను సరిదిద్దిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కీలక సమయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆన్‌లైన్‌లో అనేక ఇబ్బందులు వచ్చాయి. సర్వర్ పనిచేయకపోవడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో క్రయ, విక్రయాలకు చెందిన రిజిస్ట్రేషన్ గంటల తరబడి నిలిచిపోయింది. దీంతో ఈ శాఖ స్వంత కంప్యూటర్ సర్వర్‌ను అప్‌డేట్ చేసుకుంది. 7 బైట్ల గరిష్ట సామర్థ్యంతో స్టేట్ డేటాసెంటర్‌లో సెంట్రల్ సర్వర్‌ను ఏర్పాటు చేసుకుంది. నెట్‌వర్క్‌ను వేగవంతం చేయడంలో భాగంగా రెయిల్ టెల్ నెట్‌వర్క్‌తో ఒప్పందం చేసుకుంది. ఎంపిఎల్ఎస్ టెక్నాలజీ ద్వారా అన్ని ఎస్ఆర్ఓ (సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా)లను అనుసంధానించింది. ప్రతీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రెండు సీసీ కెమెరాలను సమకూర్చింది. వీడియో రికార్డింగ్ సదుపాయాన్ని కూడా కల్పించింది. భూ లావాదేవీలకు సంబంధించిన ప్రక్రియను కొనుగోలుదారులకు సిడి రూపంలో ఇవ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ సేవలను 443 కార్యాలయాలకు విస్తరించాల్సి ఉండగా, ఐటీ శాఖ అందించే స్టేట్ వైడ్ ఏరియా నెట్‌వర్క్ (స్వాన్)తోనే సరిపెట్టుకునేలా కూడా దీనికి కార్యాచరణ చేస్తున్నారు.

ప్రజల వద్దకు పోలీసులు

● ప్రతి నెలా 15 నుంచి 20 రోజుల పాటు మమేకం
● పోలీసుశాఖలో కొత్త సంస్కరణలు





మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల వద్దకు వెళ్లి శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసు శాఖ సరికొత్త సంస్కరణలకు త్వరలో శ్రీకారం చుట్టనుంది. గతంలో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'తో ప్రజలను అకట్టుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా ప్రజల భాగస్వామ్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనుంది. ప్రతీ నెలా 15 నుంచి 20 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ప్రజలతో మమేకమై మరింత సన్నిహితమయ్యేందుకు ఈ నెల రెండవ వారం నుంచే ప్రారంభించేలా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సహకారంతో నేరాలను సులువుగా నియంత్రించవచ్చని ఆలోచనే ఇందుకు కారణమైంది. ఇప్పటికే 'ఫ్రెండ్లీ పోలీసింగ్' విధానంతో వివిధ అవసరాల నిమిత్తం పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే కార్యాచరణతో ఉన్న పోలీసులు ఇకపై శాంతి భద్రతల పరిరక్షణలో పౌరుల బాధ్యతను గుర్తుచేసి వారిని భాగస్వాములను చేయడానికి కార్యక్రమం రూపొందిస్తున్నారు. ప్రజలు వారి చుట్టు పక్కల జరిగే నేరాలు, ఘటనల పట్ల సకాలంలో స్పందించి పోలీసులకు సమాచారం అందించినట్లయితే చాలా వరకు నేరాలను ముందుగానే నియంత్రించవచ్చని, నేరాలను తగ్గించవచ్చని భావిస్తున్నారు.

'ఫ్రెండ్లీ పోలీసింగ్'తో నేరాలు ఒక మేరకు తగ్గినట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలోని కీలక కేసుల ఛేదన, నేరాల దర్యాప్తు, నేరాల నియంత్రణకు పెద్దపీట వేయాలని భావిస్తున్నందున ప్రజల వద్దకే పోలీసులు అనే నూతన కార్యాచరణ అవసరమని భావిస్తున్నారు. పోలీసు శాఖలో కీలకమైన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు పెద్ద పీట వేయనున్నారు. పోలీసింగ్ సైబర్ టెక్నో కమాండ్ సెంటర్, స్మార్ట్ పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నారు. అదేవిధంగా పోలీసు శాఖకు ఇతోధికంగా ఉపయోగపడుతున్న మైత్రి సంఘాలకు మరిన్ని బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు సమాచారం. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడుతున్న పోలీసు విభాగంలో ప్రజలకు కీలక స్థానం కల్పించే దిశగా పోలీసు శాఖ అడుగులు వేస్తోంది. పోలీసు స్టేషన్లకు వచ్చేందుకు ప్రజలు ఏమాత్రం వెనకడుగు వేయకుండా పోలీసులు తమ సేవకులని గుర్తింపు తీసుకోచ్చేందుకు పోలీసుశాఖ వినూత్న వ్యూహాలకు శ్రీకారం చుడుతుండటం గమనార్హం.

హోంమంత్రిని కలిసిన హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు

రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ ఆలీని మంగళవారం హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు స్వీకరించిన హోం మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపు వారితో నగరంలోని శాంతి భద్రతల గురించి చర్చించారు. హైదరాబాద్ నగర శివారులలో భద్రతను మరింత పెంచాలని సూచనలు చేశారు. తరచూ నేరాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యహరించాలని, నగరంలోనూ, శివారు ప్రాంతాల్లోనూ పారిశ్రామిక ప్రాంతాలలో గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని హోం మంత్రి మహమూద్ ఆలీ ఆదేశించారు. అనంతరం హైదరాబాద్ నగరంలోని పలువురు కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు హోంమంత్రిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

'డబుల్' కోసం పరేషాన్ వద్దు..

- మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే చాలు
- ఆన్‌లైన్‌లో మీ పేరు నమోదు అవుతుంది
- కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
- దళారుల చేతిలో మోసపోవద్దు



మన తెలంగాణ/సిటీబ్యూరో : డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం మీ సేవా కేంద్రాలలో నమోదు చేసుకోండి .. ఆన్‌లైన్‌లో మీ పేరు నమోదు అవుతుంది.. తదుపరి ప్రభు త్వ ఆదేశాల ప్రకారం దరఖాస్తులను పరిశీలిస్తాం.. మీ సేవలో చెల్లించిన రూ. 35ల రశీదు మీ వద్ద ఉంటే సరిపోతుంది. ఒకసారి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుటూ తిరగాల్సి అవసరం లేదు.. అని జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు స్పష్టమైన ప్రకటన చేశారు. అయినా చాలా మంది దరఖాస్తు దారులు ఇంకా అయోమయంలోనే ఉన్నారు. మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసిన పత్రాలను, రశీదులను పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గత సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వేలాది మంది దరఖాస్తు దారులు డబుల్ బెడ్ రూం పత్రాలతో క్యూ కట్టారు. గురువారం కూడా కలెక్టర్ కార్యాలయానికి పోటేత్తారు. వీరిని అధికారులు నచ్చ చెప్పి పంపించారు. అయితే ఇక్కడ దరఖాస్తు దారులు ఒకటి గుర్తించుకోవాలి. తమ పూర్తి వివరాలను పూర్తిగా మీ సేవల ద్వార ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నాక మీకు ఒక రశీదు ఇస్తారు. దానిని మీరు భద్రంగా మీవద్ద ఉంచుకుంటే సరిపోతుంది.

ఆన్‌లైన్ ద్వార పరిశీలన

నగరంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఆన్‌లైన్ ద్వార దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరి దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తారు. నరగంలోని మండలాల వారిగా లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను త్వరలోనే చేపట్టేందుకు రెవెన్యూ అధికారులు కసరత్తు ప్రారంభించారు. డబుల్ ఇండ్ల కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారి వివరాలను సేకరించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ప్రభుత్వం నుండి వచ్చే మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేందుకు జిల్లా రెవెన్యూ యంత్రాం గం చర్యలు చేపట్టనుంది.

దళారుల చేతిలో మోసపోవద్దు

డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ప్రజలు ఎవరూ దళారుల చేతిలో మోసపోవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఎవరైనా డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తామని చెప్పే దళారులకు డబ్బులు చెల్లించి మోసపోవద్దని తెలిపారు. డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల ఎంపికను జిల్లా యంత్రాంగం పారదర్శకంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొంటున్నారు.

మీ సేవా కేంద్రాలలో కేవలం 35 రూపాయలు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఎవరూ కూడా ఒకసారి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాక తిరిగి మరలా మండల, ఆర్టీవో, జిల్లా కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలసిన అవసరం లేదంటున్నారు అధికారులు.

చేతికి వచ్చిన ధాన్యం కాలిబూడిదైంది


- లక్షన్నరకుపైగా నష్టం, రైతుకన్నీరు



మన తెలంగాణ/వెంకటాపూర్ : జయశంకర్ భూపాలపల్లిజిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎదురుగా 200 వరి ధాన్యం బస్తాలు కాలి బూడిదయ్యాయి. వివరాలోకి వెళితే వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన నరేడ్ల జనార్ధన్ అనే రైతు ఖరీఫ్ పంట పూర్తి కావడంతో పొలంలోనే వరిధాన్యాన్ని గోని సంచిలో 200 బస్తాలను నింపి ఉంచగా 1076 పేరు గల ధాన్యాన్ని ఎవ్వరు కొనుగోలు చేయకపోవడం వలన దాదాపు నెల నుండి పొలంలోనే బస్తాలల్లో ధాన్యం అలాగే ఉండిపోయింది. రైతు నారుపోసినప్పటికి నీరు పోసి నాటేసి వరికి వేల మందులు పిచికారి చేయగా పండించిన పంట 200 బస్తాల దిగుబడి రావడంతో ఈ 1076 పేరు గల ధాన్యాన్ని ఎవ్వరు కొనకపోవడం వలన అలాగే నిల్వ ఉన్నాయి. మంగళవారం ఆకస్మికంగా పొలంలో మంటలు చెలరేగి వరి గడ్డి ఎక్కువ ఉండటంతో గాలి తీవ్రత ఉండటం వలన ధాన్యంపైకి మంటలు చెలరేగాయి. రోడ్డు ప్రక్కన నుండి పోతున్న గ్రామస్థులు చూసి సంబంధిత రైతు జనార్ధన్ సమాచారం ఇవ్వగా అతను ఇంటి వద్ద నుండి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నప్పటి వరిధాన్యం కాలిపోయాయి. దాదాపు 150000 ఆస్తి నష్టం వాటిల్లిందని అన్నారు. నాలుగు నెలల నుండి తిండి లేక , నిద్ర లేక పొలంవద్దనే ఉంటు పండించిన పంట చేతికచ్చిన సమయంలో కాలడం వలన రైతు శోక సముద్రంలో ఉన్నారు. ఈ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు. అనంతరం సంఘటన స్థలానికి గ్రామస్థులందరు చేరుకుని గోనె సంచులతో మంటలను ఆర్పివేయడం జరిగింది. ములుగు ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది సంఘటన చేరుకుని మంటలను ఆర్పివేశారు.

నాగేంద్ర సన్నిధిలో నాగరాజు

- పులకించిన భక్తజనం



మన తెలంగాణ/వెంకటాపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో రామాలయంలో మంగళవారం నాగరాజు విగ్రహం పైన నాగపాము పడిగేతో పండుకుని ఉండటం జరిగింది. అది చూసిన గ్రామస్థులు అందరు ఆ నాగపామును చూసి మొక్కుతు సంతోషంతో తిలకిస్తున్నారు. దాదాపు సంవత్సరం నుండి ఈ నాగపాము రామాలయంలో తిరుగుతుందని గ్రామస్థులు చెప్పుతున్నారు. వందల మంది వచ్చి నాగపామును చూసిన పాము మాత్రం ఏ భయం లేకుండా అలాగే గ్రామస్థులందరికి చూస్తు నాగేంద్ర విగ్రహంపైనే ఉంది. దాదాపు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామస్థులు చూస్తున్న కాని నాగపాము మాత్రం అక్కడి నుండి ఎటు పోకుండానే నాగేంద్ర విగ్రహంపైనే ఉండటం జరిగింది. అది చూసిన గ్రామస్థులు చాలా మంది పాల ప్యాకెట్లు తీసుకుని టెంకాయలను కొడుతూ పాలను పాము వద్ద ఒక్క గిన్నెలో పోశారు. ఇది దేవుని మహాత్యమని గ్రామస్థులు అంటున్నారు.

దుమ్మురా బాబు... రోడ్డుపై జాగ్రత్త



మన తెలంగాణ/-గండీడ్ : తాండూర్ నుండి మహబూబ్‌నగర్ కు వెళ్ళే ప్రధాన రోడ్డు రోడ్డు మరమత్తులు కొనసాగుతున్నాయి . పెద్ద పెద్ద వాహనాలు రోడ్డుపై ప్రయాణం చేయడంతో దుమ్ము పెత్త ఎత్తున ముందుల వెళ్ళే వాహనాలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డుపై నీటి చల్లాండి

రోడ్డుపై దుమ్ములేవకుండా నీటిని చల్లె కంట్రాక్టర్లు నిర్లక్ష్యంతో నీటిని చల్లకపోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది.ఇప్పటికైన రోడ్డు పై నీటిని చల్లి దుమ్ములేవకుండ జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

రూ.10లక్షల ఆస్తినష్టం



మన తెలంగాణ-/మరిపెడ : ప్రమాదవశత్తు అగ్ని ప్రమాదానికి గడ్డివాములు దగ్ధంఅయి సుమారు 10లక్షల ఆస్తి నష్టం జరిగిన సంఘటన మరిపెడమండలంలోని ఉల్లేపల్లి శివారు నూతనంగా ఏర్పడిన భూక్యతండా గ్రామపంచాయితి లో చోటు చేసుకుంది.వివారాల ప్రకారంతండాకు చెందిన జర్పుల కిషన్, సిరి, జాములా, రమేష్,దేస్వి, బావ్‌సింగ్, సెవ్యా, రామన్న, లక్ష్మన్, వస్రం, వెంకన్న,రవిలు తమ 32 ఎకరాల్లో వరి పంటను పండించారు. పంట పోలాల్లో ఉంచిన 10వేల గడ్డి మోపులు కాలి బుడిద కావడంతో సూమారు 10లక్షల ఆస్థి నష్టం జరిగిందని తెలిపారు.విషయం తెలుసుకున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు సంఘటన స్థలానికి చేరుకోని బాదితులను పరామర్శించి ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు.ఆయనవెంట ఎంపిటిసి వస్రం తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మనతెలంగాణ / రెబ్బెన : మండలంలోని దేవులగూడ వద్ద సోమవారం రాత్రి బైక్ ఢీకొని తాండూర్ మండలంలోఇన రేచిని గ్రామానికి చెందిన గోవిందుల మహేష్ (28) అనే బొగ్గు దుర్మరణం చెందాడు. రెబెన్ ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం బొగ్గు టిప్పర్‌పై డ్రైవర్‌గా పని చేస్తున్న మహేష్ రోజు మాదిరిగానే సోమవారం సైతం విధులకు వెళ్ళాడు. సోమవారం రాత్రి తోటి డ్రైవర్ల మల్లూరి తిరుపతి, ఎస్‌కె జాకీర్, రవితో కలిసి రెబ్బెన మండలంలోని దేవులగూడ వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లుతున్నారు. అదే సమయంలో రెబ్బెన మండలంలోని నంబాల గ్రామానికి చెందిన రాపెల్లి వెంకటేష్ గోలేటి ఎక్స్‌రోడ్ నుంచి రెబ్బెన వైపు మోటర్ సైకిల్‌పై వస్తున్నాడు. బైక్‌ను అతివేగం అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్ళుతున్న మహేష్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మహేష్ తలకు బలమైన గాయలు కాగా త్రీవరక్తస్రావమైంది. ఆయనతో పాటునడుకుంటూ వెళ్ళుతున్న తిరుపతి, ఎస్‌కె జాకీర్‌లకు సైతం స్వల్ప గాయాల్యయాయి. హుటహుటిన క్షతగాత్రలను 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మహేష్ మృతి చెందినట్లు తెలిపారు.

నారుమడులకు అడవి జంతువుల బెడద

- నారుమడులను నాశనం చేస్తున్న అడవి పందులు
- ఆందోళనలో అన్నదాత



మన తెలంగాణ/మహాముత్తారం జనవరి : యాసంగిలో పంట సాగు చేసే రైతన్నకు అడవి జంతువుల బెడద ఎక్కువైంది. వరిపంట సాగుకోసం చల్లిన నారుమడులను రక్షించుచుకునేందుకు రైతన్న నానా తంటాలు పడుతున్నాడు. రాత్రి వేళల్లో అడవి పందులు నారుమడులను నాశనం చేస్తున్నాయి. రైతన్నలు నారుమడులను రక్షించుకునేందుకు రకరకాల ఉపాయాలతో రక్షణ కవచాలు ఏర్పాటు చేసుకున్న పందులు మాత్రం వాటి పని అవి చేసుకుంటూ పోతున్నాయి. రైతులు నారుమడుల చుట్టూ పాత చీరెలు, బెదుర్లు, తీగలను ఏర్పాటు చేసినా ఫలితం లేదు. దీంతో రైతులు వేలల్లో నష్టపోవడమే కాకుండా నాటు వేసే దశ దాటుతోందని ఆందోళన చెందుతున్నారు. బోరుబావుల కింద నారు మడులు చల్లుకున్న రైతులకు నారు ఎదిగిన సమయంలో అడవి పందులు నారుమడులను ధ్వంసం చేయడంతో మళ్లీ నారుమడులు పోయడానికి మండే పోసి మొలకలను చల్లుతున్నారు. దీంతో నాటు వేసే అదును దాటిపోవడంతో రైతులు ఎదిగిన నారు లేక తలలు పట్టుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో అడవి జంతువుల బెడదతతో పంటలు ధ్వంసమవుతున్నాయి. మహాముత్తారం, కొర్లకుంట, పోలారం, జీలపల్లి, స్థంభంపల్లి (పీపీ), యామన్‌పల్లి, కనుకునూర్, పెగడపల్లి, బోర్లగూడెం, నల్లగుంట మీనాజీపేట, గండికామారం, రేగుల గూడెం గ్రామాల్లో రైతులు చల్లుతున్న నారుమడులు పందుల దాడికి నాశనమవుతున్నాయి.

చుక్కలంటిన కూరగాయాలధరలు



మనతెలంగాణ/కొత్తగూడెం సింగరేణి: ఓపక్క చలి వణికిస్తొ ఉంటే చుక్కలనంటిన కూరగాయల రేట్ల మంట వేడెక్కిస్తోంది. వినియోగదారులు కొనకుండానే కుతకుత ఉడుకుతున్నాయి. పెరిగిన కూరగాయల రేట్లను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. క్యాప్సికం, బీట్‌రూట్ ధరల కంటే మామూలు కూరగాయల ధరలు చుక్కల్లో చేరాయి. చిక్కుడుకాయలు కొనాలంటే చుక్కలు కనబడుతున్నాయి. కిలో చిక్కుడుకాయలు కిలో వందకు చేరింది. బాగ గింజలున్న నాటు చిక్కుడు కిలో120కి చేరింది. క్యాప్సికం, బెండ, దొండ రోజువారికంటే మూడు రెట్లు పెరిగాయి. క్యాలిఫ్లవర్ ఒక పువ్వు సుమారు రూ 30లకు పైకే ఉంది. నూతన సంవత్సర సందర్భంగా మంగళవారం రైతులు వ్యాపారులు రైతు బజారుకు కూరగాయలు తీసుకురాకపోవటంతో రేట్లు మరి ధారణంగా పెంచి అమ్ముతున్నారు. కూరల్లో వాడే పచ్చిమిర్చి కిలో 50 నుండి 70 వరకు పలుకుతుంది. టమట మాత్రం ఒక్కటే కిలో రూ 20 ఉంది.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

మనతెలంగాణ,బాసర : చదువుల తల్లి శ్రీజ్ఞాన సరస్వతీ ఆలయంలో హోంగార్డుగా విధులు నిర్వహించే ఎం. విఠల్ (35) సోమవారం రాత్రి డివైడర్‌ను ఢీకొని మృతి చెందాడు. బాసర ఎస్సై మహేష్ కథనం ప్రకారం వివరాలు ఇలావున్నాయి. శారదానగర్‌లో ఉంటున్న విఠల్ సోమవారం రాత్రి మెడికల్ దుకాణం వెళుతుండగా రైల్వే స్టేషన్ ప్రధాన అర్చీ గేట్ వద్ద డివైడర్‌ను తన ద్విచక్రవాహనంతో బలంగా ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడనితెలిపారు. ఈ విషయమై బాసర పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బాసర ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని అప్పటికే మృతి చెందిన హోంగార్డు విఠల్‌ను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు.అనంతరం వారి బంధువులకు అప్పజెప్పారు. విఠల్ ఆదిలాబాద్ పట్టణానికి చెందినవాడు. భార్య సాదన, కూతురు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో బాసర ఆలయంలో విఠల్ మృతితీరని లోటుగా మారింది. ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి, ఆలయసిబ్బంది మౌనం పాటించారు.

నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ పోలీస్

- రూ.99,605 నగదుతో కూడిన పర్సు పాగొట్టుకున్న మహిళలకు అప్పగింత



మనతెలంగాణ/జగిత్యాలటౌన్ : రోడ్డు మీద పది, ఇరవై రూపాయలు దొరికితేనే తీసుకుని దాచుకునే ఈ రోజుల్లో ఓ ట్రాఫిక్ పోలీస్ తనకు దొరికిన రూ.99,605 నగదు ఉన్న పర్సును, ఆ పర్సు పాగొట్టుకున్న మహిళలకు అందజేసి తన నిజాయితీ చాటుకున్నాడు. జగిత్యాల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గడ్డం శాంతయ్య డిసెంబర్ 29న విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా గొల్లపల్లి రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి ముందు ఓ పర్సు దొరికింది. ఆ పర్సును తీసుకుని పరిశీలించిన హోంగార్డు శాంతయ్య అందులో ఉన్న భారీ గా నగదుతో పాటు ఎటిఎం కార్డు, ఆంధ్రా బ్యాంకు నుంచి డ్రా చేసినట్లుగా ఉన్న ఎటిఎం స్లిప్పులు ఉన్నాయి. ఆ పర్సును తన వద్దే ఉంచుకుని మరుసటి రోజు ఉదయం బ్యాంకుకు వెళ్లి బాధిత మహి ళ వివరాలు తెలుసుకున్నారు. బ్యాంకు ఖాతా ఆధారంగా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన సౌమ్యగా గుర్తించి ఆమెకు సమాచారం అందించారు. బాధిత మహిళ మంగళవారం జగిత్యాల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకోగా ఎస్ఐ ఆరోగ్యం చేతుల మీదుగా నగదుతో కూడిన పర్సును సౌమ్యకు అందజేశారు. కుటుంబ అవసరం నిమిత్తం బ్యాంకు నుంచి నగదు తీసుకుని వెళ్తుండగా తన చేతిలోని పర్సు పడిపోయిందని, పర్సు కోసం గాలించినా దొరకకపోవడంతో అన్నపానీయాలు మాని రెండు రోజులు కుటుంబ సభ్యులమంతా ఏడ్చామని, హోంగార్డు శాంతయ్య రూపంలో దేవుడు తమ డబ్బు తమకు అందించాడని, శాంతయ్య మేలును మరిచిపోమని భావోద్వేగంతో సౌమ్య వివరించింది. కాగా అంత పెద్ద మొత్తంలో నగదు దొరికినా దాచుకోకుండా నిజాయితీని చాటుకున్నందుకు శాంతయ్యను ఎస్ఐ ఆరోగ్యం, ఎఎస్ఐ వెంకటేశ్వర్ రావు తదితరులు అభినందించారు.

పండించడమే కాదు అమ్మడమూ కష్టమే

- వరి కొనుగోలు కేంద్రాల్లో మురుగుతున్న వరిధాన్యం
- లారీల కొరతనే అంటున్న రైతులు
- పట్టించుకొని అధికారయంత్రాంగం



మన తెలంగాణ/పెంబి: ఆరుకాలం కష్టపడి పంటలను పండించడం ఒక ఎత్తైతే వాటిని అమ్మకడం సవాలుగా మారింది. మండలకేంద్రంతో పాటు మందపెల్లిలో అధికారులు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికి లారీ కొరతలో కొనుగొలు కేంద్రంలోని వరిధాన్యం బస్తాలు ములుగుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే కాక రైతుల ఇండ్లల్లో కూడా వరి ధాన్యం బస్తాలు నిల్వ ఉన్నాయి. దీంతో రైతులను ఏం చేయాలో తోచడం లేదు. గత కొన్ని రోజుల క్రింత కురిసిన వర్షాలకు పెద్ద మొత్తంలో వరిధాన్యం బస్తాలు తడిసి నష్టపోయిన రైతులు దాని నుండి చేరుకునే లోపే ఇప్పుడు లారీల కొరతతో మళ్లీ వర్షాలు ముంచుకస్తాయో అని రైతులు వాపోతున్నారు. ధన్యాం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లో ఉండగా అధికారులు మాత్రం లారీల కొరత ఉంది అంటూ కాలం వెల్లదీస్తున్నారు. నష్టం వాటిల్లెక ముందే అధికారులు, నాయకులు స్పందించి లారీల కొరతను తీర్చి లారీలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

అంచనాలకు మించి ధాన్యం సేకరణ

- ఇప్పటివరకు 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు
- రైతులకు రూ.312.9 కోట్లు చెల్లింపులు
- 47ఐకెపి, 127సహకార సంఘాల ద్వారా దాన్యం కొనుగొల్లు

మనతెలంగాణ/పెద్దపల్లి రూరల్: ఖరీఫ్ వరి ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ అంచనాలకు మించి కొనుగోలు చేసింది. ఆయకట్టు, హుస్సెన్ మియవాగు పరివాహాక ప్రాతం, బోరు బావులు, బావులవద్ద ఖరీఫ్ లో వరి సాగు పెరగటంతో పాటు దాన్యం దిగుబడి కూడ పెరిగింది. సుమారు 51వేల హెక్టార్లలో వరిసాగు అయింది. కొనుగొళ్ల సమయంలో ఆపదర్మ ప్రభుత్వం ఉన్న అధికార యంత్రాంగం లక్ష్యానికి మించి 2,01427.9 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసింది. జిల్లాలో 47 సెర్ప్, 127 సహకార సంఘాల ద్వారా కొనుగొలు కేంద్రాలు ప్రారంబించి ధాన్యంను సేకరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రకాని క్వింటాలుకు రూ.1770, సాధారణ రకానికి క్వింటాలుకు రూ.1750 చెల్లించారు. ఈ వాతావరణం అనుకూలించడంతో వేసిన నాట్లతో రైతులకు దిగుబడి బాగానే వచ్చింది.



51వేల కు పైగా హెక్టార్ల లో వరిసాగు

ఖరీఫ్ సీజనలో 51 వేల హెక్టార్లలో వరి సాగు కాగా , మొత్తం 39428 మంది రైతుల నుండి అధికార యంత్రాంగం లక్ష్యానికి మించి 2,01427.9 మెట్రిక్ టన్నుల దాన్యం ను సేకరించారు. ఇందుకు సంబందించి రైతులకు రూ.355.76 కోట్లు చెల్లించవల్సి ఉండగా రూ.312.9 కోట్లకు పైగా చెల్లించారు. ఈ వరిలో దిగుబడి బాగానే రావటంతో పత్తి మూలనా నష్టం వచ్చిన రైతులకు వరితో కొంత మేరకు కలిసి వచ్చింది. పౌరసరఫరాలశాఖ అధికారులు, ఇతర అధికారుల సమన్వయంతో దాన్యంను త్వరితగతిన సేకరించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరంతర విద్యుత్‌తో నీటి వనరులు ఉన్న రైతులు వరిని అధికంగా సాగు చేస్తున్నారు. దీనికి తోడు ఈ సారి దోమకాటు తోపాటు ఇతర చీడపీడలు లేకపోవటంతో వరికి ఎలాంటి నష్టం వాటిల్ల లేదు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించడం కోసం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యంను సేకరించారు. దీనితో దళారుల చేతిలో రైతులు మోసపోకుండా అరికట్టగలిగారు. ప్రభుత్వ రంగ స్థలాలు ఏర్పాటు చేసిన కేంద్రాల వద్దకు వెళితే మద్దతు ధర లబిస్తుందని ప్రచారం చేయడంతో రైతులు వ్యవసాయమార్కెట్లు, ఐకెసి కేంద్రాల్లో అధికంగా దాన్యంను విక్రయించారు. గతంలో రైతు ఖాతాల్లో దాన్యం సోమ్ము జమకావటానికి దాదాపు నెలరోజులు పట్టింది. ఈ సారి మాత్రం దాన్యం అమ్మిన పది రోజుల లోపు రైతుల ఖాతాల్లో నగదు జమకావటం విశేషం.

బిసిలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నేటి నుంచి ఆమరణ దీక్ష



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : ఖమ్మం జిల్లా బిసిజెఎసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో రానున్న పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2న కలెక్టరేట్ ఎదుట గల ధర్నాచౌక్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నట్లు బిసి జెఎసి జిల్లా అధ్యక్షులు పాల్వంచ రామారావు తెలిపారు. మంగళవారం ఆ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దీక్షలో కొనకండ్ల సత్యానారాయణగౌడ్, చెవుల వెంకన్న యాదవ్, పాల్గొంటున్నారని చెప్పారు. బిసిల పట్ల వివక్షతకు నిరసనగా ఈ ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటున్నట్లు చెప్పారు. గత పాలకులు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చారని, అదే రిజర్వేషన్‌ను కొనసాగించాలని కోరారు. ఈ దీక్షకు అన్ని బిసి సంఘాలు, కుల సంఘాలు, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంఘాలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మార్కం లింగయ్యగౌడ్, డాక్టర్ శీలం పాపారావు, డాక్టర్ కెవి కృష్ణారావు, ఎస్‌కె యాకూబ్, గుంతేటి వీరభద్రం, గడీల నరసింహారావు, వై వినయ్‌కుమార్, టి శ్రీనివాసాచారి, బచ్చలకూర పద్మాచారి, కుక్కరి రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసిజెఎసి జిల్లా అధ్యక్షులు పాల్వంచ రామారావు కేక్ కేట్ చేసి అందరికీ శుభాకాంక్షలు అందజేసారు. గత ఏడా ది బిసి జెఎసి ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలను విశ్లేషించుకోవటంతోపాటు ఈ ఏడాది నిర్వహించాల్సిన కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నేతలు పాల్గొన్నారు.





ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని జనం ఆలయాలు, ప్రార్థనా స్థలాలకు పోటెత్తారు. దేశవ్యాప్తంగా ఆయా ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారంనాడు అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయం, అజ్మీర్‌లోని దర్గా, కోల్‌కతాలోని కాళీమాత ఆలయంలో భక్తుల సందడి దృశ్యాలు

న్యూ ఇయర్ వేడుకల్లో అపశ్రుతి

- వనపర్తిలో యుపి యువకుని దారుణ హత్య..
- న్యూఇయర్ విషెస్ చెప్పేందుకు వెల్లిన స్నేహితునిపై మూకుమ్మడి దాడి
- ఎస్‌పి కార్యాలయానికి కూతవేటు దూరంలో సంఘటన
- అయిన పట్టించుకోని పోలీసులు



మన తెలంగాణ/వనపర్తి ప్రతినిధి : వనపర్తిలోని సంత బజార్‌లో న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. మద్యం మత్తులో స్నేహితుడిని కిరాతకంగా కొట్టి హత్య చేసిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. స్థానికులు, మృతుని కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రఘురాజు అనే వ్యక్తి గత 30 సంవత్సరాల క్రితం కుటుంబంతో సహా వనపర్తికి వచ్చి గాజుల వ్యాపారం చేస్తున్నాడు. గత 10 సంవత్సరాల క్రితం రఘురాజు చనిపోవడంతో ఆయన కుమారులు దేవేందర్, పుష్పేందర్‌లు ఇక్కడే ఉండి వ్యాపారం చూసుకుంటున్నారు. ఈ తరుణంలో సోమవారం రాత్రి 12 గంటల వరకు పుష్పేందర్(27)అనే యువకుడు కుటుంబ సభ్యులతో కలిసి న్యూఇయర్ వేడుకలను జరుపుకున్నాడె తదుపరి . 13వ వార్డులో ఉన్న తన పరిధిలోని సంత బజార్‌లో ఉన్న స్నేహితులకు న్యూఇయర్ విషెష్ చెప్పేందుకు వెళ్లాడు. దారిలో చరణ్, సాయి అనే ఇద్దరు యువకులు కనిపించడంతో వారికి న్యూఇయర్ విషెష్ చెప్పాడు. దీంతో నీవెవరు మాకు విషెష్ చెప్పేందుకు అంటూ ఇద్దరు యువకులు పుష్పేందర్‌పై విచక్షణా రహితంగా దాడి చేసి మర్మాంగాలు, ఉదర భాగంలో కొట్టడంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇంతలో అకడకు చేరిన మరికొందరు యువకులు పుష్పేందర్‌పై దాడి చేయడంతో పుష్పేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలోని ఓ మహిళ ఈ దాడిని చూసి ఎలాగైనా పుష్పేందర్‌ను కాపాడాలని సమీపంలోని ఎస్‌పి కార్యాలయానికి వెళ్లి సమస్యను వివరించినప్పటికి ఎవ్వరు కూడా స్పందించలేదని స్థానికులు చెబుతున్నారు. హత్య జరిగిన చాలా సమయానికి వచ్చిన పోలీసులు మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్‌పి కార్యాలయానికి అతి సమీపంలోనే ఇలాంటి ధారుణం చోటు చేసుకోవడంతో పోలీసుల పని తీరుపై పట్టణంలో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ముమ్మాటికి ఇది పోలీసుల వైఫల్యమేనని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. సంఘటనపై మృతుని భార్య సుజాత (అలియాస్ రాఖీ) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుల్లో ఒకరిని అరెస్ట్ చేసినట్లు పట్టణ ఎస్ఐ తెలిపారు. పుష్పేందర్ మృత దేహాన్ని తన సోదరుడు దేవేందర్ బేగంపేట విమానాశ్రయం నుండి ఉత్తర ప్రదేశ్‌కు విమానంలో తరలించారు.

జనసంద్రంగా చిలుకూరు బాలాజీ దేవాలయం

- తెల్లవారుజామునుంచే భక్తుల రద్దీ



మన తెలంగాణ, మొయినాబాద్ : చిల్కూర్ బాలాజీ దేవాలయం జన సంద్రంగా మారింది. నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం అర్థరాత్రి నుంచి తెలంగాణ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు చిల్కూర్ బాలాజీ దేవాలయం వద్దకు చేరుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆలయం తెరిచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించిన గంట గంటకు రద్దీ పెరుగుతుపోయింది. హైద్రాబాద్ నుంచి చిల్కూర్ బాలాజీ దేవాలయం వైపు వాహనాల కాన్వాయ్ కొనసాగింది. మంగళవారం ఒక్క రోజు దాదాపు లక్ష మందికి పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. చలికి ఉదయం తెల్లవారు జామునుంచే భక్తులు పెద్ద ఎత్తున వచ్చి ఆలయంలోని క్యూలైన్‌లతో పాటు రోడ్డు మీద వరకు క్యూలైన్‌లలో నిల్చుని గంటల తరబడి వేచి ఉండి స్వామి వారిని దర్శించుకున్నారు. పాశ్యాత్య పోకడల పేరుతో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి హంగామా చేయవద్దని చిల్కూర్ బాలాజీ దేవాలయ అర్చకులు రంగరాజన్ పిలుపునివ్వడంతో చాలా మంది వేడుకలకు దూరంగా ఉండటంతో పాటు అంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు అని ఆలయ పరిసరాల్లో చెప్పుకోవడం కనిపించింది. చిల్కూర్ దేవాలయంకు పెద్ద సంఖ్యలో భక్తుల వస్తారని ముందుగా అంచనా వేసిన అధికార యంత్రాంగం మాత్రం కనీసం ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఆలయంకు వచ్చిన భక్తులు మాత్రం ఇబ్బందులు పడ్డారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



తెలంగాణ/కరీంనగర్ టౌన్ : కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంగళవారం కరీంనగర్ నగరపాలక సంస్థ 50వ డివిజన్‌లో కార్పొరేటర్ ఒంటెల సుమ సత్యనారాయణ రెడ్డి తో కలసి 20 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ భుమి పూజ చేశారు. అభివృద్ధి పనులు ప్రారంభించడానికి పచ్చిన గంగులకు డివిజన్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో జాప్యం ఉండకుండా చూడాలని గంగుల అన్నారు. అధికారులకు పలు సూచన చేశారు. ఇప్పటికే నగతంలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. నిబంధనలకు అనుగునంగా పనులు జరగాలని నిర్లక్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కాంట్రాక్టర్లను, అధికారులను హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుళపై నిరంతరం పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అధికారుల మధ్య సమన్వయ లోపం లేకుండా చుడాలని, పేండింగ్ పనులను పూర్తి చెసుస్తూ పనులలో నాణ్యత పాటించాలన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుకు మరో అవకాశం

- ఈ నెలాఖరు వరకు నమోదుకు గడువు పొడిగింపు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఓటర్ల సంఖ్య తగ్గుముఖం
- నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 17,869 మాత్రమే



మన తెలంగాణ/ నల్లగొండ ప్రతినిధి : నల్లగొండ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ఎన్నిక నిర్వహణ కోసం కసరత్తు ప్రారంభమైంది. ఉపాధ్యాయ నియోజవర్గ స్థానానికి సంబంధించి ఓటరు ముసాయిదా జాబితాను అధికారులు ప్రకటించారు . ముసాయిదా ప్రకారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 17వేల869 మంది మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడం గమనార్హం. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి ఓటర్ల నమోదు బాగా తగ్గిందనే చెప్పాలి. ఓట్లు తక్కువైనప్పటికీ ఈ మేరకు అధికారులు జాబితాను కూడా సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సంబంధించి ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానం పదవీ కాలం ఈ ఏడాది మార్చి మాసంతో ముగియనుంది. ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పూల రవీందర్ ప్రాతినిధ్యం వహిస్తుండగా, పదవీ కాలం ముగింపునకు మూడు మాసాల గడువు మాత్రమే ఉండడంతో అప్పటిలోగా ఓటర్ల నమోదు, సవరణలు పూర్తిచేసి జాబితా తయారు చేయాల్సి ఉన్నందున ఎన్నికల సంఘం ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టి దరఖాస్తులను స్వీకరించింది. ఓటరు నమోదుకు గతేడాది నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా వరంగల్ జిల్లాలో 7556 మంది, ఖమ్మంలో 4315 మంది, నల్లగొండలో 6665 మంది నమోదుకు దరఖాస్తు చేసుకున్నారు. మూడు ఉమ్మడి జిల్లాలకు జిల్లాలకు సంబంధించి 18వేల 536 మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటునమోదు చేసుకోగా, ఓటు నమోదు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన 17వేల 869 మందితో ఓటరు ముసాయిదా జాబితాను రూపొందించి ప్రకటించారు. ఇందులో 11వేల 642 మంది పురుషులు, 6224 మంది మహిళా ఓటర్లు ఓటు నమోదు చేసుకోగా 667 దరఖాస్తులను నిబందనల మేరకు తిరస్కరించారు ఎన్నికల అధికారులు. నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబందించి గత ఎన్నికల్లో మూడు జిల్లాలో కలిపి 20వేల 441 మంది ఉపాధ్యాయులు ఓటరు నమోదు చేసుకోగా ప్రస్తుత ఎన్నికల కోసం ఈదఫా 2572 మంది తక్కువగా నమోదు చేసుకున్నారు.

ఓటు నమోదుకు నెలాఖరు వరకు అవకాశం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఓటు నమోదు కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిన నేపథ్యంలో మరో అవకాశాన్ని కల్పించారు అధికారులు. ఓటు నమోదు చేసుకోని వారికి ఈనెల 31వ తేదీ నమోదుకు అవకాశం ఉంటుండగా, ఓటు నమోదుకు అందిన దరఖాస్తులను పరిశీలించి జాబితాను తయారుచేశారు. వాటిలో చేర్పులు, మార్పులు చేసుకునేందుకు ఈనెల చివరి వరకు అవకాశం కల్పించి తప్పుల సవరణ, చేర్పులు, మార్పులతో పాటు కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈనెల 31 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 20న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఉండే శాసనమండలి ఎన్నికలు ఓటు నమోదు ప్రక్రియ సైతం భిన్నంగా ఉంటుంది. గతంలో శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా మళ్లీ కొత్తగా ఓటు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. నవంబర్ ఒకటి 2018 నాటికి ఆరు సంవత్సరాలపాటు హైస్కూల్, ఆపై తరగతులకు బోధించిన వారై ఉండాల్సి ఉంది. మరో ఆరేళ్లలో మూడేళ్లపాటు బోధనానుభవం ఉన్నవారే ఉపాధ్యాయ ఓటు వేసేందుకు అర్హులవుతారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు.. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించేందుకు ఆయా ప్రాంతాల్లో 181 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు అధికారులు. దాదాపు ప్రతి మండలానికి ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేయనున్నారు. గత ఎన్నికల్లో 173 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు.

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 15 మండలాలను ఏర్పాటుచేసింది. వీటిలోనూ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల సంఖ్య 181కి చేరింది. కాగా గత ఎన్నికల్లో పీఆర్‌టియూ నుంచి పోటీచేసిన పూల రవీందర్ విజయం సాధించారు. జిల్లాలో గత ఎన్నికల్లో 20వేల 441 ఓట్లు ఉండగా 18వేల 139 ఓట్లు పోలవగా 9139 మొదటి ప్రాధాన్యత ఓట్లతో రవీందర్ గెలుపొందారు. ఈసారి మళ్లీ పూల రవీందర్‌నే పోటీకి దించనున్నట్లు పీఆర్‌టియూ ప్రకటించగా, యూటీఎఫ్ అభ్యర్థిగా నర్సిరెడ్డి బరిలోకి దిగనున్నట్లు సమాచారం. ప్రధాన పోటీ ఈ రెండు యూనియన్‌ల మధ్యనే ఉండే అవకాశం ఉంది.

గొర్రెలపై వ్యాధుల పంజా

- చలితో విజృంభిస్తున్న రోగాలు
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- నష్టపోతున్న గొర్రెల పెంపకందారులు



మన తెలంగాణ / కమ్మర్‌పల్లి : చలిపులి మనుషులపైనే కాదు.. పశువులపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. గత 15 రోజుల నుండి చలి తీవ్రరూపం దాల్చడంతో మూగజీవాలు వ్యాధుల బారిన పడి మృతువాత పడుతున్నాయి. ప్రధానంగా గొర్రెలు వివిధ రకాల వ్యాధుల బారిన పడి చనిపోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీపై అందించిన గొర్రెలతో జీవనం కొనసాగిస్తున్న గొర్రెల పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాగా, తగిన జాగ్రత్తలు పాటిస్తే గొర్రెలను చలి కారణంగా వచ్చే వ్యాధుల నుంచి కాపాడుకొవచ్చని కమ్మర్‌పల్లి మండల పశువైద్యాధికారిణి డాక్టర్ అనూష సూచిస్తున్నారు. చలి కాలంలో పశువులకు సంక్రమించే వ్యాధులు, వాటి నివారణ చర్యలను ఆమె వివరించారు.

బొబ్బరోగం:

ప్రధానంగా చలికాలంలో బొబ్బరోగం, పీపీఆర్, న్యూమోనియా వస్తాయి. వీటి నివారణకు ముందస్తుగా టీకాలు వేయించాలి. వ్యాధి లక్షణాలు ముందే గుర్తించి నివారణకు చర్యలు చేపట్టలి. ప్రధానంగా అమ్మతల్లి గొర్రెలకు సోకే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకిన గొర్రెలు నీరసంగా కనిపిస్తాయి జర్వం తీవ్రంగా ఉండి కళ్లు ఎర్రబడి నీళ్లు కారుతుంటాయి వెంట్రుకలు లేని భాగాలైన కంటి రెప్పలు, పోదుగు, జననేంద్రియాల వద్ద ఎర్రని దద్దుర్లు ఏర్పాడుతాయి. ఇవి పెద్దగా మారి చీము కారుతుంది. ఈ వ్యాధి సోకితే చూడీ జీవాల్లో గర్భం పోయే అవకాశం ఉంటుంది. చిన్న జీవాలైతే వ్యాధి తీవ్రతను తట్టుకోలేక చనిపోయే ప్రమాదముంది.

నివారణ చర్యలు:

- వ్యాధి సోకిన జీవాలను మంద నుంచి వేరు చేయాలి.
- వ్యాధి తీవ్రత తగ్గేవరకూ అంబలి తాగిస్తూ ఉండాలి.
- యాంటీబయాటిక్ మందులు వాడాలి.
- బొబ్బర్లపై బోరిక్ యాసిడ్ పౌడర్‌ను కొబ్బరి నూనెలో కలిపి పూయాలి

పీపీఆర్ వ్యాధి(చిన్న పుర్రు):

ప్రధానంగా కొత్త గొర్రెలు మందలోకి వచ్చినప్పుడు ఈ వ్యాధి సోకే అవకాశం ఉంటుంది. ఒక జీవి నుండి మరో జీవికి ఇది సోకుతుంది. వారం, పదిరోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడతాయి. బాగా జర్వం వచ్చి నోరు, పెదవులు, నాలుకపై పొక్కులు ఏర్పడతాయి. పలుచటి నల్లరంగు విరోచనాలు అవుతాయి. నీరసంగా ఉండి మేత మేయకపోవడంతో పాటూ ఎండలో పడుకుంటాయి. వ్యాధిని గుర్తించి చికిత్స చేయించకపోతే మృతి చెందే అవకాశం ఉంటుంది.

నివారణ చర్యలు :

- వ్యాధిని గుర్తించి జీవాలను మంద నుంచి వేరుచేయాలి.
- టీకాలు, యాంటిబయాటిక్ మందులు వేయాలి.
- బోరిక్‌యాసిడ్‌తో పాటు పొటాషియం పర్మాంగనేట్ ద్రావణాన్ని కొబ్బరినూనెలో కలిపి తాగించాలి.
- ఉప్పు, గంజి, గ్లూకోజ్‌ను కలిపి తాగించాలి.

చలినుంచి రక్షణ కల్పిస్తేనే మేలు

చలికాలంలో ఉష్ణోగ్రతలు పడిపోతాయి. కాబట్టి గొర్రెలను చలిలో ఉంచరాదు. చలి నుంచి కాపాడుకుంటే ఏ వ్యాధులు వచ్చే అవకాశం ఉండదు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అందజేసిన టీకాలను వేయించాం. పీపీఆర్ కూడా వేస్తున్నాం. ప్రభుత్వం అందజేసే మందులను వాడుకుం టూ... సలహాలు, సూచనలు తీసుకుంటే బాగుంటుంది. జీవాల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి.

– డాక్టర్ అనూష. కమ్మర్‌పల్లి మండల పశువైద్యాధికారిణి.



న్యూమోనియా:

ఇది బ్యాక్టీరియా వైరస్ కారణంగా సోకుతుంది. ముక్కు నుంచి నీరు కారడం, ఎగపోత ఉంటుంది. వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరు చేయాలి. యాంటీబయాటిక్, ఆంటిస్పెమిన్, మెరీప్లాక్స్ బీహెచ్5 మిల్లీ లీటర్ల మందును మూడు రోజులు తాగించాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేయాలి.

దేశంలోనే నెంబర్‌వన్ పరిశ్రమగా సింగరేణిని తీర్చిదిద్దుదాం

- సింగరేణి సిఎండి ఎన్ శ్రీధర్
- నూతన సంవత్సర శుభాకాంక్షలతో కార్మికులకు లేఖలు



మనతెలంగాణ/కొత్తగూడెం సింగరేణి : సింగరేణి కార్మికులకు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ 2019నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సింగరేణి కార్మికులకు ఆయన రాసిన లేఖను మంగళవారం ఇక్కడ విడుదల చేశారు. సింగరేణి సంస్థ ఈ ఏడాది ఎన్నో మైలురాళ్లు దాటిందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంఅన్నిరంగాల్లో ముందుకెళుతుందని ఈ మహాయజ్ఞంలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తుందని సి అండ్ ఎండి పేర్కొన్నారు. ప్రతి ఏడాది లక్ష్యాలను పెంచుకుంటూ బొగ్గు రవాణా, ఉత్పత్తి , లాభాల లో వృద్ది సాధిస్తుందన్నారు. గత ఏడాదిలో బొగ్గు రవాణాలో 8శాతం వృద్ధి , అమ్మకాల లో79శాతం వృద్ధి ,లాబాల్లో 190వృద్ధి సాదించమాన్నరు. 27శాతాన్ని లాబాల బోనస్‌గా సింగరేణీయులకు పంపిణీ చేశామన్నారు. ఈ ఏడాది 12 కొత్తగనులు స్థాపిస్తున్నామని ఒరిస్సా, చత్తీష్‌గడ్‌లలో బొగ్గ బ్లాకులు సాధించనున్నామని అన్నారు. ఈ బ్లాకులు సింగరేణి సాధిస్తే సింగరేణి ఉత్పత్తి 680 లక్షల టన్నుల నుండి మరింత అధికమవుతున్నారు. అమ్మకాలు సైతం 35వేల కోట్లకు చేరుకుంటాయన్నారు. ఈ ఏడాది 680లక్షల టన్నులబొగ్గు రవాణా లక్ష్యంగా పెట్టుకొని ముందుకుపోతున్నామని ఈ లక్ష్యం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తయిందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ పవర్‌ప్లాంట్ మంచి ప్రమాణాలు నెలకొల్పుతున్నారు. రెండు యూనిట్లు వంద శాతం ప్లాంట్‌లోడ్ ప్యాక్టర్ (పిఎల్ఎఫ్)సాధించి కొత్త రికార్డులు నెలకొల్పిందన్నారు. గత ఏడాది అత్యధిక పిఎల్ఎఫ్ తో కొత్త రికార్డు సాధించమన్నారు. జాతీయస్థాయిలో 5వ స్థానాన్ని సాధించి ప్రతిభను చాటిందన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాల రిత్యా సింగరేణి 300మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనకోసం దశలవారీగా ప్లాంటల నిర్మాణం చేపడుతుందన్నారు. సంక్షేమం కోసం సింగరేణి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతుందని కారుణ్య నియమకాల ప్రక్రియ వేగవంతంగా సాగుతోందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు 25మెడికల్ బోర్డులు నిర్వహించి దరఖాస్తు చేసుకున్న 5284 మందిలో 3419 మంది కార్మికులు వైద్య పరంగా అన్‌ఫిట్ కాగా వారి వారసులకు ఉద్యోగాలు కలిపిస్తున్నామన్నారు. దశాబ్దాల చరిత్ర కల్గిన సింగరేణికి మరింత ఉజ్వలమైన భవిష్యత్ ఉందని బంగారు తెలంగాణ నిర్మాణంలో సింగరేణి కీలక పాత్ర పోషించాల్సి ఉందని అందరం అంకిత భావంతో పనిచేస్తూ యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగిస్తు , రక్షణ నాణ్యత ప్రమాణాలుపాటిస్తూ ముందుకు పోతే రాష్ట్రంలో నే కాదు దేశంలో సింగరేణి నెంబర్‌వన్ పరిశ్రమగా ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ దిశగా అందరం ముందుకు సాగాలని సి అండ్ ఎండి శ్రీధర్ తన లేఖను ముగించారు.

అనుమానాస్పద స్థితిలో 10వ తరగతి విద్యార్థి దుర్మరణం

- కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు

మనతెలంగాణ/జగిత్యాల : ఓ పదవతరగతి విద్యార్థి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన జగిత్యాల పట్టణంలోని శ్రీ వాల్మీకి ఆవాసంలో మంగళవారం చోటు చేసుకుంది. రాయికల్ మండలం సింగరావుపేట గ్రామానికి చెందిన రుద్రారపు దినేశ్ అనే విద్యార్థి నిరుపేదలకు ఉచితంగా వసతి సౌకర్యం కల్పిస్తున్న శ్రీ వాల్మీకి ఆవాసంలో ఉండి చదువుకుంటున్నాడు. దినేశ్ మంగళవారం విద్యాయలం తరగతి గదిలో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన విద్యార్థులు, ఆవాసం నిర్వహకులు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. అయితే తరగతి గదిలో దినేశ్ ఉరివేసుకున్నట్లు ఎలాంటి ఆనవాళ్లు కనిపించకపోగా అతడి మెడ చుట్టూ కమిలిపోయి ఉండటం... పక్కనే ఓ వైరు తీగ ఉండటాన్ని బట్టి చూస్తే ఎవరైనా తీగతో ఉరి బిగించి చంపేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా మృతుడి ప్యాంట్ జేబులో ఆచార్య నేను అలా చేయలేదు.. నన్ను తప్పుగా అర్థం చేసుకోకండి. నేను తప్పు చేయనిదానికి తప్పు చేసిన అంటే బాధ అనిపించడంతో అందుకే ఇలా చేస్తున్నాను. అంటూ సూసైడ్ నోట్ లభించడం అనుమానాలకు తావిస్తోంది. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో దినేష్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు అక్కడున్న ప్రతి ఒక్కరిని కదిలించింది. జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

పల్స్

మలబద్ధకాన్ని తగ్గించే చిట్కాలు

స్థూలకాయం, థైరాయిడ్, షుగర్ సమస్యలు, ఇతర అనారోగ్యాలు, ఎక్కువ సమయం పాటు కూర్చుని పనిచేయడం, ఆహారపు అలవాట్లు వంటి అనేక కారణాల వల్ల నేటి తరుణంలో చాలా మంది మలబద్ధక సమస్యతో సతమతమవుతున్నారు. అయితే కింద చెప్పిన చిట్కాలు పాటిస్తే మలబద్ధకం సమస్య నుంచి బయట పడవచ్చు. అవేంటో తెలుసుకుందామా..

* రోజు మొత్తంలో తాగాల్సిన నీటిని తాగకపోయినా మలబద్ధకం వస్తుంది. కాబట్టి తగినంత మోతాదులో నీటిని కచ్చితంగా తాగాలి. ముఖ్యంగా ఉదయాన్నే లేచిన వెంటనే రోజూ 1 లీటర్ నీటిని తాగితే మలబద్ధకం సమస్య ఉండదు.

* తినే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఆకుకూరలు, తాజాకూరగాయలు, పండ్లు తినాలి.

* నూనె పదార్థాలు, మసాలాలు, వేపుళ్లు మానేయాలి. మద్యపానం, ధూమపానం మానేయాలి.

* టీ, కాఫీలను తాగడం తగ్గించాలి. నిల్వ ఉంచిన ఊరగాయలను ఎక్కువగా తినకూడదు.

* తమలపాకులో పచ్చకర్పూరం, కొంచె మంచి గంధం, కొద్దిగా వెన్న వేసి చుట్టి నమిలి, ఆ రసాన్ని మింగితే మంచి పలితముంటుంది.

* రాత్రి పడుకునే ముందు ఒక చెంచా త్రిఫల చూర్ణం నీళ్లలో కలుపుకుని తాగాలి.అల్లం, స్వచ్ఛమైన బెల్లం ఒక్కోటి 5గ్రా. తీసుకుని రెండూ కలిపి రాత్రి పడుకోబోయే ముందు నమిలి తినాలి.

క్యాన్సర్ నివారణలో ఆహార పాత్ర

క్యాన్సర్ వ్యాధి మహా బలశాలి. ఒకసారి దాడి చేసిందంటే అంతుచూసే దాకా వదలదు. అందుకే దాన్ని ఎదుర్కోవటానికి కీమోథెరపీ, రేడియేషన్, సర్జరీ వంటివి మనకు అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు తేలికగా లొంగిపోయే స్థితి నుంచి ప్రస్తుతం దాని బారినుండి తప్పించుకునే దశకూ చేరుకున్నాం. కానీ క్యాన్సర్‌కు కారకాలయ్యే వాటికి దోహదం చేస్తున్న అంశాలను నిర్లక్ష్యం చేస్తున్నామా? పరిస్థితి చూస్తుంటే ఇలాగే అనిపిస్తోంది.



మనుషులను చుట్టుముడుతున్న క్యాన్సర్లలో దాదాపు సగానికి పైగా కేసులు పూర్తిగా నివారించుకోదగ్గవేనని అధ్యయనాలు చెబుతున్నా రోజురోజుకీ క్యాన్సర్ బాధితులు పెరుగుతూ వస్తుండటమే దీనికి నిదర్శనం. జీవనశైలిని మార్చుకోవటం.. ముఖ్యంగా ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా చాలారకాల క్యాన్సర్లను నివారించుకోవచ్చు. ఎందుకంటే సుమారు 30% క్యాన్సర్ కేసులు మనం తీసుకునే ఆహారం, పోషకాలతో ముడిపడినవే.

బయటి ఫుడ్‌తో....

క్యాన్సర్ నివారణ ముఖ్యంగా మనం తినే తిండి మీదే ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. జీర్ణకోశ క్యాన్సర్లన్నీ మనం తీసుకునే ఆహారంతో ముడిపడినవే కావటం గమనార్హం. క్యాన్సర్ కారక పదార్థాలు కణాల్లో మార్పులకు దారితీయొచ్చు. ప్రస్తుతం మన ఆహార అలవాట్లు బాగా మారిపోయాయి. సంప్రదాయ ఆహార పదార్థాలు, ఇంటి తిండి తినటం తగ్గిపోయింది. బయటి తిండి తినటం బాగా పెరిగిపోయింది. సుమారు 35% మంది ప్రతివారం ఒకట్రెండు సార్లయినా బయటి తిండి తింటున్నట్టు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) నిర్వహించిన సర్వేల్లో వెల్లడైంది. రోడ్డుపక్కన బండ్లు కావొచ్చు, హోటళ్లు కావొచ్చు.. ఇలాంటి చోట్ల వంటకాలను ఎలా వండుతారో తెలియదు. పరిశుభ్రత పాటిస్తారో లేదో తెలియదు. పైగా నూనెలు, కొవ్వులు, ఉప్పు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు కూడా. కొవ్వు, ఉప్పు, చక్కెరలు అధికంగా ఉండే పదార్థాలు రకరకాల అనర్థాలను తెచ్చిపెడుతున్నట్టు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ల వంటి సాంక్రమికేతర జబ్బుల్లో వీటి పాత్ర చాలా ఎక్కువ. కాబట్టి ఆహారం విషయంలో ముందు నుంచే జాగ్రత్తగా ఉండటం మరీ ముఖ్యం.

మనం రోజూ ఆహారంలో తినాల్సినవి...

మనం రోజూ రకరకాల ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకుంటుంటాం. వీటి ద్వారా లభించే కేలరీలు లోపల ఆక్సిజన్‌తో జత కలిసి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇందులో భాగంగా కొన్ని విశృంఖల కణాలు (ఫ్రీ రాడికల్స్) కూడా పుట్టుకొస్తుంటాయి. స్వేచ్ఛగా సంచరించే ఇవి కణాలను, డీఎన్ఏను దెబ్బతీస్తూ.. క్యాన్సర్లు, గుండెజబ్బుల వంటి జబ్బులకు దోహదం చేస్తుంటాయి. అయితే ఇలాంటి కణాల పని పట్టటంలో ఫ్లేవనాయిడ్లు, కెరొటినాయిడ్లు, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు ఎంతగానో తోడ్పడతాయి. అందువల్ల ఇవి వేటితో లభిస్తాయి? వీటితో కలిగే ప్రయోజనాలేంటి? అనేవి తెలుసుకోవటం మంచిది.

ఆహార పదార్థాలతో...

అస్టాజాంతిన్: సాల్మన్, ట్రౌట్ వంటి చేపల్లోనూ గ్రీన్ ఆల్గేలోనూ ఇది దండిగా ఉంటుంది. ఇది విశృంఖల కణాలను ఏరి పారేయటమే కాకుండా అవి మితిమీరి పుట్టుకురాకుండానూ చేస్తుంది. విటమిన్ ఇ, విటమిన్ సి వంటి ఇతర యాంటీఆక్సిడెంట్లు మరింత సమర్థంగా పనిచేయటానికీ తోడ్పడుతుంది. ఇది మెదడులోకీ చేరుకొని అక్కడ్నుంచి విశృంఖల కణాలను బయటకు లాక్కొని రాగలదు. అంతేకాదు.. వాపు ప్రక్రియ తగ్గించేలా చేయటంలోనూ ముఖ్యపాత్ర వహిస్తుంది.

లైకోపేన్: ఇది టొమోటోలల్లో ఎక్కువగా లభిస్తుంది. పుచ్చకాయ, పంపర పనస, ఖుబానీ, ఎర్ర జామలోనూ ఎక్కువగానే ఉంటుంది. విశృంఖల కణాలను ఏరిపారేయటంతో పాటు కణాల మధ్య సమాచారాన్ని ప్రేరేపించటానికి, కణ వృద్ధిని నియంత్రించటానికీ తోడ్పడుతుంది. క్యాన్సర్ కణాల వృద్ధిని నియంత్రించటంలో ఇది ఆల్ఫా, బీటా కెరొటిన్ల కన్నా మరింత సమర్థంగా పనిచేస్తుంది.

ల్యూటీన్: ఆకు కూరలు, పండ్లలో ఎక్కువగా ఉంటుంది. మొక్కజొన్న, బఠానీ, గుడ్డులోని పచ్చసొనతోనూ బాగానే లభిస్తుంది. క్యాన్సర్ కారకాలతో పోరాడే దీంతో రొమ్ముక్యాన్సర్ నుంచి 53% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.



ఆల్ఫా, బీటా కెరొటిన్లు: ఆల్ఫా కెరొటిన్లు క్యారెట్లలో చాలా ఎక్కువ. ఇవి గుమ్మడికాయలోనూ దండిగానే ఉంటాయి. ఇక బీటా కెరొటిన్లు ఆకుకూరలు, నారింజ పండ్లతో పుష్కలంగా లభిస్తాయి. బీటా కెరొటిన్లు ఒంట్లో విటమిన్ ఏ రూపంలోకి మారతాయి కూడా. ఊపిరితిత్తులు, కాలేయం, పెద్దపేగు, చర్మం వంటి వాటిల్లో కణితులు ఏర్పడకుండా చూడటంలో ఇది పాలు పంచుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఐసోథయోసైనేట్లు: ఇవి గంధకంతో కూడిన వృక్ష రసాయనాలు. పచ్చగోబీ, గోబీపువ్వు, క్యాబేజీ వంటి కూరగాయల్లో ఎక్కువగా ఉంటాయి. ఊపిరితిత్తులు, రొమ్ము, కాలేయం, అన్నవాహిక, జీర్ణాశయం, పేగుల్లో క్యాన్సర్లు రాకుండా కాపాడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

బీటా క్రిప్టోజాంతిన్: పొట్టుతీయని గోధుమ పిండి, నారింజ, బొప్పాయి, మామిడి, పుచ్చకాయ, పంపర పనస, ఎర్ర క్యాప్సికమ్ వంటి వాటితో ఇది లభిస్తుంది. విశృంఖల కణాలను తొలగించటం, క్యాన్సర్లు తలెత్తేలా చేసే ఎంజైమ్‌లను నియంత్రించటం వంటి పనుల్లో పాలు పంచుకుంటుంది.

ఫైటో-ఈస్ట్రోజెన్లు: సోయాబీన్స్, సోయా ఉత్పత్తులతో ఎక్కువగా లభించే ఇవి ఈస్ట్రోజెన్ హార్మోన్ల మాదిరిగానే పనిచేస్తాయి. క్యాన్సర్ కణాలు తమకుతాముగా చనిపోయేలా చేసే ఇవి రొమ్ము, ప్రోస్టేట్, ఎండోమెట్రియల్, థైరాయిడ్, చర్మ, మలద్వార క్యాన్సర్ల నివారణకు తోడ్పడుతున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి.


ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు: వాపు కారకాల అవసరం తీరిన తర్వాత వాటి స్థాయులను తగ్గించటంలో రిసాల్విన్లు బాగా ఉపయోగ పడతాయి. ఇవి ఒమేగా 3 కొవ్వు ఆమ్లాల నుంచే పుట్టుకొస్తాయి. మన శరీరం ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలను అంతగా తయారు చేసుకోలేదు. కాబట్టి వీటిని ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. బాదం, అక్రోట్ల వంటి గింజపప్పులతో పాటు చేపల వంటి వాటిల్లోనూ ఇవి ఎక్కువగా ఉంటాయి.



మందులతోనే సమస్య వస్తే..

అనారోగ్యం కారణంగా డాక్టర్ దగ్గరికి వెళ్తే ఆయన సలహా మేరకు ఇచ్చిన మందులు వేసుకుంటాం. సమస్య తగ్గిపోతుంది. అప్పుడు హాయిగా ఉంటుంది. ఇలా మందులు మనకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఎన్నెన్నో రోగాలను నయం చేస్తూ పూరట కలిగిస్తున్నాయి. అయితే వీటితో కలిగే ఇబ్బందులు ఉన్నాయి.. ప్రతి మందుతోనూ కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. మందులతో కలిగే ప్రయోజనాలతో పోలిస్తే ఈ దుష్ప్రభావాలతో తలెత్తే అనర్థాలు పెద్దగా ఇబ్బంది పెట్టేవి కాకపోవచ్చు. కానీ కొన్ని మందుల దుష్ప్రభావాలు.. ఆరోగ్యపరంగా, నిలకడను దెబ్బతీసి అనుకోని ప్రమాదాలను తెచ్చిపెట్టొచ్చు. కొన్ని మందులతో చూపు మారటం, తికమక, తల తేలిపోవటం, నిద్రమత్తు, చురుకుదనం తగ్గటం వంటివి తలెత్తుతాయి. ఇవన్నీ బ్యాలెన్స్ తప్పటానికి దారితీసేవే. ఇక కొన్ని మందులు లోపలి చెవినీ దెబ్బతీయొచ్చు. దీంతో తాత్కాలికంగా గానీ శాశ్వతంగా గానీ బ్యాలెన్స్ సమస్యలు వేధించొచ్చు. ఫలితంగా తూలి కింద పడిపోయే ముప్పు పెరుగుతుంది. ముఖ్యంగా.. కుంగుబాటు, ఆందోళన, అలర్జీ, అధిక రక్తపోటు, నిద్రలేమి, నొప్పి నివారణ మందులు వేసుకునేవారికి బ్యాలెన్స్ తప్పే ప్రమాదం ఎక్కువ. ఇలాంటి సమయాల్లో చాలామంది తమకు తామే మందులు వేసుకోవటం మానేస్తారు. ఇది ఎంతమాత్రమూ మంచిది కాదు. మందులు వేసుకోవటం ఆరంభించాక తూలిపోవటం వంటి లక్షణాలను గుర్తిస్తే వెంటనే డాక్టర్ దృష్టికి తీసుకెళ్లటం మంచిది. అవసరమైతే డాక్టర్ మందులు మార్చటమో, మోతాదు తగ్గించటమో చేస్తారు. దీంతో దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చు. మరోవైపు జబ్బులూ అదుపులో ఉంటాయి.

ఆలస్యంగా నిద్ర.. ఆయుక్షీణానికి దారి..



ఆలస్యం కొన్ని విషయాల్లో ముప్పును కొనితెస్తుంది..అని చెప్పటానికి ఇది ఒకటి. దైనందిన వ్యహారాల గురించి చెప్పినప్పటికీ ఈ మాట ఆరోగ్యానికి వర్తిస్తుంది. ఆలస్యంగా నిద్రపోయేవారి జీవనకాలం తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతుండటమే దీనికి నిదర్శనం. రాత్రిపూట త్వరగా పడుకొని, ఉదయం తొందరగా లేచేవారితో చూస్తే.. ఆలస్యంగా పడుకొనే వారికి ఆయుష్షు క్షీణించే ముప్పు 10% వరకు ఎక్కువవుతున్నట్టు బయటపడింది. ఆలస్యంగా పడుకునే అలవాటు గల 4.33 లక్షల మందిని పరిశీలించి పరిశోధకులు ఈ విషయాన్ని గుర్తించారు. ఆలస్యంగా పడుకునేవారిలో మధుమేహం, మానసిక సమస్యలే కాదు.. నాడీసంబంధ సమస్యలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. నిద్ర వేళలు మారిపోవటం వల్ల జీవగడియారం దెబ్బతింటుంది. ఫలితంగా గ్లూకోజు, జీవక్రియ కూడా అస్తవ్యస్తమవుతాయి. మానసిక ఒత్తిడి పెరిగిపోతుంది. ఒంట్లో వాపు ప్రక్రియ మొదలవుతుంది. పలు దీర్ఘకాల సమస్యలకు ఇదే మూలమని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఆలస్యంగా నిద్రపోయేవారిలో ప్రవర్తన, అలవాట్లు కూడా మారిపోవచ్చు. ఉదాహరణకు సమతులాహారం తీసుకోకపోవటం, జంక్‌ఫుడ్ తినటం వంటివి చేయొచ్చు. మద్యం, పొగ వంటి దురలవాట్లకూ బానిసలవ్వొచ్చు. ఇలాంటివన్నీ జీవనకాలం తగ్గిపోవటానికి దోహదం చేస్తుండొచ్చని పరిశోధకులు అనుమానిస్తున్నారు. కాబట్టి రాత్రిపూట త్వరగా పడుకొని, ఉదయం తొందరగా లేవటం అలవాటు చేసుకోవటం మంచిది. సమయానికి నిద్రపోయేలా చూసుకోవచ్చు. మానసిక ఒత్తిడినీ తగ్గించుకోవచ్చు. రాత్రిపూట టీవీలు, మొబైల్ ఫోన్ల వంటి వాటికి అతిగా అతుక్కుపోకుండా చూసుకోవటం మంచిది. అలాగే ఉదయం పూట పడకగదిలోకి వెలుతురు, ఎండ పడేలా చూసుకుంటే త్వరగా నిద్రలేవటానికి వీలుంటుంది.

హైబీపీ రాకుండా జాగ్రత్తలు..!

నేటి జీవనశైలి కారణంగానో, ఆహారం కారణంగానో ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది హైబీపీ బారిన పడుతున్నారు. ఈ సమస్య వల్ల అనేక మంది గుండె జబ్బులను కొని తెచ్చుకుంటున్నారు. హైబీపీతో సాధారణ జీవితం గడపలేకపోతున్నారు. ఎప్పుడు గుండె జబ్బు వస్తుందో తెలియని ఆందోళనకర పరిస్థితి నెలకొంది. అయితే హైబీపీ మన వరకు రాకుండా ముందుగానే కొన్ని జాగ్రత్తలను తీసుకుంటే హైబీపీ రాకుండా నియంత్రించవచ్చు. మరి అందుకు పాటించాల్సిన సూచనలను ఇప్పుడు తెలుసుకుందామా..!

* నిత్యం తీసుకునే ఆహారంలో ఉప్పు తక్కువగా ఉండేలా చూడాలి. రోజుకు 5 గ్రాముల కన్నా ఎక్కువ ఉప్పును వాడరాదు. ఉప్పు ఎక్కువగా తింటే అందులో ఉండే సోడియం హైబీపీ వచ్చేందుకు కారణమవుతుంది.

* ఫాస్ట్‌ఫుడ్స్ తినడం మానేయాలి. వీటిలో ఉప్పు అధిక మోతాదులో ఉంటుంది. అది మంచి కాదు.

* కొవ్వు పదార్థాలను అధికంగా తీసుకోవడం తగ్గించాలి. కొవ్వు పదార్థాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అది హైబీపీకి దారి తీస్తుంది. కనుక ఆ పదార్థాలను తీసుకోవడం మానేయాలి.

* పచ్చళ్లు, నూనెలో వేసి వేయించిన పదార్థాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలి.

* ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. అలాగే పండ్లు, కూరగాయలు, నట్స్, ఆరోగ్యకరమైన నూనెలను వాడాలి. పప్పులు, తృణ ధాన్యాలను తీసుకుంటే హైబీపీ రాకుండా చూసుకోవచ్చు. దీంతోపాటు నిత్యం వ్యాయామాలు, యోగా, ధ్యానం చేస్తే మరింత ఫలితం ఉంటుంది.



జామ ఆకులతో డయాబెటిస్‌కు చెక్..!

జామ పండ్లను తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. జామ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అనేక ఇతర పోషకాలు కూడా వాటిల్లో ఉంటాయి. దీంతో అనేక అనారోగ్య సమస్యల నుంచి మనం బయటపడవచ్చు. అయితే కేవలం జామపండ్లే కాదు జామ చెట్టు ఆకులు కూడా మన ఆరోగ్యం విషయంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. మరి జామ ఆకులతో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందామా..!



* జామ ఆకులు సూక్ష్మ జీవుల్ని నిరోధిస్తాయి. జామ ఆకులు నీటిలో ఉడకబెట్టి ఆ నీటిని తాగితే కడుపునొప్పి పోతుంది. విరేచనాలు త్వరగా తగ్గిపోతాయి. * జామ ఆకుల్ని తినటం వల్ల దంతాలకు ఆరోగ్యం. నోటిలోని చెడు బ్యాక్టీరియా నశిస్తుంది. నోటిలో ఉండే పొక్కులు పోతాయి. * ఈ ఆకుల్తో టీ చేసుకొని తాగితే చక్కని ఫలితం ఉంటుంది. రక్తంలో చక్కెర శాతం అధికం కాకుండా జామ ఆకులు నియంత్రిస్తాయి. * జామాకులతో చేసిన టీ తాగటం వల్ల శ్వాసకోశ సంబంధమైన సమస్యలు పోతాయి. దగ్గు తగ్గిపోతుంది. * ఈ ఆకుల్లో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ బి2 కణాల నిర్మాణంలో సహాయపడుతుంది. బి3, బి5, బి6 విటమిన్లు జామాకుల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ సౌందర్యానికి మేలు చేస్తాయి. * గుప్పెడు జామాకుల్ని లీటరు నీటిలో 20 నిమిషాల పాటు ఉడకబెట్టాలి. ఆ నీరు గోరువెచ్చగా అయిన తర్వాత జుట్టు కుదుళ్ల వరకూ అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల జుట్టు రాలిపోవటం లాంటి సమస్యలు తలెత్తవు. దీంతో పాటు జుట్టు కుదుళ్లు దృఢంగా తయారవుతాయి.





ఎస్ లక్ష్మీనారాయణ
డైరెక్టర్, రామయ్య కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్
దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్,
8885555202

ఖైతుల్‌మల్ శాఖ ఉద్దేశమేంటి?

- రాజధాని ఆగ్రా నుండి షాజహానాబాద్‌కు మార్చాడు.
- ఆరావళి పర్వత శ్రేణులకు, యమునా నదికి మధ్యలో ఎర్రకోటను దీనిని అనుకుని షాజహానాబాద్ నిర్మించాడు.
- షాజహానాబాద్‌లో రంగ్‌మహాల్ ముంతాజ్‌మహల్, దివాన్ – ఇ – ఆమ్ (చక్రవర్తి కొలువు దీరే సభ).
- దివాన్ – ఇ – ఖాస్ అంతరంగక సమావేశాల గది. దీనిని భూతల స్వర్గంగా పిలుస్తారు.
- నౌబత్ ఖానా – సంగీత విద్వాంసులు ఉండు భవనము. దీనిని కోటకు గుండెకాయగా పేర్కొంటారు.
- ఖాస్ మహల్ – చక్రవర్తి నివాస భవనము.
- షాజహాన్ ఆగ్రా కోటలో ముసల్మాన్ జర్జ్, మోతీ మసీద్‌ను నిర్మించాడు.
- మోతీమసీదును అక్బర్ నిర్మించగా, షాజహాన్ తీర్చిదిద్దాడు.
- ఇతనికి సూర్యోదయపు ఎర్రదనం, చంద్రోదయపు తెల్లదనం అంటే చాలా ఇష్టం.
- ఎరుపు రంగులో ఎర్రకోట, తెలుపులో తాజ్‌మహాల్‌ను నిర్మించాడు.
- ఎర్రకోటకు దక్షిణ దిశగా ఉన్న ద్వారమును 'ఢిల్లీ దర్వాజా' అని, పడమర దిశగా ఉన్న ద్వారమును లాహోర్ ద్వారం అని అంటారు.

లాహోర్ ద్వారమే ప్రధాన ముఖద్వారం

- మనం దేశంలో కెల్లా పెద్దదైన జవాన్‌నామ మసీదు (జామా మసీదు)ను ఢిల్లీలో 6 సంవత్సరాల కాలంలో 10 లక్షల రూపాయల ఖర్చుతో షాజహాన్ నిర్మించాడు.

తాజ్‌మహల్

- షాజహాన్ తన ప్రేమకు చిహ్నంగా ఆగ్రాలో యమునానది కుడివైపున (ఒడ్డున) తన భార్య పేరుతో తాజ్‌మహల్‌ను నిర్మించాడు.
- ముంతాజ్‌బేగం అసలు పేరు–అర్జుమంద బానుబేగంకు సంతానం–14.
- 1631లో ముంతాజ్‌బేగం గర్భకోశ వ్యాధితో మరణించగా 1632లో తాజ్‌మహల్ నిర్మాణమును ప్రారంభించి 22 సంవత్సరాల పాటు 2 కోట్ల వ్యయంతో ఈ కట్టడమును నిర్మించాడు.
- దీని ముఖ్య వాస్తు శిల్పి – ఉస్తాద్ – అహ్మద్‌లహరి – ఇషా.
- తాజ్‌మహల్‌లో పర్షియా, టర్కీ, అరబిక్ వాస్తుశైలులు మిళితమై ఉన్నాయి.
- భౌతిక సౌందర్యంతో భావదీపికలను పొదిగిపట్టుకుని మెరిసే సజీవ శిలగా తాజ్‌మహల్ గురించి ఎడ్విన్ అర్నాల్డ్ పేర్కొన్నాడు.
- ఇతడు నిర్మించిన నిర్మాణాలలో ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది – నెమలి సింహాసనం. 19 కోట్ల వ్యయంతో 7 సంవత్సరాలలో నిర్మించాడు. దీనిలో కోహినూర్ వజ్రమును పొదిగారు.

సాహిత్యం

- ఉపనిషత్తులు, రామాయణం, భగవద్గీతను పారశీకములలో అనువదించిన వాడు – దారాషికో.
- దారాషికో మజ్మ్ – ఉల్ – బహరైన్ అనే గ్రంథమును రాశాడు.
- షాజహాన్ ఆస్థాన కవి – జగన్నాథ పండితుడు ఇతడు రసగంగాధరము, గంగాలహరి అనే గ్రంథములను రాసినాడు.
- షాజహాన్ ఆస్థాన చిత్రకారుడు – అబ్దుల్ హమీద్ లహరీ. ఇతడు పాదుషానామ అనే గ్రంథమును రచించాడు. షాజహాన్ జాగీర్ధారీ పద్ధతిని, భూమి శిస్తు వేలం వేసే పద్ధతిని, నజర్ పద్ధతిని ప్రవేశపెట్టాడు.
- చక్రవర్తి కళాభిమానం ఫలితంగా ప్రజలపై పన్నుల భారం ఎక్కువ అయినది. రైతులు, కార్మికులు నిర్విరామంగా పనిచేసినా కూడా వారికి నిత్యావసర వస్తువులు సహితం కరువయ్యాయి. అని వాఖ్యనించింది – ఫ్రెంచ్ యాత్రికుడు బెర్నియర్.
- షాజహాన్ తన పెద్ద కుమార్తె జహనార వద్ద 1666 జనవరి 31న మరణించాడు.
- షాజహాన్ సమాది ఆగ్రాలో ఉంది.

ఔరంగజేబు (1685–1707)

- **బిరుదులు :** జిందాపీర్, అలంగీర్, ఘాజీ.
- భారతదేశంను సంపూర్ణ మొఘలు సార్వభౌమాధికారం కిందికి తెచ్చిన వారు – ఔరంగజేబు.
- ఔరంగజేబు చరిత్రను రాసినవారు – జాదూనాథ్ సర్కార్.
- 1618 నవంబర్ 3న దోహాద్ (ఉజ్జయిని)లో జన్మించాడు.
- 1634లో సూరత్, సుందర్, సుధాకర్ అనే ఏనుగుల పోటీలో గెలుపొంది 'బహదూర్' అనే బిరుదును పొందినాడు.
- ముంతాజ్‌బేగం 14 మంది సంతానంలో జీవించి ఉన్నవారు ఏడుగురు.
- **నలుగురు కుమారులు** : 1. దారాషికో – కాబుల్, కాందహార్‌లపై గవర్నర్‌గా ఉన్నప్పటికి తండ్రి చెంతనే ఉండేవాడు.

2. షాసుజా – బెంగాల్ పాలకుడు.
3. ఔరంగజేబు – దక్కన్ పాలకుడు.
4. మురాద్‌భక్ష్ – గుజరాత్ పాలకుడు.

- **ముగ్గురు కుమార్తెలు :**

1. జహనారా – పెద్ద కుమార్తె.
2. రోష్‌నారా – ఔరంగజేబు రాజుకావడానికి సహకరించిన ముఖ్యవ్యక్తి.
3. గౌరారా – చిన్న కుమార్తె.

- ఔరంగజేబు కాలంలో జరిగిన వారసత్వ యుద్ధం గురించి తెలుసుకోవడానికి ప్రధాన ఆధారగ్రంథం – బెర్నియర్ రాసిన travels in mougal empire.
- ఔరంగజేబు 'దారాషికో' హిందూమతాభిమాని అని, సింహాసనమునకు అనర్హుడని, తనకు రాజ్యం పట్ల కాంక్షలేదని ఇరువురి సోదరులకు లేఖలను రాసాడు.
- 1658 ఏప్రిల్‌లో జరిగిన ధర్మాత్ యుద్ధంలో దారాషికో పంపిన జశ్వంత్‌సింగ్ నాయకత్వంలోని సేనలను ఔరంగజేబు ఓడించి ఈ విజయానికి సూచనగా 'ఫతేబాద్' అనే నగరమును నిర్మించాడు.
- 1659లో సమూగర్ వద్ద దారాషికో ఓడిపోయి ఆఫ్ఘనిస్తాన్‌కు పారిపోగా దారాషికోకు 'మాలిక్‌జీవన్' ఆశ్రయం ఇచ్చి ఇతనిని ఔరంగజేబుకు పట్టించాడు.
- దారాషికో కుమారుడు సులేమాన్‌షికోకు 'పాస్తు' అనే గసగసాల రసంను ఇచ్చి చంపాడు.
- షాసుజా బర్మాకు పారిపోయి అరగామ్ వద్ద మరణించాడు.
- ఔరంగజేబు మురాద్‌భక్ష్‌కు మధురలో విషాహారంను పెట్టి తలనరికి చంపాడు.
- 1659 మే 15న నెమలి సింహాసనంపై కూర్చుని పట్టాభిషిక్తుడయినాడు.

మత సంస్కరణలు

- దారుల్ ఉల్ హార్బ్ (ముస్లిమేతరులు నివసించేదేశం)ను దారుల్ ఇస్లాంగా మార్చడానిక ప్రయత్నించాడు.
- దర్బారులో పర్షియా సంవత్సరాదిని, నౌరోజ్ పండుగను, హిందూ పండుగలు జరుపుకోవడం నిషేధించాడు.
- జెరోకా – ఇ – దర్శన్‌ను నిలిపివేసి దర్బార్‌లో ఖగోళశాస్త్రజ్ఞులను, సంగీత విద్వాంసులను, నాట్యగత్తెలను బహిష్కరించాడు. (అక్బర్ ప్రవేశపెట్టాడు)
- కేవలం హిందువులపై మాత్రమే దిగుమతి సుంకమును విధించాడు.
- ఔరంగజేబు అక్బర్ నిషేధించిన జిజియాపన్నును 1679లో తిరిగి విధించాడు.
- గవర్నర్‌లపై 'మొహతసిబ్'లు అనే మతాధికారులను నియమించాడు.
- రాజభాషగా అక్బర్ పర్షియాభాషను ప్రవేశపెట్టగా దాన్ని తొలగించి ఔరంగజేబు అరబిక్‌భాషను రాజభాషగా చేశాడు.
- వారసులు లేని హిందూచక్రవర్తుల రాజ్యాలను ఆక్రమించడానికి 'ఖైతుల్‌మల్' అనే ప్రత్యేక శాఖను ఏర్పాటు చేశాడు.
- ఇతని మత విధానానికి వ్యతిరేఖంగా జాట్లు, సత్‌నామిలు, సిక్కులు, రాజపుత్రుల తిరుగుబాటు చేశారు.
- కాశీవిశ్వేశ్వరాలయం, గుజరాత్‌లో సోమనాథ్ దేవాలయం, మధురలో కేశవాలయంలను ధ్వంసం చేశాడు.
- 9వ సిక్కుమత గురువైన 'గురుతేజ్ బహుదూర్‌సింగ్'ను ఇస్లాం మతాన్ని స్వీకరించమని ఒత్తిడి చేయగా, నిరాకరించడంతో 1675 డిసెంబర్‌లో ఉరితీశాడు.
- ఔరంగజేబు 1686లో బీజాపూర్‌ను, 1687లో గోల్కొండను ఆక్రమించాడు.
- ఔరంగజేబు గోల్కొండ సేనాని అయిన అబ్దుల్‌పానీకి లంచం ఇచ్చి తూర్పు ద్వార తలుపును తెరిపించాడు.
- 1707 ఫిబ్రవరిలో ఔరంగజేబు అహ్మద్‌నగర్‌లో మరణించాడు. ఇతని సమాధి ఔరంగాబాద్‌లో కలదు.

కడపటి మొఘల్ రాజులు (1707–1857)

- ఔరంగజేబు తర్వాత పాలనలోకి వచ్చినవాడు – మొదటి బహదూర్ షా (1707–12)
- అసలు పేరు – మౌజమ్ (ఔరంగజేబు 2వ కుమారుడు)
- ఇతని వజీరు – మునీమ్‌ఖాన్, మీర్‌భక్షి – జుల్ఫికర్‌ఖాన్, ఇతని సలహాపై మొదటి బహదూర్‌షా శంబూజీ భార్య ఏసుభాయి, కుమారుడు సాహులను విడుదల చేశాడు.
- మొదటి బహదూర్‌షా 10వ సిక్కుమత గురువు గురుగోవిందసింగ్‌తో ప్రథమంలో స్నేహంగా ఉండి సిక్కుల కీలక స్థావరమయిన లోహగడ్‌ను ఆక్రమించాడు.
- లోహగడ్ కోట నిర్మాత –బందా బహదూర్.
- **జహందర్ షా (1712–13) :** ఇతడు తన ఉంపుడు గత్తె 'లార్‌కుమారిని' పట్టపురాణిగా చేశాడు. ఇతనికి అశ్రద్ధ మనుష్యుడు అనిపేరు.
- **ఫరూక్షియర్ (1713–15):** ఇతడు హసన్‌అలీ హుస్సేన్ అలీ అనే సయ్యద్ సోదరుల సహాయంతో జహందర్‌షాను వధించి రాజ్యానికి వచ్చాడు.
- ఫరూక్ షియర్ 1717 ఫర్మానాను జారీ చేశాడు.
- **మహ్మద్ షా (1719–1748) :** ఇతనినే 'రంగేలి రాజా' అంటారు. ఇతని కాలంలోనే సయ్యద్ సోదరుల పతనం జరిగింది. 1739లో 'నాదిర్షా' దండయాత్ర జరిగింది.
- **నాదిర్షా (1738–39) :** ఇతనిని 'ఇరాన్ దేశపు నెపోలియన్' అంటారు.
- పర్షియాలో ఆఫ్ఘనీ పాలనను అంతంచేసి 'సఫలీ వంశస్థాపనను' ఏర్పాటు చేశాడు.
- ఇతని అసలు పేరు– నాదర్‌కాలీ.
- 1739లో భారత్‌పై దండెత్తి 'కార్నాల్ యుద్ధంలో' మొఘల్‌లను ఓడించి ఢిల్లీ ప్రవేశించి దివాన్ – ఇ –కాస్‌లో విడిదిచేయగా నాదిర్షా మరణించాడనే వదంతిలో పార్శీకసైన్యంపై మొఘల్‌సైన్యము దండెత్తి రాగా నాదిర్షా ఢిల్లీ నగరంను పూర్తిగా దోచుకున్నాడు.

కాంటాక్టులెన్సుతో నిద్రపోవడం మహా డేంజర్



కళ్లలోని కాంటాక్టు లెన్సులు తీసి వేయకుండా అలాగే నిద్ర పోవడం కంటి వ్యాధులు తీవ్రంగా ఏర్పడడానికి దోహదమవుతుందని చివరకు అంథత్వానికి దారి తీస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. జర్నల్ ఏనల్స్ ఆఫ్ ఎమెర్జెన్సీలో ప్రచురితమైన ఆరు నివేదికల బట్టి సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, లేదా కాంటాక్టు లెన్సులు ధరించడంలో సరైన జాగ్రత్తలు పాటించకపోవడం మైక్రోబియల్ కెరటిటిస్ వంటి వ్యాధులు కార్నియాకు సంక్రమిస్తాయని హెచ్చరించాయి. కాంటాక్టు లెన్సులతోనే నిద్రించడం చాలా రిస్కు అని అంటువ్యాధులు వస్తాయని, కొన్ని కేసుల్లో పెర్మనెంట్ డామేజి జరుగుతుందని అమెరికాకు చెందిన న్యూమెక్సికో యూనివర్శిటీ అసెస్టెంట్ ప్రొఫెసర్ ఫెమ్లింగ్ చెప్పారు. నిద్రలో మునిగినా లేక నిద్రలేమికి గురైనా కాంటాక్టు లెన్సులు తీయకుండా ఉంటే తీవ్ర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయని ఫెమ్లింగ్ చెప్పారు. ఒక కేసులో ఒక వ్యక్తి వారానికి మూడునాలుగు రోజులు కాంటాక్టు లెన్సు పెట్టుకుని పడుకుంటుండడం, స్విమ్మింగ్‌లో కూడా లెన్సు తీయకపోవడం తదితర కారణాల వల్ల కళ్లు ఎరుపెక్కి, కంటిచూపు మందగించడం ప్రారంభించింది. ఆ వ్యక్తి బ్యాక్టీరియా,ఫంగై మైక్రొబియల్ కెరటిటిస్ వ్యాధులకు చికిత్స తీసుకోవలసి వచ్చింది. మరో సంఘటన యవ్వనంలో ఉన్న ఒకామె ఏదో ఒక స్టోర్ నుంచి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తీసుకున్న కాంటాక్టు లెన్సులను పెట్టుకుని నిద్రపోవడంతో కార్నియల్ అల్సర్ కోరి తెచ్చుకుంది. దాంతో చూపు మసకబారింది. అవే లెన్సులను ఒక వ్యక్తి రెండు వారాల పాటు పెట్టుకోవడంతో పెర్ఫొరేటెడ్ కార్నియా, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్‌లకు గురికావలసి వచ్చింది. చివరకు తన కుడి కంటిని కాపాడుకోడానికి కన్ను మార్పు చేయక తప్పలేదు.. లెన్సులతో పడుకోవడం రిస్కుతో కూడుకున్నది. యువకులు, పెద్దలు వీటి వాడకంలో జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. **–మన తెలంగాణ/సైన్స్ విభాగం**

ఐరిష్ నేలలో సూపర్‌బగ్స్‌ను నిరోధించే బ్యాక్టీరియా

సూపర్ బగ్స్‌ను సంహరించే బ్యాక్టీరియాను తెగను పరిశోధకులు ఐరిష్ నేలలో కనుగొన్నారు. మందులకు లొంగని మొండి బ్యాక్టీరియాను సూపర్ బగ్స్ అంటారు. ప్రపంచ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు, అభివృద్ధికి ప్రమాదకరమైనవిగా సూపర్‌బగ్స్ ఈనాడు ప్రపంచంలో వర్ధిల్లుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆందోళన వెలిబుచ్చుతోంది. ఇప్పుడు కనుగొన్న బ్యాక్టీరియాను స్ట్రెప్టోమైసెస్ ఎస్‌పి మైరోఫోరియా గా వ్యవహరిస్తున్నారు. బ్రిటన్ లోని స్వాన్‌సీ యూనివర్శిటీ కి చెందిన పరిశోధక బృందం ఈ బ్యాక్టీరియాను కనుగొన గలిగారు. బోహో ఐలాండ్స్‌గా పేరుపడ్డ ఉత్తర ఐర్లాండ్ నేలను పరిశోధించారు. ఫెర్మనాగ్ ప్రాంతానికి చెందిన నేల ఈ పరిశోధనకు ఆధార మైంది. ఆ ప్రాంతమంతా ఆల్కలైన్ గడ్డినేల. ఈ నేల గాయాలను మాన్చే లక్షణాలు గల దిగా పేరొందింది. మొండి బ్యాక్టీరియాను ప్రతిఘటించే యాంటీబయోటిక్స్‌కు బదులుగా వేరే ప్రత్యామ్నాయం కోసం పరిశోధన సాగిస్తుండగా ఈ కొత్త ఆధారం లభించింది. ఈ అధ్యయనాన్ని ఇథనోఫార్మకాలజీ అని పేరుపెట్టారు. ప్రఖ్యాతి చెందిన యాంటీ బయోటిక్ స్ట్రెప్టోమైసెస్ వంటి యాంటీ బయోటిక్ ఉత్పత్తికి సంబంధించి పర్యావరణంలో ఎక్కడ అటువంటివి దొరుకుతాయో అని పరిశోధకులు దృష్టి కేంద్రీకరించారు. పరిశోధక బృందంలో ఒకరైన డాక్టర్ జెర్రీ క్విన్ గతంలో ఫెర్మెనాగ్ లోని బొహా ప్రాంత నివాసి. ఆ ప్రాంతం నేల గాయాలను మాన్చే లక్షణాలు కలిగినదిగా కొన్నేళ్ల నుంచి ఆయనకు తెలుసు. సంప్రదాయ వైద్య పద్ధతిలో ఈ నేల మట్టిని గుడ్డలో చుట్టి చాలా గాయాలకు ఇతర రుగ్మతలకు వినియోగిస్తుంటారు. పంటి నొప్పికి కూడా ఈ మట్టి వైద్యమే. గొంతు, మెడ ఇన్ఫెక్షన్లుకు కూడా ఈ మట్టినే వినియోగించడం పరిపాటి అయింది. 1500 సంవత్సరాల క్రితం ఈ నేలను డ్రూయి డ్ల ఆక్రమించారు. 4000 సంవత్సరాల క్రితం నియోలిథిక్ జనం ఆక్రమించారు. పరిశోధనలో ప్రధాన అంశాలు ఈ పరిశోధనలో ప్రధాన అంశాలు ఏమంటే కొత్తగా కనుగొన్న బ్యాక్టీరియా స్ట్రెప్టోమైసెస్ మందులను ప్రతిఘటించే మొండి బ్యాక్టీరియా రకాలు ఆరింటిలో నాలిగింటి పెరుగుదలను ఆపు చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. యాంటీబయోటిక్‌లను ప్రతిఘటించే ఈ నాలుగింటి పెరుగుదలను నిలుపు చేయగల స్ట్రెప్టోమైసెస్‌ను కనుగొనడం గొప్ప విప్లవాత్మక చర్యగా పరిశోధకులు పేర్కొన్నారు. కొత్త యాంటీ బయోటిక్స్ కోసం సాగుతున్న పరిశోధనలో గ్రామీణ, సంప్రదాయ మందులను కనుగొనడం ఎంతో విలువైనదిగా పరిశోధకులు వివరించారు. శాస్త్రవేత్తలు, చారిత్రక శాస్త్రవేత్తలు, పురావస్తు నిపుణలు వీరంతా ఈ పరిశోధనలో సహకరించారని తెలిపారు. **–సైన్స్ విభాగం**



కార్బన్ ఉద్గారాలను
శుభ్రం చేసే పౌడర్

కెనడా శాస్త్రవేత్తలు ఫ్యాక్టరీలు, పవర్‌ప్లాంట్ల నుంచి వెలువడే కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారాలను పట్టుకోగలిగే పౌడర్‌ను కనుగొన్నారు. ఈ ఉద్గారాలు వాతావరణంలోకి చేరక ముందే ఈ పౌడర్ వాటిని వడపోసి శుభ్రపర్చి కార్బన్‌డయాక్సైడ్‌ను తొలగిస్తుంది. సంప్రదాయ పద్ధతుల కన్నా రెట్టింపు ఫలితం వస్తుంది. వాటర్‌లూ యూనివర్శిటీ పరిశోధకులు ఈ పౌడర్‌ను తయారు చేశారు. రంధ్రాల సైజు, గాఢత తయారీలో నైపుణ్యం కలిగిన ఈ ప్రక్రియ నీటి వడపోతకు, శక్తి నిల్వ చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. **–సైన్స్ విభాగం**



కేవలం 'హ్యాపీ న్యూ ఇయర్' అని చెప్పుకోవడం వల్ల మన పాత, కొత్త సంవత్సరాలు ఆనందంతో నిండిపోవని మనందరికీ తెలుసు. అయినప్పటికీ ఆ ఆశతో జీవిస్తుంటాం. మరోసారి చెప్పాల్సిన అవసరం లేకపోయినా చెబుతున్నా. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.
–దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ

సినిమా

అభిమానుల్లో ఫుల్ జోష్

ప్రతియేటా కొత్త సంవత్సరం వేడుకల్లో టాలీవుడ్ ట్రీట్ తప్పనిసరి. ఈసారి కూడా సెలబ్రిటీలంతా కుటుంబ సమేతంగా డిసెంబర్ 31నాడు మిడ్‌నైట్ సెలబ్రేషన్స్‌తో చిలౌట్ చేశారు. కొందరు ఇళ్లలోనే ఈ వేడుకలు జరుపుకుంటే మరి కొందరు బంధు మిత్రులను ఇంటికి ఆహ్వానించి పార్టీలు చేసుకున్నారు. ఇంకొందరు విదేశాలకు వెళ్లి అక్కడ ఉన్న బంధుమిత్రులతో సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఇదిలాఉండగా కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల అభిమానుల కోసం విడుదలకు సిద్ధ మవుతున్న కొత్త సినిమాల పోస్టర్లను రిలీజ్ చేశారు ఫిల్మ్‌మేకర్స్.



రామ్‌చరణ్, ప్రశాంత్, ఆర్యన్ రాజేష్, రవివర్మ, మధునందన్, స్నేహ తదితరులు

మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'వినయ విధేయ రామ', సూపర్‌స్టార్ మహేష్‌బాబు 'మహర్షి' పోస్టర్లు అభిమానుల్లో ఫుల్ జోష్‌ను నింపాయి. తమ ఫేవరేట్ స్టార్లను చాలా కొత్త గెటప్పుల్లో చూశామని అభిమానులు మురిసిపోతున్నారు. ఇక 'వినయ విధేయ రామ' రెండు పోస్టర్లలో చరణ్ పక్కా ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించారు. ఓ పోస్టర్‌లో చరణ్ పంచె కట్టుతో తళుక్కుమన్నారు. ఈ సినిమాలోని తన కుటుంబ సభ్యులతో ఈ స్టార్ హీరో నడుస్తూ వస్తున్న ఫొటో అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోలో చరణ్ అన్నయ్యలు ప్రశాంత్, ఆర్యన్ రాజేష్, రవివర్మ, మధునందన్‌లతో పాటు వదినలు, పిల్లలు కూడా ఉన్నారు. ఇక మరో పోస్టర్‌లో చరణ్ ఓ గుడిలో గంట కొట్టించేందుకు హీరోయిన్ కియారా అద్వానీని తన భుజాలపై ఎక్కించుకునే సందర్భాన్ని చూపించిన తీరు అభిమానులకే కాదు ఫ్యామిలీకి సైతం బాగా కనెక్ట్ అయ్యేలా ఉంది. ఇక 'మహర్షి' పోస్టర్‌లో మహేష్ అల్ట్రా మోడ్రన్ సోగ్గాడిలా, శ్రీమంతుడిలా దర్శనమిచ్చి ఆకట్టుకున్నారు. ఇక ఈ సంక్రాంతి బరిలోనే విడుదలవుతున్న 'ఎన్టీఆర్ బయోపిక్' పోస్టర్లు ఆసక్తిని రేకెత్తించాయి. కుటుంబంతో కలిసి ఎన్టీఆర్, బసవతారకంల భోజనాల ఫొటో ప్రేక్షకులను మైమరపిస్తోంది. ప్రస్తుతం కళ్యాణ్ రామ్ నటిస్తున్న '118' పోస్టర్‌ను కూడా న్యూ ఇయర్ సందర్భంగా విడుదల చేశారు ఫిల్మ్‌మేకర్స్. గత ఏడాది ఈ కథానాయకుడిలో ఎంత మార్పు తెచ్చిందో చూశాం. '118' పోస్టర్‌లో ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు కళ్యాణ్‌రామ్. విక్టరీ వెంకటేశ్, వరుణ్‌తేజ్ కలిసి నటిస్తున్న మల్టీస్టారర్ 'ఎఫ్ 2' పాటలకు ఇప్పటికే మంచి స్పందన వచ్చింది. మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు కొత్త ఊపు తెచ్చారు. ఈ సినిమా కొత్త పోస్టర్‌ను కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని విడుదల చేశారు. బ్లాక్‌బస్టర్ మూవీ 'పిఎస్‌వి గరుడవేగ' తర్వాత డా.రాజశేఖర్ నటిస్తున్న చిత్రం 'కల్కి'. నూతన సంవత్సరం సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'అ' వంటి విలక్షణమైన చిత్రాన్ని తెరకెక్కించిన ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది.


కళ్యాణ్‌రామ్


వెంకటేష్, తమన్నా, వరుణ్‌తేజ్, మెహ్రీన్


బాలకృష్ణ, విద్యాబాలన్


రాజశేఖర్

అందరి దృష్టి వీరిపైనే..


ప్రభాస్


చిరంజీవి

పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి తెలుగువారంతా ఘన స్వాగతం పలికారు. కొత్త ఏడాది కూడా తెలుగు ఇండస్ట్రీ 3 హిట్లు 6 బ్లాక్ బస్టర్ హిట్స్‌తో దూసుకుపోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. అయితే ఎంత మంది స్టార్లు ఉన్నా ఈ ఏడాది మాత్రం అందరి దృష్టి మెగాస్టార్ చిరంజీవి, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్‌పైనే ఎక్కువగా ఉంది. వీరిద్దరూ గత సంవత్సరం తమ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాలేకపోయారు. 'ఖైదీ నంబర్ 150' సూపర్ హిట్ తర్వాత 'సైరా' మూవీ చేస్తున్నారు చిరంజీవి. ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ కోసం ఎక్కువ సమయాన్ని కేటాయించడం వల్ల గత సంవత్సరం ఈ సినిమా పూర్తికాలేదు. దీంతో మెగాస్టార్ సినిమా లేకుండానే 2018 సంవత్సరం వెళ్లిపోయింది. ఇప్పుడు 2019లో 'సైరా' సినిమాతో తన సత్తా ఏంటో చూపించాలని అనుకుంటున్నారు చిరంజీవి. ఇక బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ 'బాహుబలి' సిరీస్ తర్వాత చాలా గ్యాప్ తీసుకొని 'సాహో' మూవీ చేస్తున్నారు ప్రభాస్. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా అయిపోవచ్చింది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ ఏడాదే విడుదలకానుంది. 'సాహో' సినిమాతో మరో ఇండస్ట్రీ బ్లాక్‌బస్టర్‌పై కన్నేశారు ప్రభాస్. మరి గత ఏడాది కనిపించని చిరంజీవి, ప్రభాస్‌లు ఈ ఏడాదిలో ఏ రేంజ్‌లో హిట్స్ ఇస్తారో చూడాలి.

అది నా చేతిలో లేదు

పెళ్లి విషయం చర్చకు వచ్చినప్పుడు టాలీవుడ్ యంగ్ హీరోలందరికీ రానా, ప్రభాస్‌లు పెద్ద రిఫరెన్స్ పాయింట్స్ అయిపోయారు. వారితో పోల్చుకుంటే మా పెళ్లికి ఇంకా సమయం ఉందని మాట్లాడుతూ సమాధానం దాటేస్తుంటారు. వరుణ్‌తేజ్ కూడా అదే పనిచేశారు. అతని పెళ్లి గురించి ప్రశ్నిస్తే... రానా పెళ్లి గురించి మాట్లాడి తప్పుకున్నారు. ''నా పెళ్లికి తొందరేముంది. ఇంకా చాలా మంది సీనియర్ హీరోలున్నారు కదా. రానానే బెస్ట్ ఎగ్జాంపుల్. రానా పెళ్లయిన వెంటనే నేను కూడా పెళ్లి చేసుకుంటా''అని వరుణ్‌తేజ్ పేర్కొన్నారు. అయితే 'ఎఫ్2' సినిమా చేయడంతో తన మైండ్ సెట్ కాస్త మారిందని అంటున్నారు వరుణ్. ముందుగా మరో మూడేళ్ల వరకు పెళ్లి ప్రస్తావన తీసుకురావద్దని నాన్న (నాగబాబు)కు చెప్పానని, కానీ 'ఎఫ్2' సినిమా చేయడంతో పెళ్లి చేసుకోవాలని అనుకున్నానని చెప్పారు. అయితే వివాహం ఎప్పుడనేది తన చేతిలో లేదని అంటున్నారు వరుణ్.


వరుణ్‌తేజ్

25న 'మిస్టర్ మజ్ను'!


అఖిల్

అఖిల్ అక్కినేని హీరోగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి పతాకంపై 'తొలిప్రేమ' ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలో బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మజ్ను'. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసి జనవరి 25న ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించి విడుదలైన 'ఏమైనదో... ఏమైనదో... పలుకు మరచినట్టు పెదవికేమైనదో..' పాటకు చాలా మంచి స్పందన వస్తోంది. కాగా బుధవారం సాయంత్రం 6 గంటలకు నూతన సంవత్సరం కానుకగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేయనున్నారు. అఖిల్ అక్కినేని సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో నాగబాబు, ప్రియదర్శి, జయప్రకాష్, హైపర్ ఆది ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతంః తమన్, పాటలుః శ్రీమణి, సినిమాటోగ్రఫీః జార్జ్ సి.విలియమ్స్, ఎడిటింగ్ః నవీన్ నూలి, ఆర్ట్ః అవినాష్ కొల్లా, కొరియోగ్రఫీః శేఖర్.

హాఫ్ ఫొటోతో అదరగొట్టింది


లక్ష్మీరాయ్

నిగనిగలాడే మేని రంగు ఉండే మిల్కీ బ్యూటీల లిస్టులో లక్ష్మీరాయ్ పేరు తప్పనిసరిగా ఉంటుంది. తన అందచందాలతో మురిపించే ఈ బ్యూటీ 'సర్దార్ గబ్బర్‌సింగ్'లో ఐటమ్ గర్ల్‌గా అలరించింది. ఆతర్వాత 'ఖైదీ నంబర్ 150'లో రత్తాలుగా ఐటమ్‌సాంగ్ చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఈ అందాల భామ సోషల్ మీడియాలో నెటిజన్లను తన హాట్ ఫొటో షూట్లతో మైమరపిస్తోంది. డిసెంబర్ 31న తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఒక ఫొటోను పోస్ట్ చేసింది ఈ బ్యూటీ. హాఫ్ ఫొటోతో దర్శనమిచ్చి అలరించింది. ''నేను ఇలా 2018కి బై బై చెబుతున్నాను. ఈ ఏడాదికి ఇది నా లాస్ట్ పోస్ట్. 2019లో నేను ఫుల్ ఫొటోను పోస్ట్ చేస్తాను'' అని లక్ష్మీరాయ్ హామీ ఇచ్చింది. ఇక ఈ హాఫ్ ఫొటోలో ఈ భామ కొత్త అందాలతో ఆకట్టుకుంటోంది. ఇక సినిమాల విషయానికొస్తే లక్ష్మీరాయ్ 'వేర్ ఈజ్ ది వెంకటలక్ష్మి' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో కమేడియన్లు మధునందన్, ప్రవీణ్‌లు లీడ్ రోల్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

స్టైలిష్ విలన్‌గా జగపతిబాబు


జగపతిబాబు

ఒకప్పుడు ఫ్యామిలీ హీరోగా ఎన్నో సక్సెస్‌లు అందుకున్న జగపతిబాబు ఇప్పుడు విలన్ పాత్రల్లో నటిస్తూ చిత్ర పరిశ్రమలో తనకుంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. తెలుగులో ఇప్పటికే పలు చిత్రాల్లో విలన్ పాత్రలు చేసిన జగపతిబాబు మరోవైపు తమిళ సినిమాల్లో కూడా తన సత్తా చాటుతున్నారు. తమిళంలో ఇప్పటికే పలు చిత్రాల్లో నటించి మెప్పించిన ఆయన తాజాగా అజిత్ హీరోగా తెరకెక్కిన 'విశ్వాసం' చిత్రంలో విలన్‌గా నటించారు. భారీ అంచనాలున్న ఈ చిత్రం ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. అజిత్ లుక్ చాలా రొటీన్‌గా ఉందని... విలన్ పాత్రలో నటించిన జగపతిబాబు లుక్ మాత్రం చాలా బాగుందనే టాక్ వచ్చింది. ఈ చిత్రంలో జగపతిబాబు స్టైలిష్ విలన్‌గా కనిపించబోతున్నారు. ఏ పాత్ర పోషించినా అందులో పూర్తిగా లీనం కావడంతో పాటు లుక్‌పరంగా కూడా వావ్ అనిపించేలా ఈ విలక్షణ నటుడు ఉంటారనే ప్రశంసలు వస్తున్నాయి. 'విశ్వాసం' చిత్రం సక్సెస్ అయితే జగపతిబాబు తమిళ్‌లో స్టార్ విలన్ కావడం ఖాయమని అంటున్నారు కోలీవుడ్ సినీ విశ్లేషకులు.

నోరా డ్యాన్సింగ్ విన్యాసాలు


నోరా ఫతేహి

కొత్త సంవత్సరం వేడుకలు కొందరికి ఆటవిడుపు అయితే కొందరు సెలబ్రిటీలకు భారీగా ఆర్జించుకునే సీజన్. డిసెంబర్ 31 రాత్రి మిడ్‌నైట్ ఈవెంట్స్‌తో పలువురు హాట్ బ్యూటీలు భారీగానే సంపాదించుకున్నారు. ఒక్కో ఈవెంట్‌కు కొందరు లక్షల్లో తీసుకుంటే మరికొందరు కోట్లు వసూలు చేసిన కథానాయికలు కూడా ఉన్నారు. ఇక 'బాహుబలి'లో మనోహరి... పాటతో మురిపించిన ఐటమ్‌గర్ల్ నోరా ఫతేహి కోల్‌కతాలో తన డ్యాన్స్ షోతో అదరగొట్టింది. అక్కడి యూత్ నోరా డ్యాన్సింగ్ విన్యాసాలకు స్పెల్ బౌండ్ అయిపోయారట. ఆ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. ఇక 'స్టార్ స్క్రీన్ అవార్డ్స్' వేడుకల్లో నోరా ఫతేహి స్పెషల్ డ్యాన్సింగ్ ట్రీట్‌ను డిసెంబర్ 31 రాత్రి స్టార్ టివిలో ప్రసారం చేశారు. ఇందులో 'దిల్‌బర్...' పాట హైలైట్‌గా నిలిచింది.

హైదరాబాద్ జోన్
నెక్, చికెన్ ధరలు రూపాయల్లో
టోకు గుడ్లు రూ. 439
రిటైల్ గుడ్లు రూ. 5.00
ఫారమ్ కోడి రూ. 92
డ్రెస్డ్ స్కిన్ చికెన్ రూ. 165
స్కిన్‌లెస్ రూ. 188
Vencobb FRESH CHICKEN

వాహనాల సేల్స్ అంతంతే

- డిసెంబర్‌లో మందగించిన విక్రయాలు
- తగ్గిన మారుతీ, టాటా మోటార్స్ కార్ల అమ్మకాలు



న్యూఢిల్లీ: నగదు లభ్యత సమస్యలు, కనిష్ట స్థాయి కొనుగోలు సెంటిమెంట్ వెరసి గతేడాది డిసెంబర్‌లో వాహన విక్రయాలు మిశ్రమంగా ఉన్నాయి. ప్యాసింజర్ వాహనాల విభాగంలో మార్కెట్ లీడర్ అయిన మారుతీ సుజుకీ ఇండియా అమ్మకాల వృద్ధి డిసెంబర్‌లో 1,19,804 యూనిట్లుగా ఉంది. 2017 ఇదే సమయంలో మారుతీ విక్రయాలు 1,18,560 యూనిట్లుగా ఉన్నాయి. అంటే మారుతీ సేల్స్ అంతంత మాత్రంగానే నమోదైనాయి. చిన్న కార్ల తయారీలోనూ దిగ్గజం అయిన మారుతీ తన పాపులర్ కార్లు వాగనర్, స్విఫ్ట్, బాలెనో, డిజైల్ వంటి కార్ల సేల్స్‌ను పెంచుకోలేకపోయింది. ఏడాది–ఏడాది ఆధారంగా చూస్తే మినీ సెగ్మెంట్ అమ్మకాలు 14 శాతం డౌన్ అవ్వగా, కాంపాక్ట్ సెగ్మెంట్‌లోనూ ఏడాది–ఏడాది ఆధారంగా చూస్తే 4 శాతం తగ్గుముఖం పట్టాయి.

టాటా మోటార్స్ 1 శాతం వృద్ధి



నెక్సన్ తయారీ సంస్థ టాటా మోటార్స్ కూడా 1 శాతం వృద్ధినే చూపింది. డిసెంబర్‌లో 14,260 యూనిట్లు సేల్ చేయగా, 2017 డిసెంబర్‌లో 14,180 యూనిట్ల సేల్స్ ఉన్నాయి.

మహీంద్రా సేల్స్ డౌన్

మహీంద్రా అండ్ మహీంద్రా కూడా 3 శాతం క్షీణతను చూపింది. గత నెలలో మహీంద్రా సేల్స్ 15,091 యూనిట్లుగా ఉండగా, 2017 డిసెంబర్‌లో 15,543 యూనిట్లుగా ఉన్నాయి.

గ్రామీణ డిమాండ్

డిసెంబర్‌లో నగదు లభ్యత, కొనుగోళ్లపై ఆసక్తి లేకపోవడం వంటి అంశాలు దేశీయ మార్కెట్‌కు సమస్యగా మారాయని, పంటు సాగు సీజన్ కారమంగా నాలుగో త్రైమాసికంలో గ్రామీణ డిమాండ్ పెరిగే అవకాశముందని, ఫిబ్రవరిలో కొత్త ఎక్స్‌యువి300 లాంఛ్ కానుందని ఎం అండ్ ఎం ప్రెసిడెంట్(ఆటోమోటివ్ సెక్టార్) రాజన్ వధేరా అన్నారు.



హుందయ్, హోండా కార్స్, టొయొటా

ప్రత్యర్థి కంపెనీలతో పోలిస్తే హుందయ్ మోటార్ ఇండియా, హోండా కార్స్ ఇండియా, టొయొటా కిర్లోస్కర్ మోటార్ సంస్థలు గత నెలలో మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. క్రెటా తయారీ సంస్థ హుందయ్ మోటార్ ఇండియా 5 శాతం వృద్ధిని నమోదు చేసింది. డిసెంబర్‌లో 42,093 యూనిట్లను విక్రయించగా, 2017 డిసెంబర్‌లో 40,158 యూనిట్లు సేల్ అయ్యాయి. అదే విధంగా హోండా కార్స్ ఇండియా 4 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ సంస్థ సేల్స్ 12,642 యూనిట్ల నుంచి 13,139 యూనిట్లకు పెరిగాయి. టొయొటా రెండంకెల వృద్ధిని చూపింది. 10,793 యూనిట్ల నుంచి 11,830 యూనిట్లకు పెరిగి 10 శాతం వృద్ధిని నమోదు చేసింది.

ద్విచక్ర వాహన అమ్మకాలు

ద్విచక్ర వాహన విభాగంలో హీరో మోటోకార్ప్, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్స్ ఇండియా, బజాజ్ ఆటో అమ్మకాలు బుధవారం వెలువడే అవకాశముంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు 14 శాతం తగ్గాయి. 65,367 యూనిట్లు నుంచి 56,026 యూనిట్లకు క్షీణించాయి.

తగ్గిన జిఎస్‌టి వసూళ్లు

- డిసెంబర్‌లో వసూలైంది రూ.94,726 కోట్లే



న్యూఢిల్లీ: గతేడాది డిసెంబర్‌లో జిఎస్‌టి(వస్తు, సేవల పన్ను) వసూళ్లు తగ్గాయి. రూ.94,726 కోట్లు మాత్రమే జిఎస్‌టి వసూళ్లు నమోదవగా, అంతకుముందు నవంబర్‌లో రూ.97,637 కోట్లు వచ్చాయి. ఈమేరకు మంగళవారం ఆర్థిక మంత్రిత్వశాఖ ఈ గణాంకాలను వెల్లడించింది. 2018 డిసెంబర్ 30 నాటికి సేల్స్ రిటర్న్‌లు లేదా జిఎస్‌టిఆర్–3బి దాఖలు చేసిన మొత్తం సంఖ్య 72.44 లక్షలకు చేరింది. ఆగస్టు–సెప్టెంబర్ కాలానికిగాను రాష్ట్రాల విడుదల చేసిన నష్టపరిహారం రూ.11,922 కోట్లుగా ఉంది. మొత్తం వసూలైన రూ.94,726 కోట్లలో కేంద్ర జిఎస్‌టి(సి–జిఎస్‌టి) వసూళ్లు రూ.16,442 కోట్లు, రాష్ట్ర జిఎస్‌టి(ఎస్–జిఎస్‌టి) రూ.22,459 కోట్లు, ఉమ్మడి జిఎస్‌టి(ఐ–జిఎస్‌టి) రూ.47,936 కోట్లు, సెస్ రూ.7,888 కోట్లు ఉన్నాయి. రెగ్యులర్ సెటిల్మెంట్ ప్రకారంగా ఉమ్మడి జిఎస్‌టి నుంచి సి–జిఎస్‌టికి రూ.18,409 కోట్లు, ఎస్–జిఎస్‌టికి రూ.14,793 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రెగ్యులర్ సెటిల్మెంట్ తర్వాత డిసెంబర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలతో మొత్తం ఆర్జించిన ఆధాయం సి–జిఎస్‌టికి రూ.43,851 కోట్లు, ఎస్–జిఎస్‌టికి రూ.46,252 కోట్లు ఉన్నట్టు మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఏప్రిల్‌లో జిఎస్‌టి వసూళ్లు రూ.1.03 లక్షల కోట్లు, మే నెలలో రూ.94,016 కోట్లు, జూన్‌లో రూ.95,610 కోట్లు, జూలైలో రూ.96,483 కోట్లు, ఆగస్టులో రూ.93,960 కోట్లు, సెప్టెంబర్‌లో రూ.94,442 కోట్లు, అక్టోబర్‌లో రూ.1,00,710 కోట్లు, నవంబర్‌లో రూ.97,637 కోట్లుగా ఉన్నాయి.

అమల్లోకి వచ్చిన కొత్త జిఎస్‌టి రేట్లు

దాదాపు 23 వస్తు, సేవలపై తగ్గించిన జిఎస్‌టి రేట్లు కొత్త సంవత్సరం 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. డిసెంబర్ 22న జరిగిన జిఎస్‌టి మండలిలో 23 రకాల వస్తువులపై జిఎస్‌టి శ్లాబులను తగ్గించారు. తాజాగా ఈ కొత్త రేట్లు అమల్లోకి రావడంతో సామాన్యుడికి కొంత ఊరట కల్గనుంది. ప్రజలకు అవసరమైన పలు వస్తు సేవల రేట్లు తగ్గనున్నాయి. పన్ను తగ్గింపుతో సినిమాటికెట్లు, టీవీలు, మానిటర్లు, పవర్‌బ్యాంకులు, నిలవచేసిన కూరగాయలు ఇకపై చౌకగా లభిస్తాయి. పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన జాబితాలో కప్పీలు, ట్రాన్స్‌మిషన్ షాఫ్ట్, పునర్వినియోగ టైర్లు, లిథియం అయాన్ పవర్ బ్యాంకులు, డిజిటల్ కెమెరాలు, వీడియో కెమెరా రికార్డర్‌లు, వీడియో గేమ్ పరికరాలు వంటివి ఉన్నాయి. దివ్యాంగుల ఉపకరణాలపై ప్రస్తుతం అమలవుతున్న పన్నును 28 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. సరకు రవాణా వాహనాల థర్డ్ పార్టీ బీమా ప్రీమియాన్ని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఊత కర్ర, ఫ్లైయాష్ ఇటుకలు, సహజ బెరడు, చలువరాళ్లను 5 శాతం శ్లాబులోకి మార్పు చేశారు. పుణ్యక్షేత్రాలకు ప్రభుత్వం సమకూర్చే నాన్‌షెడ్యూల్డ్, చార్టర్డ్ విమానాల సేవలపై 5 శాతం జిఎస్‌టి వర్తిస్తుంది. పునర్వినియోగ ఇంధన ఉపకరణాలు, వాటి తయారీపై కూడా 5 శాతం పన్ను విధించారు.

యాక్సిస్ సిఎండిగా అమితాబ్ చౌదరి

రిటైర్ అయిన శిఖా శర్మ



న్యూఢిల్లీ: యాక్సిస్ బ్యాంక్ సిఎండి శిఖా శర్మ సోమవారం రిటైర్ కావడంతో తరువాత రోజు కొత్త సిఎండిగా అమితాబ్ చౌదరి బాధ్యతలు చేపట్టారు. శిఖా శర్మ డిసెంబరు 31నుంచి బాధ్యతలనుంచి తప్పుకున్నారు. 2019 జనవరి 1 సిఇఒ, ఎండిగా అమితాబ్ వ్యవహరిస్తారని యాక్సిస్ బ్యాంకు బిఎస్‌ఇ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2019 జనవరి 1 నుంచి 2021 డిసెంబరు 31 వరకు మూడేళ్లపాటు ఆయన పదవీకాలంలో కొనసాగనున్నారు. 1987లో బ్యాంక్ ఆఫ్ అమెరికాలో కేరియర్ మొదలు పెట్టిన చౌదరి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌కు సిఎండిగా పని చేశారు. కాగా 2018 మే నాటికి మూడవసారి బ్యాంకు సిఎండిగా శిఖా శర్మ పదవీ కాలం ముగియగా, నాలుగవసారి కూడా ఎండిగా నియమించాలని యాక్సిస్ బ్యాంకు బోర్డు నిర్ణయించింది. అయితే ఆర్‌బిఐ వ్యతిరేకించడంతో 2018 డిసెంబరు 31 నుంచి బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్టు 2018 ఏప్రిల్‌లో శిఖాశర్మ ప్రకటించారు. అయితే సిఎండిగా యాక్సిస్ బ్యాంకు అమితాబ్ చౌదరిని గత ఏడాది సెప్టెంబరులో ప్రకటించిన సంగతి తెలిసిందే.



బిఎస్ఎన్ఎల్ నూతన టారిఫ్‌లను, ప్యాకేజీలను వెల్లడిస్తున్న చీఫ్ జనరల్ మేనేజర్ వి సుందర్

బిఎస్ఎన్ఎల్ కొత్త ఆఫర్లు

మన తెలంగాణ / హైదరాబాద్ : నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని తెలంగాణ సర్కిల్ బిఎస్ఎన్ఎల్ విభాగం లాండ్‌లైన్, మొబైల్ (ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్), బ్రాడ్‌బ్యాండ్ తదితర అంశాల్లో నూతన ప్యాకేజీలను, టారిఫ్‌ను ప్రకటించింది. సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ వి.సుందర్ అధ్యక్షతన నగరంలో మంగళవారం ఆ సంస్థ అధికారులు మీడియాకు వివరించారు. 'వార్షిక', 'వార్షిక ప్లస్', తదితర ప్రీపెయిడ్ ప్యాకేజీలతో పాటు బ్రాడ్‌బ్యాండ్ కోంబో (డొమెస్టిక్), ఎఫ్‌టిటిహెచ్, అపరిమిత ఆఫర్లను కూడా ప్రకటించారు. సమీప భవిష్యత్తులో అన్ని జిల్లా కేంద్రాల్లో ఫోర్ జి సేవలను విస్తరింపజేస్తామని, ఇందుకోసం రూ. 123 కోట్లను ఖర్చు చేయనున్నామని, చాలా చోట్ల ప్రస్తుతం ఉన్న టు జి, త్రీ జి నెట్‌వర్క్‌ను మెరుగుపర్చి ఫోర్ జికి మారుస్తామని చీఫ్ జనరల్ మేనేజర్ సుందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.01 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఉన్నాయని, గతేడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు సుమారు 9.69 లక్షల కొత్త కనెక్షన్లను ఇచ్చామని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని మొత్తం మొబైల్ నెట్‌వర్క్‌లో బిఎస్ఎన్ఎల్ వాటా 11.70%గా ఉన్నట్లు ఆయన వివరించారు.

పేటీఎం బ్యాంక్ మళ్లీ ప్రారంభం

అనుమతి ఇచ్చిన ఆర్‌బిఐ

Paytm Payments Bank

న్యూఢిల్లీ: కొత్త సంవత్సరం 2019లో పేమెంట్ సేవల సంస్థ పేటీఎం పేమెంట్స్ బ్యాంకు సేవలను ప్రారంభించనుంది. గతేడాది నిలిచిపోయిన వ్యాపారాన్ని మళ్లీ ప్రారంభించుకునేందుకు ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్) నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. పేటీఎం బ్యాంకులో కెవైసి నిబంధనలు ఉల్లంఘనల ఆరోపణలతో గత ఏడాది జూన్ 20 నుంచి కొత్త కస్టమర్లను నమోదును ఆర్‌బిఐ నిలిపివేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా పేటిఎం బ్యాంక్ ఇకపై ఇ–వాలెట్లు, కొత్త కొస్టమర్ల నమోదుకు అనుమతి లభించినట్టయింది. ఆర్‌బిఐ అనుమతితో తన బ్యాంకింగ్ సేవలను మరింత మెరుగుపరచడానికి సంబంధిత వినియోగదారుల కెవైసి ప్రాసెస్‌ను ప్రారంభించాలని పేటీఎం యోచిస్తోంది. అలాగే బ్యాంక్ సిఇఒ రేణు సత్తిని తొలగించి, కొత్త సిఇఒ, ఎండిగా సతీష్ గుప్తాను నియమించింది.

ఏడు కెమెరాలతో నోకియా ఫోన్



న్యూఢిల్లీ: హెచ్ఎండి గ్లోబల్‌కు చెందిన నోకియా తాజాగా ఏడు కెమెరాలతో 'నోకియా 9 ప్యూర్ వ్యూ' పేరిట స్మార్ట్‌ఫోన్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తెస్తోంది. తాజాగా లీకైన వివరాల ప్రకారం ఫోన్ వెనుక 5 కెమెరాలు, ముందు రెండు కెమెరాలు ఉంటాయని తెలుస్తోంది. మొత్తం 7 కెమెరాలతో ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూపొందించింది. దీంతో ఇది ప్రపంచంలోనే తొలి ఫోన్ అవుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నోకియా 9 ప్యూర్ వ్యూ పేరుతో, ప్యూర్ డిస్ ప్లే ప్యానెల్‌తో తీసుకొస్తున్నఈ ఫోన్‌లో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి.

స్టాక్ మార్కెట్

ఈ రోజు మార్కెట్ ముగింపు		మార్పు	%
సెన్సెక్స్	36,254.57	186.24	(0.52%)
నిఫ్టీ	10,910.10	47.55	(0.44%)

బులియన్



బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22 క్యారట్	24 క్యారట్	మార్పు(%)
చెన్నై	30210	32310.16	0.13%
ముంబై	30650	32780.75	0.03%
ఢిల్లీ	30800	32941.18	0%
కోల్‌కతా	31260	33433.16	0%
కేరళ	29300	31336.90	0.51%
బెంగళూరు	29680	31743.32	0.1%
హైదరాబాద్	30210	32310.16	0.13%
గల్ఫ్	135.81	145.25	0.52%

వెండి ధర (రూ./ కిలో)

చెన్నై	₹ 41463.00
ముంబై	₹ 41463.00
ఢిల్లీ	₹ 41463.00
కోల్‌కతా	₹ 41463.00
హైదరాబాద్	₹ 41463.00



మరోసారి తగ్గిన పెట్రో ధరలు



న్యూఢిల్లీ: కొత్త సంవత్సరం వాహన వినియోగదారులకు శుభవార్త. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతుండటంతో దేశీయంగా ఇంధన ధరలు కూడా దిగివస్తున్నాయి. 2019 తొలిరోజున కూడా ఇంధన ధరలు 20 పైసలు మేరకు తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 19 పైసలు తగ్గి రూ.68.65గా ఉంది. లీటర్ డీజిల్ ధర కూడా 20 పైసలు తగ్గి 62.66గా ఉంది. గత మూడు నెలల్లో పెట్రోలు ధర మొత్తంగా రూ.15 తగ్గింది. తాజా తగ్గింపుతో ఆర్థిక రాజధాని ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ.74.30, కోల్‌కతాలో రూ. 70.78, చెన్నైలో రూ. 71.22, హైదరాబాద్‌లో రూ. 72.82గా ఉంది. ఇక డీజిల్ ధర ముంబైలో లీటర్‌కు రూ. 65.56, కోల్‌కతాలో రూ. 64.42, చెన్నైలో రూ. 66.15, హైదరాబాద్‌లో రూ. 68.11గా ఉంది. రూపాయి పతనం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడంతో గతేడాది ఆగస్టు–సెప్టెంబరు కాలంలో పైపైకి ఎగశాయి. ఆ తర్వాత నుంచి ఇంధన ధరలు అక్టోబరు 18 నుంచి తగ్గుముఖం పట్టాయి.

14.7 శాతం తగ్గిన ఎటిఎఫ్ ధర

విమాన ఇంధనం ఎటిఎఫ్(ఏవియేషన్ టర్బైన్ ఫ్యుయెల్) ధర కూడా 14.7 శాతం తగ్గింది. అంతర్జాతీయంగా చమురు ధరలు దిగిరావడం విమాన ఇంధనానికి కూడా కలిసివచ్చింది. ఎటిఎఫ్ కిలో లీటర్ ధర రూ.9,990 తగ్గడంతో(14.7 శాతం) రూ.58,060.97 కు చేరింది. ఈమేరకు ప్రభుత్వరంగ ఆయిల్ సంస్థలు ప్రకటించాయి.

లాభాలతో 2019కి స్వాగతం

- తొలుత తడబడినా ఆఖరి సమయంలో జోరు
- 186 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్



ముంబై : గత ఏడాది ఫ్లాట్‌గా వీడ్కోలు పలికి మార్కెట్ సూచీలు 2019 తొలి రోజు ఎట్టకేలకు లాభాలతో శుభారంభాన్ని ఇచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలతో ఉదయం మార్కెట్లు నష్టాలతోనే కనిపించినా.. ఆఖరి గంటలో అనూహ్యంగా లాభాలవైపు సూచీలు దూసుకెళ్లాయి. చివరి సమయంలో కొనుగోళ్ల జోరుతో సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా, నిఫ్టీ మళ్లీ 10,900 పాయింట్ల స్థాయిని దాటింది. అయితే మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 186 పాయింట్లు లాభపడి 36,254 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 48 పాయింట్ల లాభంతో 10,910 వద్ద ముగిసింది. ఐటి, ఆటోమొబైల్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో ఆరంభ ట్రేడింగ్‌లో మార్కెట్లు కాస్త తడబడ్డాయి. ఒక దశలో భారీ నష్టాల్లో సాగాయి. అయితే చివరి గంటల్లో బ్యాంకింగ్, రియల్టీ షేర్లలో కొనుగోళ్ల అండతో సూచీలు కోలుకుని లాభాల బాట పట్టాయి. ప్రధానంగా హెచ్‌డిఎఫ్‌సి, ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, భారత్ పెట్రోలియం, భారతీ ఇన్‌ఫ్రాటెల్ షేర్లు లాభపడ్డాయి. మరోవైపు ఎం అండ్ ఎం, హిందాల్కో, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హిందుస్థాన్ యునిలివర్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ షేర్లు నష్టపోయాయి.

రియల్టీ, పిఎస్‌యు బ్యాంక్స్

రియల్టీ, పిఎస్‌యు బ్యాంక్స్ స్టాక్స్ కొనుగోళ్లు మార్కెట్లను లాభాలవైపు నడిపించాయి. ఎన్ఎస్ఇలో రియల్టీ 2.25 శాతం, పిఎస్‌యు బ్యాంక్స్ 1.6 శాతం మేరకు పెరిగాయి. ప్రైవేటు బ్యాంక్స్ 0.65 శాతం పుంజుకోగా, మెటల్, ఆటో 0.6 శాతం, ఎఫ్ఎంసిజి 0.4 శాతం మేరకు బలహీనపడ్డాయి. నిఫ్టీ దిగ్గజాలలో ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎస్‌బిఐ, బిపిసిఎల్, ఇన్‌ఫ్రాటెల్, హెచ్‌పిసిఎల్, యస్ బ్యాంక్, యాక్సిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ 31.2 శాతం మధ్య ఎగశాయి. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పుంజుకుంది. ట్రేడైన మొత్తం షేర్లలో 1,442 లాభపడగా, 1,106 షేర్లు నష్టాలతో ముగిశాయి. సోమవారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పిఐలు) రూ. 327 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. మరోవైపు దేశీ ఫండ్స్(డిఐఐలు) రూ. 322 కోట్లను ఇన్వెస్ట్ చేశారు.

టాప్ గెయినర్స్ (+)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	లాభం%
భారతీ ఎయిటెల్	322.00	313.30	319.50	312.50	7.00	2.24
హెచ్‌డిఎఫ్‌సి	2,014.70	1,954.50	2,009.00	1,968.35	40.65	2.07
హెచ్‌పిసిఎల్	258.35	252.50	256.70	253.25	3.45	1.36
యస్ బ్యాంక్	185.90	181.00	184.25	181.80	2.45	1.35
భారతీ ఇన్‌ఫ్రాటెల్	263.50	257.80	262.25	259.00	3.25	1.25
ఎస్‌బిఐ	300.70	293.85	299.60	295.90	3.70	1.25
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్	2,151.00	2,105.60	2,148.10	2,121.70	26.40	1.24
బిపిసిఎల్	369.30	360.00	367.20	362.75	4.45	1.23
యాక్సిస్ బ్యాంక్	630.20	621.90	627.30	619.90	7.40	1.19
ఐసిఐసిఐ బ్యాంక్	364.80	356.40	363.75	360.15	3.60	1.00

టాప్ లూజర్స్ (-)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	నష్టం%
ఎం అండ్ ఎం	805.85	771.30	773.35	803.85	30.50	3.79
హిందల్కో	225.75	221.60	222.75	226.20	3.45	1.53
విప్రో	332.75	325.40	326.65	330.85	4.20	1.27
ఇండియాబుల్స్	852.60	838.05	844.75	853.85	9.10	1.07
హెచ్‌యుఎల్	1,824.80	1,798.35	1,801.10	1,819.65	18.55	1.02
టాటా స్టీల్	524.50	513.55	515.75	521.05	5.30	1.02
ఒఎన్‌జిసి	150.10	148.00	148.50	149.90	1.40	0.93
జెఎస్‌డబ్ల్యూ స్టీల్	308.90	302.50	303.95	306.75	2.80	0.91
యుపిఎల్	765.70	746.50	753.50	758.25	4.75	0.63
టెక్‌మహీంద్ర	721.45	715.00	719.10	723.15	4.05	0.56

మాట నిలబెట్టుకోకుంటే మూల్యం తప్పదు

అమెరికాకు ఉత్తర కొరియా అధినేత కిమ్ హెచ్చరిక



సియోల్: నూతన సంవత్సరం సందర్భంగా ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ అమెరికాకు తాజా హెచ్చరికలు జారీచేశారు. అమెరికాతో సుహృద్భావ సంబంధాలను తాము కోరుకుంటున్నప్పటికీ యావత్ ప్రపంచం ముందు చేసిన వాగ్దానాలను అమెరికా నెరవేర్చని పక్షంలో అందుకు తగిన పర్యవసానాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండక తప్పదని కిమ్ మంగళవారం హెచ్చరించారు. ఐక్యరాజ్యసమితి కూడా ఉత్తర కొరియాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని అమెరికాపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తెలిపింది. మంగళవారం ఉత్తర కొరియా ప్రజలనుద్దేశించి కిమ్ ప్రసంగిస్తూ యావత్ ప్రపంచం ముందు చేసిన వాగ్దానాలను అమెరికా నెరవేర్చకుండా తమపై ఆంక్షలు, ఒత్తిళ్లు కొనసాగాలని పట్టుబడితే తమ దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవడానికి కొత్త దారిని పరిశీలించక తప్పదని అన్నారు. అమెరికా, ఉత్తర కొరియా మధ్య దౌత్యపరమైన సయోధ్య కుదిరిన దాదాపు ఏడాది తర్వాత కిమ్ నుండి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. గత జూన్‌లో సింగపూర్‌లో సమావేశమైన కిమ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉత్తర కొరియలో అణ్వస్త్ర నిరాయుధీకరణకు సంబంధించి ఒక ఒప్పందంపై సంతకం చేశారు. కాగా, ట్రంప్‌ను మరోసారి కలుసుకోవడానికి తాను సిద్ధమని, అంతర్జాతీయ సమాజం హర్షించే విధంగా తమ దేశం తీసుకున్న చర్యలను ట్రంప్ ముందు ఉంచుతామని కిమ్ చెప్పారు.

బాలీవుడ్ నటుడు ఖాదర్‌ఖాన్ కన్నుమూత



టోరంటో: ప్రముఖ బాలీవుడ్ నటుడు, రచయిత ఖాదర్ ఖాన్ సోమవారం సాయంత్రం కెనడాలో కన్నుమూశారు. 81 సంవత్సరాల ఖాదర్ ఖాన్ గత కొంతకాలంగా కెనడాలోని ఒక ఆస్పత్రిలో శ్వాసకోశ సంబంధ వ్యాధికి చికిత్స పొందుతున్నారు. కెనడా కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 6 గంటలకు ఖాదర్ ఖాన్ కన్నుమూసినట్లు ఆయన కుమారుడు సర్ఫరాజ్ నిర్ధారించారు. తమ కుటుంబ సభ్యులంతా కెనడాలోనే నివసిస్తున్నందున ఖాదర్ ఖాన్ అంత్యక్రియలను అక్కడే నిర్వహించనున్నట్లు సర్ఫరాజ్ చెప్పారు. 198090 దశకాలలో నటుడిగా, రచయితగా ఖాదర్ ఖాన్ బాలీవుడ్‌లో ఒక వెలుగు వెలిగారు. 300కు పైగా చిత్రాలలో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించిన ఖాన్ 250కు పైగా చిత్రాలకు డైలాగ్ రైటర్‌గా పనిచేశారు. నాటి బాలీవుడ్ దిగ్గర్శకులు మన్మోహన్ దేశాయ్, ప్రకాశ్ మెహ్రా చిత్రాలకు ఆయన అత్యధికంగా పనిచేశారు. దేశాయ్‌కు చెందిన ధరమ్ వీర్, గంగా జమున సరస్వతి, కూలీ, దేశ్ ప్రేమీ, సుహాగ్, పర్వరిష్, అమర్ అక్బర్ ఆంటోని, మెహ్రాకు చెందిన జ్వాలాముఖి, షరాబీ, లావారిస్, ముకద్దర్ కా సికందర్ తదితర చిత్రాలకు ఆయన మాటల రచయితగా పనిచేశారు. వీటిలో చాలా చిత్రాలలో అమితాబ్ బచ్చన్ కథానాయకుడిగా నటించడం విశేషం. ఖాన్ మృతి పట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోడీ, పలువురు కేంద్ర మంత్రులు సంతాపం వ్యక్తం చేశారు.

పొలం మధ్యన గొడవ...

మంబాపూర్‌లో టిఆర్‌ఎస్ నేత హత్య



మన తెలంగాణ/పెద్దేముల్ : పొలం మధ్య జరిగిన గొడవలో టిఆర్‌ఎస్ నేత హత్యకు గురైన సంఘటన వికారాబాద్ జిల్లా పెదేముల్ మండల పరిధి మంబాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న తాండూరు డిఎస్‌పి రామచంద్రుడు, రూరల్ సిఐ ఉపేందర్, పెద్దేముల్ ఎస్‌ఐలు ఘటన స్థలాన్ని వెంటనే చేరుకుని పరిశీలించారు. మంబాపూర్ గ్రామానికి చెందిన టిఆర్‌ఎస్ నేత ప్రసాద్‌రావు(55) అదే గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, శివారెడ్డిల మధ్యన పొలం వద్ద గొడవ జరిగిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రసాద్‌రావు తన పొలంతో మంగళవారం బోరు డ్రిలింగ్ చేస్తున్నారు. అదే సమయంలో పక్క పొలానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, శివారెడ్డి, అంజిల్‌రెడ్డి తదితరులు మీరు బోరు వేయడం ద్వారా తమ పొలంలోని బోరు బావిలో నీరు తగ్గుతుందని ప్రసాద్‌రావుతో గొడవకు దిగారు. వారి మధ్య మాటమాట పెరిగి దాడికి పాలుపడినట్లు తెలిపారు. ఈ దాడిలో ప్రసాద్‌రావు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారుతెలిపారు.

పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తా

రాజకీయ ఎంట్రీపై ప్రకాశ్ రాజ్ ప్రకటన



చెన్నై: విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ నూతన సంవత్సరం నాడు తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు.' అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ మద్దతుతో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నేను స్వతంత్రంగా పోటీ చేయబోతున్నాను. ఏ నియోజకవర్గంనుంచి పోటీ చేసేది త్వరలో వెల్లడిస్తాను' అని ట్వీట్ చేశారు. వివిధ అంశాలపై నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ప్రకాశ్ రాజ్ నిశిత విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. తన స్నేహితురాలు, కన్నడ పాత్రికేయురాలు గౌరీ లంకేశ్ హత్యానంతరం ఆయన తన విమర్శలకు మరింత పదును పెట్టారు. 2017 సెప్టెంబర్‌లో జరిగిన గౌరీ లంకేశ్ హత్య వెనుక హిందూ అతివాదుల హస్తం ఉందన్న ఆరోపణలున్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని తాను విమర్శిస్తున్నందుకు బాలీవుడ్ నిర్మాతలు తనకు అవకాశాలు ఇవ్వడం లేదని ప్రకాశ్‌రాజ్ ఇంతకు ముందు ఆరోపించిన విషయం తెలిసిందే. రజనీకాంత్, కమలహాసన్‌ల తర్వాత దక్షిణాదినుంచి రాజకీయాల్లో ప్రవేశిస్తున్న తాజా నటుడు ప్రకాశ్‌రాజ్ కావడం గమనార్హం. ప్రకాశ్‌రాజ్ తన రాజకీయ ప్రవేశం గురించి ట్విట్టర్‌లో ప్రకటించగానే చాలా మంది సానుకూలంగా స్పందించారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశం విజయవంతం కావాలని ఆశిస్తూ రీ ట్వీట్లు చేశారు.

కులపోళ్లు ఫస్ట్.. ఆ తర్వాతే మిగతావాళ్లు

రాజస్థాన్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్య


ఆల్వార్: అధికారాన్ని చేపట్టిన కొద్ది రోజుల్లోనే రాజస్థాన్‌లో ఒక మహిళా మంత్రి తన నిజ స్వరూపాన్ని చాటుకున్నారు. తన తొలి ప్రాధాన్యం తన కులానికి సేవ చేయడమేనని, ఆ తర్వాతే సమాజమంటూ వివాదాస్పద ప్రకటన చేశారు రాజస్థాన్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి మమతా భూపేష్. ఆల్వార్‌లో ఒక కార్యక్రమం లో మాట్లాడుతూ, "నా మొదటి పని నా కులం వారికి సేవ చేయడం. సమాజానికి, ఇతరుల సంగతి తర్వాత" అని ఆమె అన్నారు. అయితే, అశోక్ గెహ్లాట్ మంత్రివర్గం బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ఇలా వివాదంలో చిక్కుకోవడం విశేషం. మంత్రి వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి.

భారత్, పాక్ మధ్య ఖైదీ వివరాలు మార్పిడి

న్యూఢిల్లీ: తమ జైళ్లలో పొరుగుదేశం ఖైదీలు ఎందరున్నారో వారి వివరాలతో కూడిన జాబితాలను భారత, పాకిస్థాన్‌లు పరస్పరం మార్చుకున్నాయి. భారత జైళ్లలో పాకిస్థాన్‌కు చెందిన సాధారణ ఖైదీలు, మత్స్యకారులు ఎందరున్నారు, అలాగే పాక్ జైళ్లలో భారత ఖైదీలు ఎందరున్నారు అనే వివరాలు అనే సమాచారం తెలుసుకునేందుకు ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుంది. భారత్ జైళ్లలో 249 మంది పాకిస్థానీ సాధారణ ఖైదీలు, 98 మంది మత్స్యకారులు ఉన్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఇఏ) పాకిస్థాన్‌కు తెలిపింది. ఇండియాకు చెందిన 54 మంది సాధారణ ఖైదీలు, 483 మత్స్యకారులు తమ జైళ్లలో ఉన్నారని పాకిస్థాన్ వెల్లడించింది. 2008లో రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంలోని అంశాల ప్రకారం ఏటా జనవరి 1న, జూలై 1న ఖైదీల వివరాల జాబితాలు భారత్, పాక్‌లు మార్చుకుంటున్నాయి. సాధారణ ఖైదీల్ని, గల్లంతైన భారత రక్షణ సిబ్బందిని త్వరగా విడుదల చేసి భారత్‌కు పంపాలని ఎంఇఏ పాకిస్థాన్‌కు విజ్ఞప్తి చేసింది.

ఆర్‌ఆర్‌ఆర్‌తో రియల్

- ఊపందుకున్న రియల్‌ఎస్టేట్
- రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ విల్లాలు, అపార్ట్‌మెంట్లు
- గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణానికి డెవలపర్ల ప్రణాళికలు
- భూ సేకరణకు త్వరలో నోటిఫికేషన్
- పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ కంపెనీల ఆసక్తి



మన తెలంగాణ/హైదరాబాద్ : రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం సూచనప్రాయంగా ఆమోదం తెలపడంతో ఈ రహదారికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో రియల్ బూమ్‌కు అవకాశాలు పెరుగుతున్నాయి. రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు సమాచారం. గతంలో ఓఆర్‌ఆర్ (ఔటర్ రింగు రోడ్డు)ను హెచ్‌ఎండిఏ అభివృద్ధి చేస్తున్న క్రమంలో భూ సేకరణకు సంబంధించి కొన్ని ఇబ్బందులు తలెత్తినా చివరకు అధిగమించింది. మెట్రోరైలుకు సంబంధించి భూసేకరణ చేసేటప్పుడు సైతం రైతుల నుంచి కొంత వ్యతిరేకత వచ్చింది. నిర్వాసితులకు భూమి విలువతో పాటు మెట్రో రైల్వే స్టేషన్‌ల దగ్గర వ్యాపారం చేసుకోవడానికి వ్యాపార సముదాయాల్లో కొంతభాగాన్ని కేటాయించే విధానాన్ని రూపొందించడంతో పరిష్కారమైంది. రీజనల్ రింగ్‌రోడ్డు భూ సేకరణ విషయంలో కూడా అదే విధానాన్ని పాటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు అధికారుల సమాచారం. మొత్తం రింగ్‌రోడ్డు ప్రాజెక్టు వ్యయం రూ.12 వేల కోట్లు కాగా అందులో భూ సేకరణకు రూ.3 వేల కోట్లు, ప్రాజెక్టు నిర్మాణానికి రూ.9 వేల కోట్లను కేటాయించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ భూసేకరణలో సగం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. మొత్తం 338 కి.మీల ఆర్‌ఆర్‌ఆర్ (రీజనల్ రింగ్‌రోడ్డు)ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎక్స్‌ప్రెస్ హైవేగా నిర్మించి 6 వరుసలుగా దీనిని అభివృద్ధి కానుంది.

పెద్ద ఎత్తున పెరిగిన భూమి ధరలు

ఆర్‌ఆర్‌ఆర్‌తో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి మరింత జోష్ వస్తుందని రియల్టర్లు భావిస్తున్నారు. ప్రముఖ రియల్ కంపెనీలు రీజనల్ రింగ్ రోడ్డు చుట్టూ విల్లాలు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలను నిర్మించాలన్న ఆలోచనతో ఉన్నారు. అప్పుడే ఆర్‌ఆర్‌ఆర్ వచ్చే ప్రాంతాల్లో కొత్త వెంచర్ల ఏర్పాటుకు డెవలపర్లు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ పరిసర గ్రామాల్లో భూమి ధరలు ఇప్పటికే గణనీయంగా పెరిగినట్టు రియల్‌ఎస్టేట్ సంస్థలు పేర్కొంటున్నాయి.

శాటిలైట్ టౌన్‌షిప్‌లుగా

హైదరాబాద్‌కు 50 నుంచి 60 కి.మీ దూరంలో 338 కిలోమీటర్ల రీజనల్ రింగ్‌రోడ్డులో 152 కి.మీ. తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్ మీదు గా ఉంటుంది. మిగిలిన 186 కి.మీ చౌటుప్పల్, యాచారం, కడ్తాల్, షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి, కంది వరకు ఉంటుంది. తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలు, 125 గ్రామాల మీదుగా ఇది నిర్మాణం కానుంది. ఆర్‌ఆర్‌ఆర్ కోసం 11 వేల ఎకరాల భూమి అవసరం కానుండగా దీనికి అంచనా వ్యయం 12 వేల కోట్ల రూపాయలు.

రియల్ ఎస్టేట్ సంస్థల ఆసక్తి

ట్రిపుల్ ఆర్ పూర్తయ్యే నాటికి శాటిలైట్ టౌన్‌షిప్‌లుగా సంగారెడ్డి, షాద్‌నగర్, చేవెళ్ల, చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్, తూప్రాన్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆలోచనతో ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ రియల్ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఔటర్ రింగ్‌రోడ్డు చుట్టుపక్కల ధరలతో పోలిస్తే ప్రస్తుతం ప్రతిపాదిత ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల భూముల ధరలు మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తికి అందుబాటులోనే ఉన్నాయి. పదేళ్ల క్రితం ప్రతిపాదించిన ఓఆర్‌ఆర్ నిర్మాణ సమయంలో స్థలాలు కొనలేని పెట్టుబడిదారులు, సామాన్యులకు రీజనల్ రింగ్ రోడ్డు రూపంలో మరొక అవకాశం వచ్చిందని రియల్టర్లు పేర్కొంటున్నారు. ట్రిపుల్ ఆర్ చుట్టూ రూ.30 లక్షల మధ్య దొరికే అవకాశం ఉంది. జాతీయ, రాష్ట్ర రహదారులు ఉన్న చోట మాత్రం భూముల ధరలు ఇంతకన్నా ఎక్కువగా ఉన్నాయి.

ఎన్‌హెచ్ 7, 9, 202 హైవేల అనుసంధానం మరింత సులువు

ఈ రహదారి వలన ఎన్‌హెచ్ 7, 9, 202 హైవేల అనుసంధానం మరింత సులువు కానున్న నేపథ్యంలో రీజనల్ రింగ్‌రోడ్డుపై అందరికీ ఆసక్తి పెరిగింది. దీంతోపాటు ట్రాఫిక్ రద్దీకి చెక్ పెట్టవచ్చన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అందులో భాగంగానే వీలైనంత త్వరగా భూ సేకరణ జరపాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్టు సమాచారం. రీజనల్ రింగ్‌రోడ్డు నుంచి ఔటర్‌ను కలుపుతూ దాదాపు 25 స్పైనల్ రోడ్డులను వేయనున్నట్టు అధికారులు తెలిపారు.

రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశం



ఔటర్ ఏర్పాటుతో రియల్‌ఎస్టేట్ రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. కేంద్రం ఇప్పటికే ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు వలన భూముల ధరలు అమాం తం పెరగనున్నాయి. ఈ నిర్మా ణం వలన రియల్‌ఎస్టేట్ రంగం లో పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్, యాచారం, కడ్తా ల్, షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి, కంది చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇప్పటికే భూముల ధరలు పెరిగాయి. భూ సేకరణతోపాటు విడతల వారీగా జరగనున్న నిర్మాణాల అనంతరం భూముల ధరలకు రెక్కలు వస్తాయి. రీజనల్ రింగ్ రోడ్డు వలన ట్రాఫిక్ సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చు. ప్రభుత్వ నిర్ణయం హర్షించదగినది. దీనివల్ల మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.

గుమ్మి రాంరెడ్డి, (సిఎండీ ఏఆర్‌కె (గ్రూపు), క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు

సంక్రాంతికి ప్రత్యేక రైళ్ళు



మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైలు సర్వీసులను నిర్వహించనుంది. సంక్రాంతి పండుగ కోసం వివిధ ప్రాంతాలకు, వారివారి స్వస్థలాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉండడంతో ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి కాకినాడ, నర్సాపూర్, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు రైలు సర్వీసులను నడపడంతో పాటు తిరుగు ప్రయాణంలో కూడా ఇదే రూట్‌లలో నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

సికింద్రాబాద్ నుంచి కాకినాడ : ఈ నెల 13, 20వ తేదీల్లో నిర్వహించే ఈ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్‌లో ఉదయం 9.45 గంటలకు బయలుదేరి అదే రోజు సా యంత్రం 7.30 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. రెండు ఎసి టు టయర్, ఒక ఎసి త్రి టయర్‌తో పాటు ఎనిమిది స్లిపర్ కోచ్‌లు, ఆరు జనరల్ బోగీలుండే ఈ ఎక్స్‌ప్రెస్ కాజీపేట, ఖమ్మం, రాయన్‌పాడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారాపూడి, సామర్లకోట మీదుగా బయలుదేరుతుంది.

కాకినాడ టు సికింద్రాబాద్: ఈ నెల 16వ తేదీన నడిచే ఈ రైలు కాకినాడలో రాత్రి 8.45 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 6.45 గంటలకు సికింద్రాబాద్ చేరుకు ంటుంది. ఒక ఎసి టు టయర్, నాలుగు ఎసి త్రి టయర్‌తో పాటు పది స్లిపర్ కోచ్‌లు, ఆరు జనరల్ బోగీలుండే ఈ ఎక్స్‌ప్రెస్ సామర్లకోట, ద్వారాపూడి, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు. రాయన్‌పాడు, ఖమ్మం, కాజీపేట మీదుగా బయలుదేరుతుంది.

కాకినాడ టౌన్ టు సికింద్రాబాద్ సువిధ స్పెషల్ ట్రైన్: ఈ నెల 16, 17, 18వ తేదీల్లో నడిచే ఈ రైలు కాకినాడటౌన్‌లో రాత్రి 9.50 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 7.40 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. దీంతో పాటు ఈ నెల 17, 20వ తేదీల్లో కాకినాడ టౌన్‌లో రాత్రి 10.10 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 8.50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ నెల 20వ తేదీన కాకినాడ టౌన్‌లో 11.15 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 9.40 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఒక ఎసి టు టయర్, ఒక ఎసి త్రి టయర్, ఒక ఎసి చైర్ కార్‌తో పాటు పది స్లిపర్ కోచ్‌లు, మూడు జనరల్ బోగీలుండే ఈ ఎక్స్‌ప్రెస్ సామర్లకోట, ద్వారాపూడి, రాజమండ్రి,నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు. రాయన్‌పాడు, ఖమ్మం, కాజీపేట మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

నర్సాపూర్ టు సికింద్రాబాద్ సువిధ స్పెషల్ ట్రైన్ : ఈ నెల 18, 19వ తేదీల్లో నర్సాపూర్‌లో సాయంత్రం ఆరు గంటకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం నాలుగు గంటల కు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అదేవిధంగా ఈనెల 20న నర్సాపూర్‌లో రాత్రి 10.05 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 8.45 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, పిడుగురాళ్ల, నల్గొండ స్టేషన్ల మీదుగా బయలుదేరుతాయి. ఎసి టు, త్రి, చైర్ బోగీలు ఒక్కొటిగా ఉండడంతోపాటు స్లీపర్, జనరల్ సెకండ్‌క్లాస్ బోగీలుంటాయి.

విజయవాడ టు సికింద్రాబాద్ సువిధ స్పెషల్ ట్రైన్ : ఈ నెల 17వ తేదీన విజయవాడలో 23.40 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 5.55 గంటలకు సికింద్రా బాద్ చేరుకుంటుంది. ఒక ఎసి టు టయర్, మూడు ఎసి త్రి టయర్, ఏడు స్లీపర్ క్లాస్‌లు, ఐదు జనరల్ సెకండ్ క్లాస్ బోగీలతో ఈ ఎక్స్‌ప్రెస్ ఖమ్మం, కాజీపేట స్టేషన్ల మీదుగా సాగుతుంది.

విశాఖపట్నం టు సికింద్రాబాద్ టు విశాఖపట్నం వారాంతపు ప్రత్యేక రైళ్లు: ఈ రైలు ప్రతి మంగళవారం జనవరి 8, 15, 25, 29 ఫిబ్రవరి 5, 12, 19, 26 మార్చి 5, 12, 19, 26 తేదీల్లో విశాఖపట్నంలో రాత్రి 11 గంటలకు బయలుదేరి తర్వాత రోజు మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి బుధవారం జనవరి 2, 9, 16, 23, 30 ఫిబ్రవరి 6, 13, 20, 27 మార్చి 6, 13, 20, 27తేదీల్లో సికింద్రాబాద్‌లో సాయంత్రం 4:30 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 4:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఎసి టు, త్రి టయర్లతో పాటు స్లీపర్, జనరల్ సెకండ్ బోగీలతో దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, తాడే పల్లిగూడెం, ఏలూరు, రాయన్‌పాడు, ఖమ్మం, కాజీపేట స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

దళితుల ఓటు బ్యాంకుపై బిజెపి నజర్

ఢిల్లీ సభకు మూడు వేల కిలోల కిచిడి

న్యూఢిల్లీ : దళితుల ఓటు బ్యాంకుపై బిజెపి కన్నేసింది. దళితులను తమవైపు తిప్పుకోవడానికి ఆ పార్టీ ముమ్మర ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ఢిల్లీలో ఆదివారం నిర్వహించనున్న బిజెపి మహాసంఘం సభలో 3వేల కిలోల కిచిడిని వండనున్నారు. ఇందుకు మూడు లక్షల స్థానిక దళిత కుటుంబాల నుంచి బిజెపి ఢిల్లీ ఎస్‌సి మోర్చా సభ్యులు కిచిడికి కావాల్సిన బియ్యం, పప్పు తదితర పదార్థాలను సేకరించారు. రాంలీలా మైదానంలో ఈ కిచిడిని వండనున్నారు. ''ఇప్పటికే రెండు లక్షల దళిత కుటుంబాలు మా వైపు ఉన్నాయి. వచ్చే రోజుల్లో మూడు లక్షల కుటుంబాలకు తమ పార్టీ వైపు తిప్పుకోవడం వల్ల 90శాతం మేర లక్ష్యాన్ని చేరుకుంటాము. మూడు వేల కిలోల కిచిడి వంటతో వరల్డ్ రికార్డు సాధించడంతో పాటు గిన్నీస్ రికార్డుకు దగ్గరలోనే ఉంటాము'' అని ఢిల్లీ బిజెపి ఎస్‌సి మోర్చా అధ్యక్షులు మోహన్‌లాల్ గిహర తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రిత్వశాఖ సంజీవ్ కపూర్ ఆధ్వర్యాన 2017 నవంబర్‌లో జరిగిన దేశీయ వరల్డ్ ఫుడ్ ఉత్సవంలో వండిన 918.8కిలోల కిచిడి ప్రస్తుతం వరల్డ్ రికార్డుగా ఉందని గిహర పేర్కొన్నారు. అయితే, బిజెపి సభ పిలుపు మేరకు విష్ణు మనోహర్ బృందం ఒకే దశలో 3వేల కిలోల కిచిడిని వంట చేయనుందని, ఈ సభకు 50 వేల మంది ప్రజలు హాజరవుతారని చెప్పారు. ఢిల్లీలో దళితవర్గానికి చేరువ కావడానికే బిజెపి అధ్యక్షులు అమిత్ షా ఈ సభను నిర్వహించనున్నారు.

సియాచిన్ సైనికులకు నిత్య స్నాన భాగ్యం

న్యూఢిల్లీ: మనమంటే రోజూ స్నానం చేస్తాం కానీ, కొన్ని ప్రాంతాల్లో నివసించే వారికి స్నానం చేయడం ఒక విలాసవంతమైన విషయం. భారత్..చైనా సరిహద్దుల్లో ఉన్న సియాచిన్ గ్లేషియర్ రంగంలో కాపలా కాసేందుకు నియమింపబడిన సైనికులకు డెయిలీ బాత్ నిజంగా ఒక విలాసమే. వాళ్లు అక్కడ మూడు నెలలపాటు ఉండాల్సి వస్తుంది. ఆ సమయంలో వాళ్లు స్నానానికి నోచుకోరు. 21,700 అడుగుల ఎత్తున సైనిక శిబిరాలు ఉండే ఆ ప్రాంతంలో నీళ్లు దొరకవు. పైగా ఉష్ణోగ్రత మైనస్ 60 డిగ్రీలకు పడిపోతుంది. ప్రతి ఏటా నిర్ణీత వ్యవధిలో అంటే మూడు నెలలపాటు అక్కడ పనిచేసే దాదాపు 3,000 మంది సైనికులకు త్వరలోనే రోజూ స్నానంచేసే భాగ్యం కలగబోతోంది. దేశీయంగా రూపొందించిన నీటిరహిత శరీరారోగ్య సంరక్షణ ఉత్పత్తుల్ని త్వరలోనే అక్కడి సైనికులకు సరఫరా చేస్తారు. చైనాతో వివాదాస్పదమైన సరిహద్దుపై కాపలాకు సైనికుల్ని నియమించే కోల్‌కతా కేంద్రంగా పనిచేస్తున్న తూర్పు ప్రాంత కమాండ్ ఆ వాటర్‌లెస్ బాత్ ప్రొడక్ట్స్ పరీక్షించి, వాటిని సమకూర్చేందుకు ఆర్డర్లు ఇచ్చిందని ఇద్దరు అధికారులు తెలిపారు. ఈశాన్య ప్రాంతంలో ఈ ఉత్పత్తులు బాగా పనిచేశాయని తెలియడంతో తూర్పు ప్రాంత కమాండ్ కూడా వాటిని వాడేందుకు నిర్ణయించింది. సియాచిన్ గ్లేషియర్‌లో 80 శాతం సైనిక శిబిరాలు 16 వేల అడుగుల ఎత్తులో ఉన్నాయి. మిగిలినవి 21,753 అడుగుల ఎత్తులో ఉన్నాయి. ఆయా స్థావరాల్లో పనిచేసే సైనికులకు ఈ ఉత్పత్తులు అందుతాయి.

ప్రాజెక్టుల పురోగతిపై ప్రభుత్వానికి నివేదిక

- ప్రాజెక్టులను పరిశీలించిన రిటైర్డ్ ఇంజినీర్ల బృందం
- పాలమూరు, రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పనులపై సంతృప్తి



మన తెలంగాణ/నాగర్‌కర్నూల్ ప్రతినిధి/కొల్లాపూర్ : ప్రాజెక్టుల పురోగతి, ప్రస్తుతం ప్రాజెక్టులకు అవసరమైన అంశాల గురించి ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో నివేదిక అందిస్తామని ప్రాజెక్టుల సందర్శనకు వచ్చిన బృందంలోని రిటైర్డ్ చీఫ్ ఇంజనీయర్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో జరుగుతున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. బుధవారం ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పనులు, డిండి ఎత్తిపోతలకు సంబంధించిన పనులను పరిశీలిస్తామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్లాపూర్ వద్ద జరుగుతున్న పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల మొదటి లిఫ్ట్, టన్నెల్, రిజర్వాయర్ పనులను పరిశీలించారు. అదే విధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కోడేరు మండలం తీగలపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రెండో లిఫ్ట్, రిజర్వాయర్ పనులను పరిశీలించారు. అక్కడినుంచి సాయంత్రం బిజినేపల్లి మండలం వట్టెం వద్ద నిర్మిస్తున్న మూడోలిఫ్ట్ పనులు, రిజర్వాయర్ పనులను పరిశీలించారు. అంతకుముందు కొల్లాపూర్‌లోని కెఎల్‌ఐ అతిథిగృహంలో సంబంధిత శాఖ ఇంజనీయర్లు కాంట్రాక్టర్లతో సమావేశమై వారి సమస్యలు ప్రాజెక్టు పనుల పురోగతి , ప్రాజెక్టులకు అడ్డంకులుగా ఉన్న అంశాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాజెక్టులలో పెండింగ్‌లో ఉన్న పనులు, పెండింగ్‌లోఉన్న టెండర్ల అంశాలను సైతం అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం ప్రాజెక్టు పనుల పరిశీలనకు రిటైర్డ్ ఇంజనీయర్ల బృందం పరిశీలనకు రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కెఎల్‌ఐ పనులు ఆ ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే సాగునీరు అందుతున్న విషయాలను తెలుసుకొని పచ్చదనాన్ని చూసి బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి ప్రత్యక్షంగా చూడటం జరిగిందని భూసేకరణ, ఇతర అంశాలను అధికారులు, కాంట్రాక్టర్ల ద్వారా తెలుసుకున్నామన్నారు. ఇప్పటికే జరుగుతున్న పనులు సంతృప్తికరంగా ఉన్నాయని పనులు మరింత పురోగతి సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈనెల 4 తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోని ర్వహించే సమీక్షా సమావేశంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిఈ శ్యాం ప్రసాద్‌రెడ్డితోపాటు బృందం సభ్యులు, రిటైర్డ్ ఎస్‌ఈలు ముత్యపురెడ్డి, చంద్రమౌళి, వెంకటేష్ , జగదీశ్వర్, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎస్‌ఈ రమేష్, ఇఇ విజయభాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, విజయకుమార్, దయానంద్, శ్రీనివాసులు, జగదీశ్వర్‌లతోపాటు సంబంధిత ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు, అధికారులు ఉన్నారు.

రానున్న ప్రపంచకప్ నేపథ్యంలో ఫాస్ట్ బౌలర్లు ఐపిఎల్‌లో పాల్గొన కుండా ఉంటేనే మంచిదని భారత కెప్టెన్ విరాట్ కోహ్లి వ్యక్తం చేసిన అభిప్రాయం సరైంది కాదు. ఐపిఎల్‌లో నాలుగు ఓవర్లు మాత్రమే వేయాల్సి ఉంటుంది. అందువల్లే బౌలర్లు అలసి పోయే అవకాశమే ఉండదు. ఇందులో ఆడడమే బౌలర్లకు మంచిది.

–మాజీ కెప్టెన్ ధోని



జోరు కొనసాగించాలి

కొత్త సంవత్సరంలో టీమిండియాపై భారీ ఆశలు

మన తెలంగాణ/ క్రీడా విభాగం: కిందటి ఏడాది ప్రపంచ క్రికెట్‌ను శాసించిన టీమిండియా 2019లోనూ అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఈ ఏడాది ఇంగ్లండ్ వేదికగా వన్డే ప్రపంచకప్ జరుగనుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది భారత జట్టుకు చాలా కీలకంగా మారింది. ఇప్పటికే రెండు సార్లు విశ్వ విజేతగా నిలిచిన టీమిండియా ముచ్చటగా మూడోసారి కప్పును సాధించాలని కోట్లాది మంది అభిమానులు కోరుకుంటున్నారు. ఆస్ట్రేలియా జట్టు బలహీనంగా మారిన నేపథ్యంలో టీమిండియాపై అంచనాలు మరింత పెరిగాయి. దక్షిణాఫ్రికా కూడా అంతంత మాత్రంగానే రాణిస్తుండడం కూడా భారత్‌పై అంచనాలు పెరగడానికి కారణమని చెప్పాలి. ఒకప్పుడూ ప్రపంచ క్రికెట్‌ను శాసించిన ఆస్ట్రేలియా, వెస్టిండీస్, శ్రీలంక జట్లు తిరోగమనంలో ప్రయాణిస్తున్నాయి. పాకిస్థాన్‌లో కూడా నిలకడ లోపించింది. ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో ఇంగ్లండ్, భారత్ జట్లు మాత్రమే చాలా బలంగా కనిపిస్తున్నాయి. భారత్ ఒక్క ఇంగ్లండ్ సిరీస్‌లో తప్ప కిందటి ఏడాది బాగానే ఆడిందని చెప్పాలి. అది కూడా ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో మాత్రమే టీమిండియా పేలవమైన ప్రదర్శన కనబరిచింది. కానీ, ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్‌లో ఇప్పటికే రెండు టెస్టుల్లో గెలవడం ద్వారా తనకు ఎదురులేదని నిరూపించింది. గతంలో ఆస్ట్రేలియా గడ్డపై పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరిచిన భారత జట్టు ఈసారి ఆధిపత్యం చెలాయిస్తోంది. ఏకంగా రెండు టెస్టులో గెలిచి సత్తా చాటింది. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో ఆస్ట్రేలియా గడ్డపై కూడా ఇదే ఫలితం పునరావృతం అవుతుందని అందరూ భావిచారు. కానీ, అంచనాలను తారుమారు చేస్తూ టీమిండియా అద్భుత విజయాలను సొంతం చేసుకుంది. ఈ ఏడాది కూడా భారత్ నిలకడగా ఆడుతుందనే నమ్మకంతో అభిమానులు ఉన్నారు. జస్‌ప్రిత్ బుమ్రా రూపంలో పదునైన అస్త్రం భారత్‌కు అందుబాటులో ఉంది. ఇప్పటి వరకు వన్డేలు, ట్వంటీ–20 ఫార్మాట్‌లలో మాత్రమే రాణించిన బుమ్రా కిందటి ఏడాది టెస్టుల్లోనూ చెలరేగి పోయాడు. ఇప్పటికే దాదాపు 50 వికెట్ల వరకు పడగొట్టి తనకు ఎదురులేదని నిరూపించాడు. ఇంగ్లండ్ గడ్డపై జరిగే ప్రపంచకప్‌లో బుమ్రా భారత్‌కు కీలక అస్త్రంగా ఉంటాడనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఇక, భువనేశ్వర్ రూపంలో మరో మ్యాచ్ విన్నర్ బౌలర్ ఉండనే ఉన్నాడు. ఎటువంటి పిచ్‌పై కూడా చెలరేగే సత్తా భువీకి ఉంది. ఆస్ట్రేలియా సిరీస్‌లో ఫిట్‌నెస్ లేమితో బాధ పడుతున్న భువనేశ్వర్ ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడు. కొత్త ఏడాదిలో భువనేశ్వర్ పాత్ర జట్టుకు చాలా కీలకమని చెప్పాలి. మహ్మద్ షమి, ఇషాంత్ శర్మ, ఖలీల్ అహ్మద్, సిద్ధార్థ్ కౌల్‌లతో కూడిన బలమైన ఫాస్ట్ బౌలింగ్ లైనప్ భారత్‌కు అందుబాటులో ఉంది. ఇక, అశ్విన్, జడేజా, చాహల్, కుల్దీప్ వంటి ప్రపంచ స్థాయి స్పిన్నర్లు ఉండనే ఉన్నారు. వీరు కూడా రానున్న సిరీస్‌లలో కీలక పాత్ర పోషించాలనే పట్టుదలతో ఉన్నారు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య కోలుకోవడం కూడా భారత్‌కు కలిసి వచ్చే అంశం. ఇతను కూడా జట్టుకు ప్రధాన ఆయుధంగా మారనున్నాడు.

జోరుమీదున్నారు..

ఇక, బ్యాటింగ్‌లో అయితే భారత్‌కు ఎదురేలేదు. వన్డేల్లో, టెస్టులలో భారత బ్యాట్స్‌మెన్ ఆకాశమే హద్దుగా చెలరేగి పోతున్నారు. కొత్తగా టెస్టుల్లో అరంగేట్రం చేసిన యువ ఓపెనర్ మయాంక్ అగర్వాల్ తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. మెల్‌బోర్న్ టెస్టులో మయాంక్ అసాధారణ పోరాట పటిమతో ఆకట్టుకున్నాడు. లోకేశ్ రాహుల్, మురళీ విజయ్‌లు విఫలమైన నేపథ్యంలో మయాంక్ రూపంలో మెరుగైన అస్త్రం భారత్‌కు దొరికింది. గాయంతో టెస్టు సిరీస్‌కు దూరమైన యువ సంచలనం పృథ్వీషా కూడా కోలుకుంటే భారత ఓపెనింగ్ జోడీ చాలా బలంగా మారుతుందనడంలో సందేహం లేదు. ఇక, మిస్టర్ డిపెండబుల్ చటేశ్వర్ పుజారా ఆస్ట్రేలియా సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. రానున్న రోజుల్లో కూడా ఇదే జోరును కొనసాగించాలనే పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు విరాట్ కోహ్లి కూడా కెప్టెన్సీ ఇన్నింగ్స్‌లతో జట్టుకు అండగా నిలుస్తున్నాడు. జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. వైస్ కెప్టెన్ అజింక్య రహానె కూడా పర్వాలేదనిపించాడు. అయితే అతని బ్యాటింగ్‌లో మునుపటి పదును కనిపించడం లేదు. ఈ లోపాన్ని సరిదిద్ది కోవాల్సిన అవసరం ఉంది. ఇక, రోహిత్ శర్మ టెస్టుల్లో కూడా బాగానే ఆడాడు. వన్డేలు, టి–20లలో విధ్వంసక బ్యాట్స్‌మన్‌గా పేరున్న రోహిత్ టెస్టుల్లో అంతంత మాత్రంగానే రాణిస్తున్నాడు. అయితే అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న రోహిత్ కీలక ఇన్నింగ్స్‌లతో జట్టుకు అండగా నిలిచాడు. యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పటికే కీపింగ్‌లో ప్రకంపనలు సృష్టించాడు. బ్యాట్‌తోనూ అప్పుడప్పుడూ సత్తా చాటుతున్నాడు. అయితే బ్యాటింగ్‌లో ఇంకా మెరుగు పడాల్సి ఉంది. హనుమ విహారి కూడా తన బ్యాట్‌ను మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉంది. అతనిపై కెప్టెన్ పెట్టుకున్న ఆశలను నిలబెట్టుకోవాలి. ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత్ గెలిస్తే ఆత్మవిశ్వాసం రెట్టింపు కావడం ఖాయం. అంతేగాక ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో జరిగే వన్డే సిరీస్‌లలో కూడా గెలిస్తే వచ్చే వరల్డ్‌కప్‌కు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.







ఫెదరర్, సెరెనా గెలుపు

లండన్: అగ్రశ్రేణి క్రీడాకారులు రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్), సెరెనా విలియమ్స్ కొత్త సంవత్సరాన్ని విజయంతో ఆరంభించారు. హాప్‌మన్ కప్‌లో భాగంగా స్విట్జర్లాండ్, అమెరికా జట్ల మధ్య జరిగిన సింగిల్స్ మ్యాచుల్లో వీరిద్దరూ జయభేరి మోగించారు. కాగా, ఈ మ్యాచ్‌లో అమెరికాపై స్విట్జర్లాండ్ విజయం సాధించింది. పురుషుల సింగిల్స్‌లో దిగ్గజ ఆటగాడు ఫెదరర్ 6–4, 6–1 తేడాతో ఫ్రాన్సెస్ టియాఫెను ఓడించాడు. ప్రారంభ సెట్‌లో ఫెదరర్‌కు ప్రత్యర్థి నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైంది. ఇద్దరు ప్రతి పాయింట్ కోసం హోరాహోరీగా తలపడ్డారు. దీంతో పోరు ఉత్కంఠభరితంగా సాగింది. కానీ, కీలక సమయంలో ఫెదరర్ పుంజుకున్నాడు. అద్భుత షాట్లతో ప్రత్యర్థిని హడలెత్తిస్తూ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో సెట్‌లో మాత్రం ఫెదరర్‌కు ఎదురే లేకుండా పోయింది. చెలరేగి ఆడుతూ అలవోకగా సెట్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో సెరెనా విలియమ్స్ చెమటోడ్చి విజయం సాధించింద. హోరాహోరీగా సాగిన పోరులో సెరెనా 4–6, 6–4, 6–3తో స్విస్ క్రీడాకారిణి బెలిండా చెన్‌సిక్‌ను ఓడించింది. తొలి సెట్‌లో సెరెనాకు చుక్కెదురైంది. ప్రత్యర్థి క్రీడాకారిణి అద్భుత ఆటతో సెట్‌ను దక్కించుకుంది. కానీ, తర్వాతి రెండు సెట్లలో సెరెనా చెలరేగి పోయింది. వరుసగా రెండు సెట్లను గెలిచి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.





మళ్లీ తండ్రి కాబోతున్న వార్నర్

దుబాయి: బాల్ టాంపరింగ్ వివాదంలో చిక్కుకున్న ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు కొత్త సంవత్సరంలో తీపి కబురు అందింది. ఈ ఏడాది వార్నర్ దంపతులు మరో బిడ్డకు జన్మ ఇవ్వనున్నారు. 2018లో ఎన్నో చేదు అనుభవాలు ఎదుర్కొన్న వార్నర్ 2019లో మాత్రం శుభవార్త విన్నాడు. తను మరోసారి తండ్రి కాబోతున్న విషయాన్ని వార్నర్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. బాల్ టాంపరింగ్ ఆరోపణల నేపథ్యంలో వార్నర్‌పై ఏడాది నిషేధాన్ని విధించిన విషయం తెలిసిందే. సౌతాఫ్రికా సిరీస్‌లో వార్నర్ పెను వివాదంలో చిక్కుకున్నాడు. సహచరుడు కెప్టెన్ స్మిత్, బెన్‌క్రాఫ్ట్‌లతో కలిసి బాల్ టాంపరింగ్‌కు పాల్పడ్డాడు. దీంతో స్మిత్, బెన్‌క్రాఫ్ట్, వార్నర్‌లపై క్రికెట్ ఆస్ట్రేలియా నిషేధాన్ని విధించింది. టాంపరింగ్‌లో చిక్కుకున్న వార్నర్‌కు ఎన్నో చేదు అనుభవాలు ఎదురయ్యాయి. వార్నర్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు ఎన్నో అవమానాలను ఎదుర్కొవాల్సి వచ్చింది. అయితే ఈ సంఘటనను వార్నర్‌తో పాటు మిగతా క్రికెటర్లు ఓ పీడకలగా మరచి పోయారు. వార్నర్‌పై విధించిన నిషేధం మరో నాలుగు నెలల్లో ముగియనుంది. తాజాగా వార్నర్ మరోసారి తండ్రి కాబోతున్న విషయంతో ఆనందం రెట్టింపు అయ్యింది.



ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి స్కాట్ మారిసన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు హాజరైన భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి దంపతులు

బంగ్లా, లంక జట్లకు షాక్



దుబాయి: ఆస్ట్రేలియా వేదికగా 2020లో జరిగే ట్వంటీ–20 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించడంలో శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు విఫలమయ్యాయి. ఈ ప్రపంచకప్‌లో నేరుగా అర్హత సాధించిన జట్ల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) మంగళవారం వెల్లడించింది. టి–20 ర్యాంకింగ్స్ ప్రకారం టాప్–10లో ఉన్న 8 జట్లు నేరుగా సూపర్–12 స్టేజికి అర్హత సాధిస్తాయి. మరో రెండు జట్లు మాత్రం గ్రూప్ దశలో తలపడి సూపర్–12కు అర్హత సాధించాల్సి ఉంటుంది. డిసెంబర్ 31, 2018 నాటికి ఐసిసి టి–20 ర్యాంకింగ్స్‌లో ఉన్న టాప్ టెన్‌లో ఉన్న జట్లు సూపర్–12 స్టేజ్‌కు అర్హత సాధించాయి. నేరుగా అర్హత సాధించిన జట్లలో పాకిస్థాన్, భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, వెస్టిండీస్, అఫ్ఘనిస్థాన్ జట్లు ఉన్నాయి. శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు మాత్రం నేరుగా గ్రూప్–12 స్టేజికి అర్హత సాధించలేక పోయాయి. పసికూనగా ఉన్న అఫ్ఘాన్ మాత్రం నేరుగా దీనికి అర్హత సాధించడం విశేషం. ఒకప్పుడూ ప్రపంచ క్రికెట్‌లో బలమైన జట్టుగా కొనసాగిన శ్రీలంక కొంత కాలంగా ఘోర పరాజయాలు చవిచూస్తోంది. ప్రస్తుతం ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించలేని స్థితికి పడి పోయింది. బంగ్లాదేశ్ పరిస్థితి కూడా ఇలాగే మారింది. దాంతో లంక, బంగ్లాదేశ్ జట్లు గ్రూప్ దశలో ఆడి సూపర్ స్టేజికి అర్హత సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ దశలో మరో ఆరు జట్లతో బంగ్లా, లంక జట్లు తలపడాల్సి ఉంటుంది. గతంలో వన్డే ప్రపంచకప్‌కు కూడా నేరుగా అర్హత సాధించేందుకు శ్రీలంక ఎంతో కష్టపడాల్సి వచ్చింది. చివరికి ఎలాగోలా ప్రపంచకప్ బెర్త్‌ను దక్కించుకుంది. 2014లో ట్వంటీ–20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన శ్రీలంక ఈ స్థితికి దిగజారి పోవడాన్ని ఆ దేశ అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చందేలి జిల్లాలో మంగళవారం పశువులను తరలిస్తున్న ట్రక్కు అదుపు తప్పి గుడిసెలోకి దూసుకెళ్లడంతో మూడు నుంచి ఏడేళ్ల వయసున్న నలుగురు మైనర్లతో సహా ఏడుగురు మృతి చెందారు. చకియా ప్రాంతంలోని మాల్దా గ్రామంలో తెల్లవారు జామున ప్రమాదం జరిగిందని ఎస్‌పి సంతోష్ కుమార్ సింగ్ తెలిపారు.

విశాల

జనం మద్దతు మాకే

వచ్చే ఎన్నికలు జనతా వర్సెస్ మహాకూటమి

రుణ మాఫీ ఎన్నికల స్టంట్ మాత్రమే • సర్జికల్‌లో జవాన్ల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం
• ఉర్జిత్ రాజీనామా వెనుక రాజకీయ ఒత్తిడి లేదు • ఎఎన్‌ఐ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోను ప్రజల విశ్వాసం తమవైపే ఉంటుందన్న ధీమాను ప్రధాని నరేంద్ర మోడీ వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆంగ్ల వార్తా సంస్థ ఎఎన్‌ఐకి మంగళవారం ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో ప్రధాని దేశ రాజకీయాలు మొదలుకొని ఆర్‌బిఐ గవర్నర్ పదవికి ఉర్జిత్ పటేల్ రాజీనామా, పెద్ద నోట్ల రద్దు, సర్జికల్ దాడులు, అయోధ్యలో రామమందిర నిర్మాణం అంశం లాంటి అనేక అంశాలపై మాట్లాడారు.'2019లోను దేశ ప్రజల విశ్వాసం మా వైపూ ఉంటుంది. ఇటీవల జరిగిన అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మాకు పూర్తి వ్యతిరేక ఫలితాలు రాలేదు, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో మాత్రమే ప్రజలు బిజెపి వైపు చూడలేదు. మరో రెండు రాష్ట్రాల్లో దాదాపు హంగ్ పరిస్థితి వచ్చింది. ఒక్క చత్తీస్‌గఢ్‌లో మాత్రమే జనం బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేశారు' అని ప్రధాని అన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు వేర్వేరని, ఆ ఎన్నికల్లో ప్రజలు తమకే పట్ట కడతారన్న నమ్మకం తనకు ఉందని చెప్పారు. రుణమాఫీకి అర్హులైన నిజమైన రైతులెవరూ బ్యాంకింగ్ వ్యవస్థలో లేరని, చిన్న రైతుల వడ్డీ వ్యాపారుల వద్దనే రుణాలు తీసుకుంటారని ప్రధాని అంటూ, అందువల్ల రుణ మాఫీ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగదని అభిప్రాయపడ్డారు. దేవీలాల్ మొదలుకొని మన్మోహన్ వరకు ఎన్నో సార్లు రుణ మాఫీ చేసినా రైతు బాగుపడలేదన్నారు. అందుకే లోపంఎక్కడుందో తాము పరిశీలిస్తున్నామన్నారు. విత్తనం మొదలుకొని మార్కెట్ వరకు సంస్కరణల కోసం ప్రయత్నిస్తున్నామన్నారు.

ఆర్థిక వ్యవస్థ బలోపేతానికే..

దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికే పెద్ద నోట్ల రద్దు చేపట్టాం. దీని ఫలితాలు భవిష్యత్తులో కనబడతాయి.ఈ నిర్ణయం దేశాన్ని బలోపేతం చేస్తుంది. నల్లధనం నిర్మూలనకు తీసుకున్న చర్యలు అప్పటికప్పటివి కాదు. చాలా సార్లు ప్రజలను అప్రమత్తం చేశాకే నల్లధనంపై చర్యలు తీసుకున్నాం. నల్లధనం నిర్మూలనకు చాలా దేశాలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నాం అని మోడీ అన్నారు. ఆర్‌బిఐ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ రాజీనామా వెనుక ఎలాంటిరాజకీయ ఒత్తిళ్లు లేవని, వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తానని ఆయన ఆరేడు నెలల క్రితమే కోరారని చెప్పారు.

అన్ని రాష్ట్రాల ఆమోదంతోనే జిఎస్‌టి

అన్ని రాష్ట్రాల ఆమోదంతోనే వస్తు సేవల పన్ను(జిఎస్‌టి)ను అమలు చేశామన్నారు. దేశంలో పారదర్శక విధానం కోసమే జిఎస్‌టిని తీసుకు వచ్చామన్నారు. జిఎస్‌టి వల్ల చిన్న వ్యాపారులకు కొంత ఇబ్బంది కలిగినా పన్నుల విధానంలో సరళత వచ్చిందన్నారు. జిఎస్‌టిని నిరంతరం సమీక్షిస్తూ, సామాన్యులను భానాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నామని చెప్పారు. 'ఆపరేషన్ విజయవంతమైనా కాకున్నా సూర్యోదయానికి ముందే తిరిగి రావాలి'... 2016 సెప్టెంబర్ 28న అధీన రేఖ వెంబడి పాక్ ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ దాడుల సందర్భంగా ఇండియన్ ఆర్మీ ప్రత్యేక కమెండోలకు ప్రధాని మోడీ ఇచ్చిన సందేశం ఇది. భద్రతా దళాల భద్రతను దృష్టిలో ఉంచుకొని సర్జికల్ దాడుల తేదీల్లో రెండు సార్లు మార్పులు చేసినట్లు ఆయన చెప్పారు. కశ్మీర్‌లోని ఉరిలో చోటు చేసుకున్న ఉగ్రదాడిలో భారత జవాన్లు సజీవ సమాధి కావడంతో సైన్యంలో ఉద్వేగం పెలుబికిందని, తాను సైతం ఉద్వేగానికి లోనయ్యానని ప్రధాని చెప్పారు. ఈ నేపథ్యంలోనే సర్జికల్ దాడుల వ్యూహం రూపకల్పన జరిగిందని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో మన సైనికులెవరూ ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతోనే తాను ఆపరేషన్ విఫలమైనా గడువును పొడిగించకుండా ముగించుకొని తిరిగి రావాలని కోరడం జరిగిందని చెప్పారు. ' సర్జికల్ స్ట్రైక్ అనే ఆపరేషన్ చాలా రిస్క్‌తో కూడుకున్నదని నాకు తెలుసు. రాజకీయ రిస్క్ గురించి నేను ఎప్పుడూ పట్టించుకోను. అయితే సర్జికల్ స్ట్రైక్స్ విషయంలో ఆపరేషన్ విజయం, వైఫల్యాలతో సంబంధం లేకుండా జవాన్ల భద్రతకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం' అని మోడీ చెప్పారు. సర్జికల్ దాడులను రాజకీయం చేశారంటూ వచ్చిన విమర్శల గురించి అడగ్గా , రాజకీయం చేసింది ప్రతిపక్షాలేనని ప్రధాని చెప్పారు.

ఎవరున్నా పాక్‌తో చర్చలను వ్యతిరేకించలేదు

యుపిఎ లేదా ఎన్‌డిఎ ఎవరు కేంద్రంలో అధికారంలో ఉన్నా పాక్‌తో చర్చలను వ్యతిరేకించలేదని ప్రధాని మోడీ చెప్పారు. భారత దేశ విధానం ఎప్పుడూ ఇదేనని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు, బాంబులు, తుపాకీ మోతల్లో చర్చల మాట వినిపించదని ఆయన అన్నారు. తాను తప్పు చేసినట్లు నిరూపించలేని కాంగ్రెస్ పార్టీ తనపై బురద చల్లడమే పనిగా పెట్టుకుందని ప్రధాని మోడీ ధ్వజమెత్తారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారు నిజానికి భద్రతా బలగాలను బలహీన పరుస్తున్నారని రాఫెల్ ఒప్పందంపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను పరోక్షంగా ప్రస్తావిస్తూ మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఆరోపణలు చేస్తున్నప్పటికీ తాను మాత్రం రక్షణ రంగాన్ని బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా దేశ భద్రతపై రాజీకి ఎలాంటి తావూ ఇవ్వడం లేదని ప్రధాని స్పష్టం చేశారు.



న్యాయప్రక్రియ తర్వాతే రామాలయంపై ఆర్డినెన్స్

అయోధ్యలో రామాలయ నిర్మాణంపై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చ, న్యాయస్థానాల తీర్పు నిర్ణయం జాప్యం అవుతున్న దృష్ట్యా కేంద్రం ఆర్డినెన్స్‌ను తేవాలంటూ పెరుగుతున్న డిమాండ్లపై ప్రధాని నరేంద్ర మోడీ తొలిసారిగా పెదవి విప్పారు. లీగల్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆర్డినెన్స్ అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. న్యాయ ప్రక్రియ నెమ్మదిగా సాగడానికి కాంగ్రెస్ న్యాయవాదులు సుప్రీంకోర్టులో ఆటంకాలు కల్పించడమే కారణమని మోడీ ఆరోపించారు. ' రాజ్యాంగ పరిధిలో సమస్యకు పరిష్కారం కనుగొంటామని బిజెపి మేనిఫెస్టోలో మేము చెప్పాం' అని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ముందు విచారణలో రామమందిరం అంశం ఉందని, అది తుది దశకు చేరుకునే అవకాశాలున్నాయని అన్నారు. జ్యుడీషియల్ ప్రక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ పరంగా తమపై ఎలాంటి బాధ్యతలున్నాయో ఆ బాధ్యతలను పూర్తి చేయడానికి, తగిన చర్యలు తీసుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రధాని స్పష్టం చేశారు. తన దృష్టిలో సంక్షేమం అంటే రాజకీయం కాదని ప్రధాని స్పష్టం చేశారు. మూకదాడులనుసభ్య సమాజం ముక్తకంఠంతో ఖండించాల్సిందేనని ప్రధాని అన్నారు. ట్రిపుల్ తలాఖ్ అన్నది సుప్రీంకోర్టు తీర్పు తర్వాతే విస్తృత ప్రచారంలోకి వచ్చిందన్నారు. మత రాజకీయం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు. ఆర్థిక నేరగాళ్లను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



మహాకూటమి ప్రయోగం తెలంగాణలో విఫలం

ప్రజల వివేకంపై మాకు ప్రగాఢ విశ్వాసం ఉంది
కెసిఆర్ ఫెడరల్ ఫ్రంట్ నా దృష్టికి రాలేదు

న్యూఢిల్లీ: బిజెపి వ్యతిరేక పార్టీలు ఏర్పాటు చేయతలపెట్టిన ప్రతిపాదిత కూటమిని ఎద్దేవా చేస్తూ 2019 లోక్‌సభ ఎన్నికలు "ప్రజలకు కూటమికి మధ్య" పోటీగా ప్రధాని నరేంద్ర మోడీ అభివర్ణించారు. ఒక ఇంగ్లీష్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 180 సీట్లకు మించి రావన్న కొందరు రాజకీయ పండితుల వాదనలను ప్రధాని కొట్టివేశారు. 2014లో ఇటువంటి తరహా వ్యక్తులే కొందరు ఇవే రకమైన వ్యాఖ్యానాలు చేశారని ప్రధాని అన్నారు. గడచిన నాలుగున్నరేళ్లకు పైగా తన ప్రభుత్వం చేసిన పనులను పరిగణనలోకి తీసుకుని ప్రజలు తిరిగి బిజెపికే పట్టం కడతారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. "వచ్చే ఎన్నికలు ప్రజల ఆశయాలను నెరవేర్చి ముందుకు తీసుకువెళ్లేవారికి, వాటిని అడ్డుకునేవారికి మధ్య జరుగుతాయని నేను విశ్వసిస్తాను. వారిది 70 ఏళ్ల అనుభవం. ప్రజల నిర్ణేతలు" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

రానున్న లోక్‌సభ ఎన్నికలు ప్రతిపక్షాలు చూపుతున్నట్లుగా "మోడీ మినహా ఎవరైనా" అనే అంశంపై జరుగుతాయా అన్న ప్రశ్నకు "ప్రజలకు ఘట్‌బంధన్(కూటమి)కు మధ్య జరిగే ఎన్నికలు. ప్రజల ప్రేమ, ఆశీర్వాదాల ప్రతిరూపమే మోడీ" అని ఆయన తెలిపారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, అస్సాం, జమ్మూ కాశ్మీరులోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపియేతర పార్టీల కూటమి ప్రయోగం ఇప్పటికే విఫలమైందని ఆయన విమర్శించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖర్ రావు బిజెపియేతర, కాంగ్రెసేతర పక్షాల మధ్య ఐక్యత కోసం చేస్తున్న ప్రయత్నాలకు మోడీ ఆశీస్సులు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ఆరోపణలను ప్రస్తావించగా, "కెసిఆర్ కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు నా దృష్టికి రాలేదు" అని మోడీ సమాధానమిచ్చారు.

రాజకీయనేతలుగా మారిన సినీ నటులు రజనీకాంత్, కమల హాసన్ ఎన్‌డిఎలో చేరే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు "మా బలాన్ని పెంచుకోవడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాము. మాతో చేతులు కలపాలనుకునే వారిని, మాతో కలసి నడవాలనుకునే వారిని వెంట తీసుకువెళ్లడానికి సిద్ధం" అని మోడీ చెప్పారు. ప్రజల "వివేకం"పై ప్రగాఢ విశ్వాసాన్ని తెలియచేసిన మోడీ భారతీయ ప్రజలు ఎన్నికల మార్గదర్శనం చేస్తారని, వారే ఎన్నికల ఎజెండాను నిర్ణయిస్తారని అన్నారు. ప్రజల ఆశయాల కోసం ఎవరు పనిచేస్తున్నారో ఎవరు వ్యతిరేకిస్తున్నారో వారే నిర్ణయిస్తారని, ఎన్నికలకు ఇదే కొలమానమవుతుందన్నారు.కొన్ని బిజెపి వ్యతిరేక పార్టీలు ఏర్పాటు చేయతలపెట్టిన కూటమిని ఎద్దేవా చేస్తూ "గతంలో అవినీతి వికేంద్రీకరణగా ఉండేదన్న విషయం ప్రజలకు తెలుసు. రాష్ట్రాలను పాలించిన వారు రాష్ట్రాలను లూటీ చేశారు. కేంద్రంలో కూర్చున్నవారు కేంద్రాన్ని లూటీ చేశారు. కూటమిగా వస్తున్న అవినీతి శక్తులతో జతకట్టాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు" అని మోడీ వ్యాఖ్యానించారు. బిజెపి వ్యతిరేక పార్టీలపై ధ్వజమెత్తుతూ ఏ రకంగానూ ఆ పార్టీల మధ్య సయోధ్య లేదని, దేశానికి ఏమి చేస్తామో కూడా వారి మధ్య సారూప్యత లేదని మోడీ విమర్శించారు. "వారు(బిజెపియేతర పార్టీలు) ఒక్కో రకంగా మాట్లాడతారు. వీరంతా ఎవరు? తమను తాము రక్షించుకోవడానికి ఒకరి మద్దతును ఒకరు కోరుకుంటున్నారు. ఒకరి చేయి ఒకరు పట్టుకోవడం ద్వారా తాము సురక్షితంగా ఉంటామని అనుకుంటున్నారు. అదే వారి పన్నాగం" అని మోడీ వ్యాఖ్యానించారు.

రాహుల్ న్యూ ఇయర్ గ్రీటింగ్స్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో రైతులకు, చిన్న దుకాణాల వ్యాపారులకు 2019 లో మేలు జరగాలని కోరుకొంటున్నానని రాహుల్ పేర్కొన్నారు. అలాగే వ్యాపారులు, యువత, మహిళలకు కూడా ఈ ఏడాది మంచి జరుగుతుందని రాహుల్ ఆశా భావం వ్యక్తం చేశారు. మొత్తం దేశానికే 2019లో శుభం కలగాలని కోరుకుంటున్నానని రాహుల్ హిందీలో ట్వీట్ చేశారు.

యస్ సార్ కాదు.. జై హింద్ అనాల్సిందే!

అహ్మదాబాద్: విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపొందించే ఉద్దేశంతో గుజరాత్ ప్రభుత్వం ప్రభుత్వం స్కూళ్లలో కొత్త సంవత్సరం తొలి రోజు నుంచి నూతన నిబంధన తీసుకొచ్చింది. విద్యార్థులు ఇక అటెండెన్స్ వేసే సమయంలో "యస్ సార్", "ప్రెజెంట్ సార్" అని చెప్పడానికి బదులుగా "జై హింద్", "జై భారత్" అని పలకాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త నిబంధన మంగళవారం నుంచి అమలులోకి వచ్చింది. ఒకటి నుంచి 12వ తరగతి విద్యార్థుల వరకు ఈ నిబంధనను పాటించాల్సిందేనని గుజరాత్ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల డైరెక్టరేట్ ఒక నోటిఫికేషన్ జారీచేసింది. గుజరాత్ విద్యాశాఖ మంత్రి భూపేంద్రసింహ్ చాడాసమ సోమవారం జరిగిన ఒక సమీక్షా సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

విధులకు హాజరైన గోవా సిఎం పారికర్



పానాజీ: గడచిన నాలుగున్నర నెలల్లో మొదటి సారి గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ కొత్త సంవత్సరం నాడు సచివాలయంలోని తన కార్యాలయానికి హాజరయ్యారు. 63 సంవత్సరాల పారికర్ గత కొంత కాలంగా పాంక్రియాటిక్ వ్యాధితో బాధపడుతున్నారు. ముంబయిలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రితోపాటు అమెరికాలో కూడా గత ఏడాది ఆయన చికిత్సలు తీసుకున్నారు. గత ఏడాది ఆగస్టులో చివరిసారిగా తన కార్యాలయాన్ని సందర్శించిన పారికర్ మళ్లీ నేడు వైద్య సిబ్బంది సహాయంతో ఉదయం 10.45 గంటలకు సచివాలయంలోని తన ఛాంబర్‌కు వచ్చారు. బయట వేచి ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలకు చిరునవ్వుతో అభివాదం చేస్తూ ఆయన తన కార్యాలయంలోకి ప్రవేశించారు. అనంతరం ఆయన అధికారులతో వివిధ అంశాలపై చర్చలు జరిపారు.


యుపిలోని బలియాలో దారుణం

దళిత మహిళ గొంతు కోసి హత్య

బలియా: ఉత్తరప్రదేశ్‌లోని బలియాలో దారుణం జరిగింది. గొంతు కోసి హత్య చేసిన 34 ఏళ్ల దళిత మహిళ మృతదేహాన్ని ఆమె ఇంటి సమీపంలో కనుగొన్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం ఖారువాన్ గ్రామంలో ఘటన చోటు చేసుకుంది. మృతురాలిని కుసుం కాలి కౌశల్‌గా గుర్తించినట్లు ఎస్‌పి శ్రీపర్ణ గంగూలీ తెలిపారు. ఆమె ఇంటికి కొన్ని మీటర్ల దూరంలో మృతదేహాన్ని కనుగొన్నట్లు పేర్కొన్నారు. గొంతు కోసేందుకు దుండగులు పదునైన ఆయుధాన్ని ఉపయోగించినట్లు గంగూలీ తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఆమె బావపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు.

100 రోజుల్లో 6.85 లక్షల రోగులకు చికిత్స

ఆయుష్మాన్ భారత్ ఓ గేమ్ చేంజర్ : జైట్లీ



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'ఆయుష్మాన్ భారత్' మొట్ట మొదటిసారిగా 100 రోజుల్లో 6.85 లక్షల మంది పేద రోగులకు ఉచిత చికిత్స అందించడం ద్వారా వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అభివర్ణించారు. ఆయుష్మాన్ భారత్ ప్రవేశ పెట్టి 100 రోజులు అయిన సందర్భంగా ఆయన ట్వీట్ చేశారు. ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ప్రతిరోజు సగటున ఐదు వేల క్లెయిమ్‌లను పరిష్కరిస్తున్నట్లు జైట్లీ తెలిపారు. దీనిపై ప్రజల్లో చైతన్యం కలిగించినట్లైతే కోటి కుటుంబాలకు పైగా లబ్ధి పొందుతాయన్నారు. ఈ పథకం కింద పని చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ మొత్తం 16,000 లకు చేరుకున్నాయని, వాటి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ఇందులో 50 శాతానికి పైగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 5.1 లక్షల క్లెయిమ్‌లకు నిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. తమ వైద్యానికి అయ్యే ఖర్చులను చెల్లించలేని దేశంలోని 40 శాతం మంది పేదలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ గత సెప్టెంబరులో ఈ పథకాన్ని ప్రారంభించారు.

సిఐసి చీఫ్ కమిషనర్‌గా సుధీర్ భార్గవ ప్రమాణం



న్యూఢిల్లీ : కేంద్ర సమాచార కమిషన్(సిఐసి)లో చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా సుధీర్ భార్గవ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగిన కార్యక్రమంలో సుధీర్ భార్గవ చేత రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సుధీర్ భార్గవ ఇంతకు ముందు సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్‌లో ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గా పని చేశారు. సిఐసిలో ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా ఇటీవలే మాజీ ఐఎఫ్ అధికారి యశ్వర్ధన్ కుమార్ సిన్హా, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు మాజీ చైర్‌పర్సన్ వనజా ఎన్ సర్నా, మాజీ ఐఎఎస్ అధికారినీరజ్ కుమార్ గుప్తా, న్యాయశాఖ మాజీ కార్యదర్శి సురేశ్ చంద్రలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

మోడీవన్నీ అబద్ధాలే

మా పది ప్రశ్నలకు సమాధానాలేవి : కాంగ్రెస్



న్యూఢిల్లీ: ప్రధాని మోడీ ప్రభుత్వం తప్పుడు విధానాలు, అబద్ధాలతో నాలుగున్నరేళ్ల పాలనలో దేశాన్ని పతనం అంచుల్లోకి నెట్టేసిందని, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని కాంగ్రెస్ పార్టీ దుయ్యబట్టింది. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించింది. ఎఎన్‌ఐ వార్తాసంస్థకు ప్రధాని మోడీ ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా ఘాటుగా స్పందించారు. ప్రభ్తుత్వం తీసుకున్న విధాన నిర్ణయాలపై మోడీ విచారం వ్యక్తం చేస్తారని ఆశించినప్పటికీ అలా జరక్కపోవడం దురదృష్టకరమన్నారు. తాము లేవనెత్తిన పలు ప్రశ్నలు ముఖ్యంగా పది కీలక ప్రశ్నలపై ప్రధాని మొహం చాటేశారన్నారు. ప్రధాని మోడీ 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు మాట్లాడడం లేదని సుర్జేవాలా ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాల మాట ఏమైందన్నారు. రైతులకు చాలా చేస్తామని చెప్పి ఏమీ చేయలేదని, 50 పైసలకే తమ ఉత్పత్తులను అమ్ముకునే దుస్థితికి వారిని నెట్టేశారన్నారు. నల్లధనాన్ని వెనక్కి తెప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో విదేశాల్లో ఉన్న 80 లక్షల కోట్ల నల్లధనాన్ని వెనక్కి తీసుకు వస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఎందుకు తేలేకపోయారో చెప్పాలన్నారు. జిఎస్‌టి గబ్బర్‌సింగ్ టాక్స్‌గా మారిందని, నోట్ల రద్దు ఘోర విపత్తుగా మారిందన్నారు. బ్యాంకులు,ఎటిఎంల ముందు క్యూలలో నిలబడి 120 మంది చనిపోయారన్నారు. రాఫెల్ ఒప్పందంపై జెపిసి వేయడానికి ప్రధాని ఎందుకు జంకుతున్నారని సుర్జేవాలా ప్రశ్నించారు. ప్రజల హక్కులను కొల్లగొడుతూ రాజ్యాంగ వ్యవస్థలను నీరు కారుస్తుండడం నిజం కాదా అని కూడా ఆయన ప్రశ్నించారు.0

69,944 మంది శిశువులతో కొత్త ఏడాదికి వెల్‌కం

న్యూఢిల్లీ: భారతదేశం వేలాదిమంది శిశు జననాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికింది. 2019 న్యూ ఇయర్ మొదటి రోజు...అంటే జనవరి ఒకటిన మన దేశంలో 69,944 మంది శిశువులు జన్మించారు. ప్రపంచంలో మరే దేశంలోనూ ఈ రోజు ఇంతమంది పుట్టలేదని యునిసెఫ్ మంగళవారం తెలిపింది. మన తర్వాతి స్థానం చైనాకు దక్కింది. చైనాలో 44,940 మంది పిల్లలు పుట్టగా, 25,685 శిశుజననాలతో నైజీరియా మూడో స్థానంలో నిలిచింది. ఈ ఏడాదికి మరో ప్రత్యేకత కూడా ఉంది. బాలల హక్కుల తీర్మానం అమలు ప్రారంభించి 30 ఏళ్లయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యునిసెఫ్ ప్రపంచవ్యాప్తంగా ఏడాది పొడుగునా కార్యక్రమాలను చేపడుతుంది. ఆ తీర్మానానికి కట్టుబడిన ప్రభుత్వాలు, మిగతా అంశాలతో పాటు ఆరోగ్యపరంగా మంచి సదుపాయాలు కల్పించి ప్రతి శిశువు సంరక్షణకు చర్యలు తీసుకోవాలి అని కూడా యునిసెఫ్ తెలిపింది. ప్రతి బిడ్డకూ జీవించే హక్కుంది. ప్రతి బిడ్డ తన హక్కులు పొందేందుకు కృషి చేస్తామని మనమంతా ప్రతిన పూనుదాం. .. అని యునిసెఫ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చార్లోటే పెట్రి గౌర్మిట్‌జ్‌కా అన్నారు.



Printed and Published by **Tumu Mohan Rao** on behalf of Moveon Media Private Limited, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037 Medchel-Malkajgiri District, TELANGANA and Published from H.No.1-1-60/7A, 4th floor Beacon towers, street no.13, Jawaharnagar, near RTC X Roads Hyderabad-500020 Telangana state, Editor : **Anjaiah Polisetty**, RNI No. TELTEL/2012/42234. Email Id. editor@manatelangana.org. Phone No.040-27655666